**ఈ అధ్యాయం అభ్యసనం తరువాత మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *సింధూ–సరస్వతి నాగరికత : నగర యోజనం, నగర జీవనం మరియు నగరాల పతనం.*
- *వేదకాలం : జనజీవనం*

**సింధూ – సరస్వతి నాగరికత :**

భారతదేశం ప్రాచీన కాలంలోనే ఒక నాగరికత ఉద్భవ స్థానంగా వుండేది. ఇక్కడ పుట్టిన నాగరికతను సింధు–సరస్వతి, హరప్పా నాగరికతగా పిలుస్తారు.

ఈ నాగరికతను అనేక పేర్లలో పిలువబడ్డాయి. అవి : సింధూ మైదాన నాగరికత, సింధూ – సరస్వతి నాగరికత, హరప్ప, మొహెంజోదారో నాగరికత మొదలగునవి. ఈ నాగరికత యొక్క జాడలను మొట్టమొదటి సారి హరప్పాలో కనుగొనడం వలన దీనిని హరప్పా నాగరికత అనికూడా పిలవడమైనది. సా.శ. 1924లో జాన్ మార్షల్ మొదటిసారి 'హరప్పా నాగరికత' అని ప్రకటించినందున దానిని హరప్పా నాగరికత అని పిలిచె పరిపాఠి అయింది.

© KTBS NOT TO BE REPUBLISHED

నాగరికతల పుట్టుక మరియు వికాసపు చరిత్ర అత్యంత కుతూహలమైనది. సంచార జారులుగా జీవిస్తున్న సముదాయాలు క్రమేణ స్థిరమైన జీవితాన్ని కట్టుకున్నారు. ఇండ్ల నిర్మాణం, ఆహార పదార్థాల ఉత్పాదన జంతువుల పెంపకం మొదలగువాటిని నేర్చుకున్నారు. ఇలాంటి ఒక నాగరికతను సుమారు 5000 సంవత్సరాల వెనుకనే భారతదేశంలో ఉనికిలో ఉండేది. సింధ్ మరియు పంజాబ్ ప్రాంతాలలో ఎక్కువగా స్థిరపడియుండుట కనబడ్డాయి. తరువాత రాజస్థాన్, గుజరాత్ మొదలగు చోట్ల చాలా రకాల హరప్పా నాగరికత యొక్క స్థిరనివాసాలు అన్వేషించడమైనది.

హరప్పా నాగరికత కాలాన్ని కంచుయుగం అని కూడా పిలువబడింది.

హరప్పా మరియు మొహెంజొదారో స్థిర నివాసాల (స్థావరాలు) అన్వేషించడం వలన భారతదేశ చరిత్ర అధ్యయనం వేద కాలం నుండి ప్రారంభమవుతుందనే మాట మారింది. ప్రపంచ నాగరికతలకు సమకాలీనంగా భారతదేశంలో కూడా నాగరికత ఉనికిలో ఉండేదని ధ్రువీకరించబడింది.

## శతాబ్ధం చూసిన సింధూనది నాగరికత యొక్క అన్వేషణ

ప్రపంచ పురాతన నాగరికతగా గుర్తించబడిన సింధూనది నాగరికత అన్వేషణ చాలా ఆసక్తిదాయకమైనది. సా.శ. 1920లో దయారాం సహానిగారు హరప్పాలో మరియు 1921లో ఆర్.డి. బెనర్జి గారు మొహింజోదారోలో పురావస్తు త్రవ్వకాలు చేపట్టి పురాతన సింధూనది నాగరికత యొక్క అవశేషాలను వెతికారు. వాటి ఆధారంగా భారతీయ పురావస్తు శాఖ యొక్క అప్పటి ప్రధానాధికారియైన సర్. జాన్. మార్షల్ సా.శ. 1924 సెప్టెంబర్ నెలలో 'డి ఇల్యుస్ట్రేటెడ్ లండన్ న్యూస్ అను ఆంగ్ల పత్రికలో భారతదేశ ప్రాచీన నాగరికత అన్వేషణ గురించి ప్రచురించారు. దానివలన ప్రపంచానికి భారతదేశ సుమారు 5000 సంవత్సరాల పురాతన సంస్కృతి పరిచయం అయింది. భారతదేశ వాయువ్య సరిహద్దులో గల సింధూనది ప్రదేశంలో దానికి ముందే అన్వేషణలు జరిగాయి. సా.శ. 1826 లో చార్లెస్ మ్యాసన్ హరప్పా ప్రాంతాన్ని సందర్శించి అక్కడి ప్రాచీన అవశేషాలాధారంగా అవి సా.శ. పూ. 4వ శతాబ్ధం అలెగ్జాండర్ గారు పోరస్‌ను ఓడించిన స్థలంగా గుర్తించాడు. మరొక పర్యాటకుడు అలెగ్జాండర్ బర్నస్ కూడా హరప్పా ప్రాంతాన్ని సందర్శించాడు. పురావస్తు శాఖ యొక్క మొదటి డైరెక్టర్ జనరల్ అయిన అలెగ్జాండర్ కన్నింగ్ హ్యామ్ చిన్నమొత్తంలో త్రవ్వకాలు చేపట్టినప్పటికీ ప్రాచీన నాగరికత యొక్క ఆనవాళ్ళు (జాడలు) అని వారికి గుర్తించడానికి సాధ్యపడలేదు. సా.శ. 1924 లో జాన్ మార్షల్ గారి నేతృత్వంలో మొదటి సారి ప్రపంచానికి భారతదేశ ప్రాచీన నాగరికత అన్వేషణ ప్రచురించబడింది. ఈ నాగరికత యొక్క పరిధి చాలా విస్తారమైనది. అది సింధూనది మరియు గుప్తగామిని అని పిలువబడు సరస్వతి నదిలోయలతో కూడియుంది. అందువలన ఈ నాగరికతను 'సింధూ-సరస్వతి నదుల నాగరికత' అని పిలువబడుతోంది.

© KTBS NOT TO BE REPUBLISHED

**నగర యోజనం :**

హరప్ప నగరాలలో రెండు లేదా అంతకంటే ఎక్కువ భాగాలను చూడవచ్చు. పడమర భాగం చిన్నగా ఉండి ఎత్తులో ఉంది. దీనిని పురావస్తు శాస్త్రజ్ఞులు కోట అన్నారు సామాన్యంగా తూర్పుభాగం విశాలంగా ఉండి తగ్గు ప్రదేశంలో ఉంటుంది. దానిని క్రింది గ్రామం అన్నారు. ప్రతి ఒక్క భాగం చుట్టూ కాల్చిన ఇటుకలుతో గోడను కట్టినది చూడవచ్చు. ఇటుకలను పరస్పరం జోడించి కట్టినందువలన గోడ చాలా భద్రంగావున్నది. కాల్చిన ఇటుకలు ఉపయోగం ఆ సంస్కృతి అభివృద్ధిని సూచిస్తుంది.

మరొక పట్టణమైన మొహెంజోదారోలో ఒక కొలను కట్టడమైనది. దానిని పండితులు స్నానం చేయుకొలను అన్నారు దీనిని ఇటుకల చే నిర్మించబడింది. కొలను నుండి నీరు వృథాకాకుండా ఈ కొలనుకు రెండు వైపులా దిగుటకు మెట్లు ఉండి చుట్టూ గదులుండేవి. బహుశః దానిలో నీటిని సమకూర్చడానికి బావి నీటిని ఉపయోగించేవారని మరియు ఉపయోగించిన తరువాత బయటికి వదులుతూ ఉండేవారు. ఈ కొలనులో ప్రముఖ వ్యక్తులు విశేష సందర్భాలలో స్నానం చేసేవారని తెలుస్తుంది.



సర్వజన స్నాన గృహం, మొహెంజుదారో



నర్తకి లోహ విగ్రహం



పురుష మొండెం శిలా మూర్తి



స్వస్తిక్ (సూర్య) ముద్ర



సింధూ లిపి

@KTBS NOT TO BE REPUBLISHED

ఇతర నగరములైన కాలిబంగన్ మరియు లోథాల్‌లలో అగ్గి పొయ్యిలు కనబడ్డాయి. మొహంజ్‌దారో, హరప్ప మరియు లోథాల్‌లలో సువ్యవస్థమైన సంగ్రహణ గదులను గమనించవచ్చు.

నగరంలోని పల్లపు ప్రదేశాలలో గల గ్రామాలు జననివాస ప్రదేశాలుగా ఉండేవి. వీటిని అత్యంత వ్యవస్థితమైన విధంగా నిర్మించారు. క్రమబద్ధమైన ఇళ్ళు, రహదారులు మరియు మురుగు నీటి కాలువలను ఈ ప్రదేశం లలో చూడవచ్చు. సాధారణంగా ప్రజలు ఒకటి లేదా రెండంతస్తుల ఇళ్ళను కల్గి ఉండేవారు. ఇళ్ళను ఇటుకలతో నిర్మించబడి వాటి గోడలు దృఢం గా ఉండేవి. ఇంటిలోపల ప్రాంగణం చుట్టు గదులుండేవి. ఇంటి ముఖద్వారం రహదారుల వైపు వుండేది. కిటికీలు ఏవి కూడా రహదారుల వైపు వుండేవి కావు. ఇళ్ళలో స్నానపు గదులువుండేవి. కొన్నిండ్లలలో బావులుండి వాటి ద్వారా నీరు సరఫరా అయ్యేది. నీరు సమృద్ధిగా లభించేది. ఆ

కాలంలో ప్రతి ఇంటిలో స్నానపు గది వుండటం అనేది ప్రత్యేకమైన విషయం. ఇలాంటి సౌకర్యాలు సింధూ–సరస్వతి ప్రజలు ఎంత ఆనందంగా జీవించేవారో ఊహించ వచ్చు.

నగరాలు మురికి కాలువల వ్యవస్థను కలిగివుండేవి. ఇటుకలతో నిర్మించ బడిన మురికి కాలువలను రాతితో మూసేవారు. ఇళ్ళ మురిగినీటి కాలువలను బాహ్య కాలువలకు అనుసంధానం చేసేవారు. ఇళ్ళలో మరియు స్నానానికి ఉపయోగించిన కలుషిత నీటిని కాలువల ద్వారా మురిగి నీటి గుంతలలోకి చేరేవి. కాలువలను కాలానుగుణంగా శుభ్రపరచుటకు అక్కడక్కడా రంధ్రాలను నిర్మించేవారు. వీటిని పర్యవేక్షి చుటకు ప్రత్యేకమైన అధికారులు వుం డేవారని. తెలుస్తుంది. భూగర్భ మురికికాలువ వ్యవస్థ అనేది ఆ కాలంనాటి ప్రత్యేకమైన ఆలోచన, కుళించి పోకుండా వుండే క్రియాన్వయ మరియు ప్రభుత్వ విధులు ఎంత ఉన్నతంగా వుండేవో తెలుసుకోవచ్చు.

ఇంత సుస్యవస్తగల నగర నిర్మాణ వ్యవస్థ ఆకాలలోని ఈజిప్ట్, మెసపాటోమియా మొదలైన నాగరికతలలో కనబడలేదు. విస్తర్ణం పరంగా చూసినా కూడా సింధూ సరస్వతి నాగరికత ఆకాలం నాటి ఇతర నాగరికతల కంటే ముందు ఉండి, చాలా విశాలంగా ఉండేది.

NOT TO BE REPUBLISHED ©KTRS

**వలస జీవితంనుంచి గ్రామ జీవితానికి**

వలస జీవితం స్థిరపడినప్పుడు కొన్ని ప్రదేశాలలో గుడిసెలు మరియు ఇళ్ళ జాడలను పురావస్తు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ప్రస్తుత కాశ్మీర్‌లోని బర్జుహోమ్‌లో నేల మాళిగను గుర్తించారు. ఆనాటి ప్రజలు భూమి లోపల రంధ్రం రాంటి గుంత తవ్వి దానిలోపల నివసించేవారు. గుంతలోపలికి వెళ్ళేం దుకు మెట్లు ఉండేవి. చలి మరియు క్రూర మృగాల నుండి తమను తాము రక్షించుకోవడానికి వారు ఇలా చేసుకొనియుండిరి. అటువంటి గూడుల లోపల మరియు వెలుపల కూడా మట్టికుండలు కనుగొనబడ్డాయి. వీటిని వాతావరణానికి అనుగుణంగా గూడుల వెలుపల లేదా లోపల వంట చేసుకోవ డానికి అనుగుణంగా గూడుల వెలుపల లేదా లోపల వంట చేసుకోవడానికి ఉపయోగించేవారు. ఇరాన్‌కు వెళ్ళే మార్గమైన బోలాన్‌లోయ యొక్క సారవంతమైన మైదానపు సమీపంలో మెహర్‌గర్ అనే స్థావరంవుంది. మెహర్‌గర్ ప్రజలు బార్లి మరియు గోధుమలను పండించడం మరియు గొర్రెలు, మేకలను పెంచడాన్ని నేర్చుకొనియుండిరి. ఇది మనకు ఇప్పుడు లభించిన మొట్టమొదటి గ్రామం. మెహర్‌గర్ ప్రజలు ఇండ్లల్లో నివసించేవారు. కొన్ని ఇళ్ళు నాళుగు మరియు అధిక గదులను కలిగివుండేవి. జంతువుల శిలాజాలు కాకుండా, అనేక సమాధులు కూడా ఇక్కడ కనుగొన బడ్డాయి. మనుష్యులతో పాటు జంతువులను ఇక్కడ పాతి పెట్టేవారు.



మాతృదేవత మట్టి మూర్తి

## సాంస్కృతిక వివరాలు

కట్టడాలలే కాకుండా అక్కడ దొరికిన వస్తువులలో మనకు లోహాలు మరియు విలువైన రత్నాలును కనబడుతాయి. వాటిలో చాలా ఎక్కువగా దొరికిన వస్తువులలో పూసలు, గుర్తులు లభించాయి. హరప్పలోని పూసలకు మెసొపొటోమియాలో కూడా గిరాకి వుండేది. పూసలలో పొడవుగా రంధ్రాన్ని చేసే విధానం లో హరప్ప ప్రజలు నిపుణులై ఉండడం ఒకవిశేషం. ఇవి కాకుండా వివిధరకాల చిత్రాలుం డే కడవలు లభించాయి. లోహాలనుండి, శంఖు మరియు ఇతర పదార్థాలతో నిర్మించిన గాజులు అనేక సంఖ్యలో దొరికాయి వాటిని వివిధ రీతులలో చేసుకున్న స్త్రీ మూర్తులు దొరికాయి.



కాలిబంగన్‌లో దొరికిన శివలింగం



పశుపతి, హిణిలు బసవ, ఒకే కొమ్ము ఉన్న చిహ్నాలు ఊహా ప్రాణి (ఏక శృంగి) ముద్రలు

ఈ నాగరికత యొక్క ముద్రలపై ఇంకా అజ్ఞానంలో ఉన్న లిపి రాత కనబడుతుంది. ఈ లిపిని విద్వాంసులు 'చిత్రలిపి' అని పిలిచారు. ముద్రలపై చేసిన చిత్రాలలో వృషభం ప్రముఖ మైనది. మరొక ముఖ్య చిత్రం రాగి ఆకుది. యోగాసన వివిధ ఆసనాలను, నమస్కార ముద్రను కలిగిన అనేక ప్రతిమలు దొరికాయి.

నేతకారులు పత్తి మరియు కొన్ని రకాల పట్టును ఉపయోగించి నేత నేసేవారు. రాళ్ళు, దంతాలు మొదలైన వస్తువులపైన చెక్కే కళాకారులు వుండేవారు. కంబళ్ళు, కొయ్యతో చేసిన పీఠోపకరణాలు, కట్టడాల అందం ఎక్కువచేసే వస్తువులు మొదలైనవి వాటిని ఉపయోగించేవారు. ప్రాచీన నాగరికత ముఖ్య లోహ పదార్థాలలో కంచు ఒకటి దానికి కావలసిన రాగిని బలుచిస్తాన్, రాజస్థాన్, మొదలైన ప్రదేశాలలో దొరికేవి. దీనివల్ల గట్టిగానున్న ఉలి, కొడవలిలనుండి మొదుల్కొని అద్దాలవరకు అనేక వస్తువులను నిర్మించుటకు వారికి సాధ్యమయ్యేది.


బనవాలిలోని అగ్నిగుండం

సాహిత్య, సంగీతం, నృత్యం, చిత్రాలు, శిల్పాలు మొదలగు కళలు బాగా కనిపించాయి. త్రవ్వకాల మూలంగా దొరికిన నృత్య భంగిమ, స్త్రీ విగ్రహాలు, డోలు మరియు వీణ వాయిద్యాలు, రకరకాల ముసుగులు దీనిని ధృడపరుస్తున్నాయి – మొహెంజాదారోలో దొరికిన నృత్య భంగిమలో ఉన్న స్త్రీ విగ్రహము లభించాయి.

**వ్యవసాయం మరియు వ్యాపారం:**

సింధూ–సరస్వతి సంస్కృతిలోని ప్రజలు వ్యవసాయం మరియు వ్యాపారం చేసేవారు. గోధుమలు, బార్లి మరియు గింజలు వీరి ముఖ్యపంటలు. ఆ కాలంలో ఉపయోగించిన ఎద్దుల బండిని ఇప్పుడూ కూడా ఉపయోగిస్తున్నాము. ఆ కాలంలో వేట మరియు చేపల పట్టడం చేసేవారు. పత్తిని పెంచి రకరకాల బట్టలు తయారు చేసేవారు. కొన్ని నగరాలు నది ఒడ్డున ఉన్నకారణంగా అక్కడి ప్రజలు నీటి పారుదల గురించి తెలుసుకొన్న వారుగా బావించవచ్చు. పశువులు, ఆవు, గేదెలు, గొర్రెలు, మేకలు మరియు కోళ్ళు పెంచడంలో నిమగ్నమై ఉండేవారు. ఎద్దులను బరువులు మోయడానికి ఉపయోగించేవారు. వ్యవసాయంతో పాటు వ్యాపారవాణిజ్యాలు ప్రముఖ స్థానాన్ని పొంది ఉండేవి. నగరాలు, గ్రామీణ ప్రదేశాలు మరియు వేరే దేశాలతో కూడా వ్యాపారం చేశారు. వీటిలో కొన్ని బలుచిస్తాన్, సౌరాష్ట్ర మరియు దఖన్ ప్రదేశాలు. మెసపటోమియాలో దొరికిన కొన్ని ముద్రలు ఆ ప్రదేశంలో వాటితో సింధూ–సరస్వతి నాగరికత పొందిన ఆర్ధిక సంబంధాలను సూచిస్తాయి.

గుజరాత్‌లోని లోథాల్‌లో బృహత్ ఆకార కట్టడం ఒకటి కనబడి అది ఓడరేవు (డాక్‌యార్డ్) అయి ఉంటుందని పండితులు అభిప్రాయ పడ్డారు. లోథాల్ సముద్ర వ్యాపారంలో ఒక ప్రముఖ కేంద్రంగా ఉండెను. ధోలావీరా అనే ప్రాంతంలో వర్షం నీటిని అత్యంత ప్రణాళికంగా సంగ్రహించే వ్యవస్థ ఉండేది.

దీనిని గమనించినప్పడు హరప్పా లేదా సింధూ–సరస్వతి నాగరికత ఎంత కొనసాగినదో తెలుస్తుంది.

**పతనం:**

సుమారు 4 వేల సంవత్సరాల వెనుక ఈ నాగరికత పతనంవైపుకు దారిపట్టింది. నగరాల పతనానికి చరిత్రకారులు ఆనేక వివరణలిచ్చారు. ఎంతో మంది ఎండిపోయిన నదులు, దిక్కులు మారిన నదులు దానికి కారణం ఆన్నారు. మరికొంతమంది దానికి అడవుల నాశనం అన్నారు. వరదలవలన భూమి అంతే జలావృతం కావడం వాటి నాశనాశనానికి కారణం అయివుండవచ్చు. అందువలన సింధూ మరియు పశ్చిమ పంజాబ్‌లోని కొన్ని స్థలాలోని ప్రజలు ఆ ప్రదేశాలను వదిలిపెట్టి తూర్పు మరియు దక్షిణంలోని నూతన స్థలాలకు వళసవెళ్ళారని విద్వాంసులు

© KTBS NOT TO BE REPUBLISHED

చెప్పారు. గుజరాత్‌లోని లోథాల్ నగరంలో సింధూ–సరస్వతి నాగరికత ప్రక్రియ ఇంకా అనేక సంవత్సరాలు కొనసాగింది.

ఆవిధంగా సింధూ–సరస్వతి లేదా నాగరికత యొక్క ప్రారంభ భారతదేశ చరిత్ర యొక్క ప్రధాన భాగం.

**వేదాల కాలపు నాగరికత :**

భారతదేశ చరిత్ర కాలం వేదకాలపు నాగరికత నుండి ప్రారంభమవుతుంది దాని కాలావధి సా.శ. పూఈ 1500 నుండి సా.శ. పూ. 700ల మధ్య అధిగా గుర్తించబడింది. దాని పూర్వవేదకాలం లేదా ఋగ్వేద కాలం మరియు తరువాత వేదకాలం యజుర్వేదం, సామవేదం, ఆథర్వణ వేదాలు)గా వర్గీకరించబడింది. 'వేదం' అది 'విద్' అను పదనుండి వచ్చింది. 'విద్' అనగా 'జ్ఞానం'.

**వేదకాలపు సంస్కృతి :**

మొట్టమొదటి వేదం ఋగ్వేదం. అది 1028 స్తోత్రాలు మరియు 10 మండలాలను కళిగియుంది. ప్రకృతి, దేవుడు/దేవతల ఆరాధనా స్తోత్రలను కళిగియుంది. స్తోత్రాలను పఠించేవారిని 'హోత్రి' అని పిలిచేవారు.

**వేదకాలపు సామాజిక, ధార్మిక, రాజకీయ మరియు ఆర్థిక వ్యవస్థ :**

**పూర్వవేద కాలం :** ఋగ్వేదంలోని 10వ మండలంలో పురుష సూక్తంలో వర్ణవ్యవస్థ గురించి సూచించబడింది. ఆ సమాజంలో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు మరియు శూద్రులు అను నాలుగు వర్ణములు ఉనికిలో ఉండేవి వ్యక్తి ఎంచుతున్న వత్రిమీద అ వర్ణం నిర్ధారిస్తుందేతప్ప పుట్టకలో కాదు సమాజంలో మహిళలకు సమాన స్థాన–మానం గుర్తింపు ఉండేది. రాజును 'రాజన్' అని పిలిచేవారు. అతని సహాయం కొరఖు సభా, సమితి మరియు విధాత అను సంస్థలుండేవి వితంతు వివాహాలు అమల్లో ఉండేవి. పూర్వ వేద కాలంలో ప్రజలు ప్రాథమితంగా పశుపాలన మరియు వ్యవసాయంలో పని చేసేవారు.

**ఉత్తర వేద కాలం :** వ్యక్తి పుట్టుకలోనే కులం (జాతి) నిర్ధారణ అయ్యేది. కులవ్యవస్థ బలపడింది. మహిళలకు సమాజంలో సమాన హోదా ఉండేది కాదు, ఆ కాలంలో యజ్ఞ–యాగాదులు వినియోగంలో ఉండేవి. ఆ కాలంలో విధాత్ సభ మరుగునపడింది. వితంతు వివాహాలు నిషేధించబడ్డాయి. పరదా పద్ధతి, బాల్య వివాహాలు ఉనికిలోనికి వచ్చాయి. ఉత్తరవేద కాలంలో ప్రజలు వేట మరియు పశుపాలన కంటే వ్యవసాయం ప్రధాన ఉద్యోగల (ఉపాధి) అయింది.

©KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

## I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. సింధూ–సరస్వతి నాగరికత ముద్రమీద కనబడిన లిపిని విద్వాంసులు ............. అని పిలిచారు.
2. సింధూ–సరస్వతి నాగరికత యొక్క వాణిజ్యపు ప్రధాన కేంద్రం .............
3. వర్షపు నీటిని స్వతంత్రంగా సేకరించెడి వ్యవస్థగల స్థలం .............

## II. కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి.

4. సింధూ–సరస్వతి నాగరికతలోని స్నానపు చెరువులు ఎలా నిర్మాణమయ్యాయి?
5. సింధూ–సరస్వతి నాగరికతలో నగరాల నిర్మాణం ఎలావుండేదో వివరించండి.
6. సింధూ–సరస్వతి నాగరికతయొక్క సాంస్కృతిక వివరాలు తెలుసుకోవడానికి లభించిన ఆనవాళ్ళు (జాడలు) పట్టీచేయండి.
7. సింధూ–సరస్వతి నాగరికత కాలంనాటి ఆర్థిక వ్యవస్థ గురించి వివరించండి.
8. పూర్వ వేదకాలం మరియు ఉత్తర వేద కాలపు సామాజిక, రాజకీయ మత మరియు ఆర్థిక వ్యవస్థను విశ్లేషించండి.

## III. కార్యాచరణాలు.

1. ప్రపంచ భూపటంలో సింధూ–సరస్వతి నాగరికత యొక్క ప్రముఖ స్థలాలను గుర్తించండి.
2. వేదకాలపు సంస్కృతి గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.

✣ ✣ ✣ ✣ ✣

©KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 4

# ప్రపంచంలోని కొన్ని ప్రముఖ నాగరికతలు

U6A5S3

**ఈ అధ్యాయంలో అభ్యసనం తరువాత మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- ప్రపంచంలోని ప్రసిద్ధ నాగరికతలైన ఈజిప్ట్, మెసపటోమియా మరియు చైనా నాగరికతలు.
- నాగరికతల కాలంలోని కళలు, వాస్తుశిల్పం, జీవనశైలుల.
- గ్రీక్ నాగరికత పెరుగు దల, సేవలు.
- రోమన్ నాగరికత పెరుగుదల, సేవలు.
- అమెరికాలో ప్రాచీన కొలంబియా నాగరికతలైన మాయ, ఆస్టెక్ మరియు ఇంకా నాగరికతలు.

సింధూలోయ నాగరికత మాదరిగానే ప్రపంచంలో వేర్వేరు ప్రాంతాలలో ప్రాచీన నాగరికతలను దాని వేర్వేరు సమకాలీన సందర్భాలలో కనబడుతున్నాయి. ఈజిప్ట్ నాగరికత, మెసపటొమియా నారరికత, చైనా నాగరికతలను మనం ఆసియా మరియు ఆఫ్రికా ఖండాలలో చూస్తున్నాం.

©KTBS NOT TO BE REPUBLISHED

## ఈజిప్ట్ నాగరికత

సామాన్యంగా అన్ని నాగరికతలు నదీలోయ ప్రదేశాలలోనే పుట్టుకొచ్చాయి. ఈజిప్ట్ నాగరికత కూడా ప్రారంభమయ్యింది నైల్ నదీ లోయలోనే. ఇక్కడ లభించే అవశేషాలు ఈజిప్ట్ వైభవాన్ని చాటి చెప్తాయి. ఎత్తైన ఫిరమిడ్లు, విగ్రహ శిల్పాలు, దేవాలయాలు, దేవాలయాల గోడల మీద లభించిన శాసనాలు వీరి సంస్కృతి మరియు చరిత్రను చాటుచున్నవి.

## ఈజిప్ట్లు వారి సేవలు

ఈజిప్ట్ ప్రజలు మంచి వ్యవసాయదారలు నీటి పారుదల గురించి అవగాహన ఉండేది. వారు దేవాలయాల్ని కట్టారు. వారు కనుగొన్న క్యాలెండరు సమయాన్ని తెలుసుకోనేందుకు ఉపయోగపడింది. దీని అంతటికి మించి లిపిని రూపొందించుకున్నారు. ఇది చిహ్నాల భాషగా ఉండేది ఈ లిపి అనేక గుర్తులతో కూడిన దీన్ని హైరోగ్లిఫిక్ (పవిత్ర రాత) లిపి అని పిలిచేవారు.

## నైలు నది లోయ :

ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నైలునది లోయ చెరువుగా మారుతుండేది. తలపిస్తూ ఉం డేది నీరు ఇంకి పోయినప్పుడు పొలాలు, పచ్చిక బయళ్ళన్నియు సారవంతమైన బంక మట్టితో కూడి ఉండేది. వందల కొలది ప్రజలు చేసే పనిని ఈజిప్ట్లోని నది ఒక్కటే దయతో చేసేది ఈ విధంగా అక్కడి ప్రజలకు మొట్టమొదటిగా ఆహారాన్ని సమకూర్చుచుండేది. వ్యవసాయానికి అన ుకూలమైన అన్ని ప్రదేశాలు లోయల్లో ఉండేవికాదు. అందువల్ల వారు చిన్న చిన్న కాలువలు – బావులద్వారా ఆ ప్రాంత మంతటికి నీటి పారుదల వ్యవస్థకు కారకులయ్యారు.

అభివృద్ధి చెందిన మరియు ధనికులైన ఈజిప్ట్ వ్యవసాయదారులు. అక్కడి నగరవాసలు తీరిక సమయాలలు అనేక కళాత్మక వస్తువులు తయారు చేయుటలో నిమగ్నులయ్యేవారు. ప్రకృతికి సంబందించిన విషయాల్ని తెలిపేందుకు పురోహిత వ్యవస్థను రూపొందించారు. వీరు విద్వాంసులై ఉండి, రాయడం, రాసిన దాఖలాలను రక్షించేందుకు బాధ్యతలను కలిగియుం డిరి. మానవుని మరణానంతరం పునర్జన్మపై నమ్మకం ఉండేది. మానవుడు ఈ లోకంలో చేసిన పనులకు స్వర్గంలో మరణాంతర జీవితానికి అధిపతి అయిన ఒసరిస్‌కు నివేదించాలనే నమ్మకం వుండేది. వీరు బతుకును కేవలం క్షణిక అని పరిగణించి, తరువాత జీవనం కోసం సన్నాహక పరిణామంగా నైల్ ప్రదేశాన్నంతటిని చనిపోయిన వారి కోసం రిజర్వ్ చేశారు. చనిపోయిన వారి దేహాన్ని వివిధ రసాయనాలతో లేపనం గావించి పలుచని బట్టతో చుట్టి పెట్టేవారు. మొత్తం దేహాన్నంతటిని బట్టతో చుట్టి కాపాడేవారు. ఇలా పకిరక్షింపబడిన దేహాన్ని 'మమ్మి' అని పిలిచారు ఈ శవాన్ని ప్రత్యేకంగా తయారు చేయబడిన శవపేటికలో ఉంచేవారు. ఈజిప్టియన్ల సమాధియే వారి అసలైన నివాసం. అందువల్ల దేహం చుట్టూ దైనందిన వస్తువులను, వంటమనిషిమంగళివారి చిన్నబొమ్మలను చేసి తదుపరి తమ అవసరానికి కావలసిన అన్ని ఏర్పాట్లును చేసుకున్నారు.



పిరమిడ్

ప్రారంభలో సమాధులను, కొండ లలోని బండలను తొలిచి సమాధులను కట్టేవారు క్రమంగా ఈజిప్టియన్లు ఉత్తర దిక్కునకు వెళ్ళినకొద్ది సమాధు లన్నింటిని ఎడారుల్లోనే కట్టారు. గాడనిద్రలో ఉన్నవారిని ఎవరు బాధ పెట్టుకుండా బృహత్ శిలలను ఉయోగించి గోపురం వలే సమాదిపై కట్టారు. రాజులు, ధనికులు పోటీపడి ఎత్తైన గోపురాలను కట్టారు. గ్రీకులు వీటిని 'పిరమిడ్లు' అనిపిలిచారు. ఈజిప్ట్‌ను పాలించిన రాజును 'ఫ్యారో' అని పిలిచారు. ప్యారో అంటే గొప్పభవనంలో నివశించే మనిషి అని అర్థం. వ్యవసాయదార్లు ఒజిరిస్ పాలనను అంగీకరించిన విధంగానే ఫారోల పాలనను కూడా అంగీకరించారు.

20 శతాబ్దాల స్వతంత్ర జీవనానంతరం హైక్సోస్ అనే అరేబియాలోని గొర్రెలను కాసే ఒక ఆటవిక సముదాయం ఈజిప్ట్ పై దాడి చేసె 500 సంవత్సరాల వరకు పరిపాలన చేశారు వారు అక్కడి ప్రజల సంపదనంతయూ దోచుకున్నారు. ఈ కారణం వల్ల వారు పేరు ప్రఖ్యాతలు

NOT TO BE REPUBLISHED
© KTBS

గడించ లేదు. ఆశ్రయాన్ని వెతుకుతూ, ఎడారిలో తిరుగుతూ వచ్చిన యూదులను కూడా ప్రజలు ద్వేషించారు. విదేశీ పాలనకు సహకరించిన వీరు పన్నులు వసూలు మరియు పరిపాలనా సేవలో సహకరించారు.

సా.శ.పూ. 1700 లలో తేబ్స్ ప్రజలు విదేశీయులకు వ్యతిరేఖంగా తిరుగు బాటు చేశారు. వారు సుదీర్ఘ కాలం పోరాడి హైకోస్‌ను దేశంనుండి బయటకు పారద్రోలారు. ఈజిప్ట్ మరోసారి స్వతంత్ర మయ్యింది. వెయ్యి సంవత్సరాల తర్వాత అస్సిరియా రాజైన సార్దాన్ ఫలస్ పాలనలోకి వచ్చింది.

సా.శ.పూ. 6వశతాబ్దంలో పర్షియన్ రాజు కంబసిస్ ఈజిప్ట్‌ను వశపరచుకున్నాడు. సా.శ.పూ. 4వ శతాబ్దంలో అలెగ్జాండర్ పర్షియా దేశాన్ని వశపరచుకున్నాడు. ఈజిప్ట్ మాసిడొనియాలోఒక పాంతమయ్యింది. అలెగ్జాండర్ సేనాపతి ఒకడు ఈజిప్ట్ రాజ్యనికి రాజు అని ప్రకటించుకుని టొలెమి రాజవంశాన్ని స్థాపించాడు. అలెగ్జాంండ్రియా నగరాన్ని అతడే నిర్మించాడు. చిట్ట చివరిగా సా.శ.పూ 39న రోమన్లు అధికారానికి వచ్చారు. ఈజిప్ట్ చివరి రాణి క్లియెపాత్ర దేశాన్ని రక్షించేందుకు తన శాయశక్తులా ప్రయత్నించింది. ఈజిప్ట్ రాణి సైన్యానికన్నా ఆమె రూపాన్ని చూసి రోమన్లు భయపడేవారు ఆమె అత్యంత ధైర్యంతో రెండుసార్లు ఆక్రమణ చేసిన రోమన్‌లపైదాడి చేసింది. ఐతేసా.శ.పూ. 30న సీజర్ ఉత్తరాధికారి అల్లుడైన అగస్ట్ తన మామ మాదరిగా రాణి రూప సౌందర్యాలకు లొంగకుండా ఆమె సైనాన్ని ఓడించాడు. అయితే అతడు ఆమెను చంపకుండా అతడు ఆమెకు ప్రాణభిక్ష పెట్టాడు. చివరకు ఆమె అతని వెంట పోవడానికి నిరాకరించి విషం సేవించి ఆత్మహత్య చేసికొంది. ఈజిప్ట్ అప్పటినుంచి రోమ్ సామ్రాజ్యంలో ఒక ప్రాంతమైంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

**మెసపటోమియా నాగరికత :**

మెసపటోమియా రెండు నదుల మధ్యగల ప్రదేశం బైబిల్ యొక్క పాత ఒడంబడిక లేదా నిబంధనలను వివరించే ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయి. గ్రీకులు ఈ ప్రదేశాన్ని మెసపటోమియా లేదా 'నదుల మధ్యగల ప్రదేశం' అని పిలిచారు. ఇక్కడ ప్రవహించే రెండు ముఖ్యమైన నదులైన యుఫ్రటీస్ మరియు టైగ్రిస్ నదులు పశ్చిమాసియా బీడు భూములను సారవంతం చేస్తాయి. ఈ రెండు నదుల మధ్య గల ప్రదేశాన్ని ప్రజలను ఆకర్షించాయి. అందువల్ల ఈ ప్రదేశం సారవంతమైనది, తక్కువ శ్రమతో ఈ భూమి అందిస్తున్న ఆహారం కోసం ఉత్తరం వైపు ఉన్న కొండ జాతి వారు మరియు దక్షిణ ఎడారిలో సంచారి జాతులవారు ఈ ప్రదేశాన్ని తమ చెజిక్కించుకోవాలని నిరంతరం ప్రయత్నిస్తూ ఉండేవారు. కొండ జాతి ప్రజలు మరియు ఎడారి సంచారి ప్రజలు మధ్య నిరంతరం ద్వేషించుకొంటూ అంతం కాని విధంగా సంఘర్షణకు దారితీశాయి. ఈ సంఘర్షణల మధ్య ఉద్భవించిన బలమైన ప్రజల సమూహామే నాగరికత. మెసపటోమియాలో మొట్టమొదట లిపిని రూపొందించినవారు సుమేరియన్లు. సుమారు ముప్పై శతాబ్దాలవరకు సారవంతమైనలోయకు వచ్చిన సుమేరియన్లు, బాబిలోనియన్లు, అసిరియన్లు మరియు పర్షియన్లు ఇదే లిపిని ఉపయోగించారు. ఈ లిపిని క్యునిఫామ్ అని పిలిచేవారు.

ఈ నాగరితకయొక్క కేంద్ర స్థళం యుప్రటిస్ మరియు టైగ్రిస్ నదుల మధ్యగల లోయ ప్రదేశంలోని దక్షిణ భాగం . ప్రాచీన కాలం నుండి కూడా దీనిని బ్యాబిలోనియా అని పిలిచేవారు. బ్యాబిలోనియా ఉత్తర భాగాన్ని అఖడ్ అని మరియు దక్షిణ భాగాన్ని సుమేర్ అని గుర్తించ బడినది. మెసపటోమియాలోని ఉత్తర భాగాన్ని అసారియా అని పిలిచేవారు.

### బాబిలోనియాలోని వేలాడే ఉద్యానవనం

కల్పిత కథ అయిన ఈ ఉద్యానవనాన్ని యుప్రటిస్ మరియు 'టైగ్రిస్' నదుల నది ఒడ్డున సుమారుసా.శ.పూ. 7వ శాతాబ్దంలో నిర్మించారు. ఇది ప్రాచీన ప్రపంచంలోని ఏడు అద్భుతాలలో ఒకటి ఆశ్చర్యమేమనగా బాబిలోనియా క్యూనిపార్నే లిపిలో తెలిపిన రాజ భవనం, బాబిలోనియానగరం మరియు దాని గోడల గురించి ఉల్లేఖించునట్లు వేలాడే ఉద్యానవనం గురించి ఆవగింజంతైనా ఎక్కడారాయలేదు. అనేక మంది విద్వాంసులు వేలాడే ఉద్యానవనాన్ని నిర్మించిన రాజు రెండవ నబుచద్నాజర్ (Nabuchadnazer) అని అభిప్రాయ పడుతున్నారు. నబుచద్నాజర్ భార్య అమిటిస్, మీడ్ ప్రదేశానికి చెందింది. తల్లి మాతృ భూమి కొండలు, చెట్లు చేమలతో పచ్చదనంతో కూడిన ప్రాంతం లోపెరిగిన ఆమెను సంతోష పెట్టెందుకు నబూజడ్నాజర్ దీనిని కట్టాడని చెప్తారు. మరికొందరు ఇది అసిరియన్ రాణియైన సమ్ము-రామత నిర్మించారని అభిప్రాయ పడుతున్నారు. ఉద్యానవనం నిజానికి గాలిలో ఊగుట లేదు, చెట్లు, పొదలు, జిగ్గురాట్టు(Ziggurat) పైన వివిధ దశలలో నిర్మించబడినది. యుప్రటిస్ నదినుండి వీటికి నీటిని సరఫరా చేశారు.



**జిగ్గురాట్**

మెసాపాటోమియా చరిత్ర అంతుతేని ద్వేష భావాలతో కూడిన సంఘర్షణల కథ. ఉత్తర దిక్కున పర్వతాలలో నివసించువారైన సుమేరియనులు ఇక్కడికి వచ్చిన వారిలో మొదటివారు. వీరు తమ దేవుళ్ళను పర్వత ప్రదేశాలపై, ఆకులపైన ఆరాధించుచూ వీరు సమతలమైన ప్రదేశానికి వచ్చిన తరువాత కృత్రిమమైన పర్వతాలను కట్టి దానిపై ఆరాధనా స్థళాలను కట్టుకొన్నారు. వాటిని ''జిగ్గురాటు'' అని పిలిచారు. యోదులు ఈ గోపురాలను బబెల్ గోపురాలని పిలిచారు.

@KTBS NOT TO BE REPUBLISHED

## హమ్మురబీ చట్టం

1901లో కనుగున్న శిలాశాసనం హమ్మురబీ శాసన నియమాలకు ముఖ్య ఆధారం. దీనిని నేడు పారిస్‌లోని 'లోర్' అనే వస్తు సంగ్రహాలయంలో ఉంచబడింది. హమ్మురబీ శాసనం 'కంటికి కన్ను, పంటికి పన్ను' అను తత్వాన్ని ప్రతిపాదించుచున్నది. హమ్మురబీ శాసనం మనకు లభ్యమగు అత్యంత ప్రాచీన శాసనాల్లో ఒకటి, మహిళ మరియుబానిసలతో కూడిన బాబిలోనియాలోని సమాజం అన్ని వర్గాల రక్షణకోసం ఈ నియమాలను రచించి ఉండవచ్చు.

సా.శ.పూ 4000 సంవత్సరాలలో సుమేరియనులు మెసపటోమియాలో ప్రవేశించారు. తదనంతరం వీరిని అరేబియా ఎడారి భూమి ఆదివాసులు అయిన అకాడియనులు ఓడించారు. వీరు సిమ్మెట్స్ అనే సుప్రసిద్ధులు. వెయ్యి సంవత్సరాల తర్వాత మరోక సెమిటిస్ (Semites) అటవిక తెగలైన అయోరైటల పాలన కింద అకాడియనులు వచ్చారు. అమోరైటల సుప్రసిద్ధ రాజు హమ్మురబీ. పవిత్రనగరమైన బాబిలోనియా అద్వితీయమైన రాజ భవనాన్ని ఒకదానిని తనకోసం కట్టించుకున్నాడు. తన ప్రజలకు అనేక శాసనాలను రూపోందించి ప్రపంచంలోనే బాబిలోనియా రాజ్యం అత్యుత్తమ పాలనను అందించి ప్రసిద్ధి చెందటానికి కారణమైంది. తరువాత వచ్చిన హిటైట్‌లు సారవంతమైన లోయ వశపరచుకుని, తీసికొని పోతేని దానిని నాశనం చేశారు. అసురు అనే గొప్ప ఎడారిభూమి దేవుని అనుయాయులైన అస్సిరియన్లు హిటైటులను ఓడించారు. వీరు పశ్చిమ ఆసియా మరియు ఈజిప్టు ప్రదేశాన్ని అంతటటు ఆక్రమించుకొనిసా.శ.పూ. 7 వ శతాబ్దం వరకు అక్కడి ప్రజలందరితో పన్నులు వసూలు చేశారు.సా.శ.పూ. 7వ శతాబ్దం లో మరియొక సిమెటిక్ ఆటవిక బాల్డియనులు బాబిలోనియాను మరలా స్థాపించి, దానిని ఆ కాలంలో అత్యంత ప్రధాన రాజధానిగా చేశారు. నబుజడ్నాజర్ వారిలో ప్రఖ్యాతి పొందిన రాజు వైజ్ఞానిక అధ్యయనానికి చాలా ఉత్సాహాన్ని ఇచ్చాడు. సా.శ.పూ 6వశతాబ్దంలో పర్షియనుల ఆక్రమణానికి గురి అయ్యారు. 200 సంవత్సరాల అనంతరం అలెగ్జాండర్ సిమెటిక్ ప్రజలనుండి దీన్ని ఆక్రమించి ఈ ప్రదేశాన్ని గ్రీకుల ప్రాంతంగా మార్చాడు. వీరి తరువాత వచ్చిన రోమనలు, తురుష్కుల తరువాత ఈ నాగరికత పూర్తిగా నాశనమై బీడు భూమిగా మారింది.

**చైనా నాగరికత :**

ప్రాచీన నాగరికతలన్నియు నదీలోయలో ప్రారంభమగుట విశేషం. చైనా దేశం నాగరికతకూడా దీనికి మినహాయింపు కాదు. చైనా నాగరికతకు కారణమైన నదిని మాత్రం చైన దేశం '**చైనా దుఃఖ దాయిని**' అని పిలిచారు. ఇది ఇక్కడి హ్యాంగ్‌హో (Hwang-Ho) నదిని గూర్చి చెప్పబడింది. వరద తరువాత ఈ నది అప్పుడప్పుడు తన మార్గాన్ని మార్చుకోవడం వలన ఇళ్ళు, వ్యవసాయభూమి వరదకు గురి అయ్యేవి. ఇది అక్కడి కాలువలనంటిని ప్రవహించకుండా చేసేది. ఈ కారణంవల్ల అక్కడి ప్రజలు దీనిని దుఃఖదాయిని అనిపిలిచారు.

పురాతత్త్వశాస్త్రం ఆధారం ప్రకారం చైనాలో కనిపించిన నాగరికత మొదటిరాజ వంశం షాంగ్‌వంశం. వీరు సా.శ.పూ. 18వ శతాబ్దం మరియు 12వ శతాబ్దాల మధ్య పరిపాలన వేశారు.



© KTBS NOT TO BE REPUBLISHED

సా.శ.పూ. 14వ శతాబ్దం నాటికి షాంగ్ ప్రజలు అత్యుత్తమ సంస్కృతి ఒకదానిని అభివృద్ధి పరచారు. షాగ్ వంశాన్ని చౌ వంశంవారు ఓడించి అధికారాన్ని పొందారు. చౌ రాజ వంశంవారు షాంగ్‌సంస్కృతిలోని అత్యుత్తమ అంశాలను యధావిధంగా కొనసాగించి సా.శ.పూ.250 వరకు పరిపాలన చేశారు.

వీరి పరిపాలనలో రాజుల కింద అధికార వర్గం ఉండేది అధికారులకు రాజు భూమి పం చేవాడు. దాని ప్రతిఫలంగా వీరు రాజుకు యుద్ధాలలో సహకరించేవారు. సామాజిక వర్గంలో వ్యాపారులు – చేతి పనివారు మొదటి వరసలో వుండేవారు. వీరుకాకుండా ఇక్కడ ఎక్కువ మంది వ్యవసాయదార్లు ఉండేవారు. సామాజిక శ్రేణుల్లో చిట్టచివరి వర్గం బానిసలు.

### చైనా ప్రధాన గోడ



చైనా ప్రధాన గోడ

చైనా సామ్రాజ్యం అనేక చిన్న సంస్థానాలను కలగివుండేది ఈ చిన్న చిన్న సంస్థానలను ఐక్యం చేసి ఏడు పెద్ద సంస్థానాలుగా స్థాపించబడింది. ఈ విధంగా స్థాపించబడిన ప్రతి రాష్ట్రం తన రక్షణ కొరుకు సరిహద్దు యుద్దాలకు స్వతంత్రమైన గోడలు కట్టుకొంది. ఉత్తర చైనాలోని రాష్ట్రాలు తమ సరిహద్దు గోడలను ఒకటిగా చేయాలని క్విన్ షిహాయాంగ్‌టి అను చక్రవర్తి ఆదేశించాడు ఉత్తర భాగం నుండి ఆక్రమణ చేస్తున్న దోపిడిదారుల దౌర్జన్యాలను అణచి చేయడానికి ఉత్తరంలోని గోడలను ఒకటిగా కలపడమైంది. ప్రధాన గోడను సా.శ.పూ.7 వ శతాబ్దంలో కట్టడం ప్రారంభించబడింది. ఈ గోడను సా.శ. 16వ శతాబ్ధం వరకు కట్టబడింది ప్రధాన గోడ శిథిలమైన భాగాలను మరోకసారి మరమ్మత్తు చేయబడింది. గోడ పూర్తయ్యాక 5000 కి.మీ. కంటేపొడవుగా ఉంది. ఇది ప్రపంచ అద్భుతాలలో ఒకటిగా నిలిచింది.

షాంగ్ రాజులు ఎక్కువ సమయాన్ని యుద్ధాలకోసం ఆక్రమణల కోసం గడిపారు. ఈ విధంగా సైన్యం ప్రాముఖ్యత కలిగి ఉండేది. సమాజంలో సైనికునికి ఉన్నత స్థానం ఉండేది. సైనికులు కంచు శిరస్త్రాణం మరియు శరీరానికి ఇనుప కవచాన్ని ధరించేవారు. వీరు ఉపయోగించిన కంచు పిడి బాకులు, గొడ్డళ్ళు, విల్లంబులు, ఇనుప మొన తేలిన బాణాలు దొరికాయి. షాంగ్ ప్రజలు వ్యవసాయాన్ని చేసేవారు. చైనా వారు మంచి వ్యవస్థితమైన నీటి పారుదల పద్ధతిని కలిగి ఉండే వారు. వీరు విస్తృతంగా వరిని పండించేవారు.

NOT TO BE PUBLISHED

**పింగాణి**

పింగాణి చైనా దేశంలో ఉద్భవించింది అను సాదారణ నమ్మకం ఉంది. అర్ధ పింగాణి వస్తువులను సుమారు సా.శ.పూ. 1600 సంవత్సరాలనుండి ఉపయోగిస్తూ వచ్చారు. పూర్వ చైనా హ్యాన్ వంశం పాలనా కాలానికి (సా.శ.పూ. 2వ శతాబ్ధం) మెరిసే పింగాణి అభివృద్ధి చెందింది. ఈ కాలంలో అదొక గొప్ప కళయై అభివృద్ధి చెందింది. ప్రాచీన చైనీయులు చనిపోయిన వారితో పాటు పింగాణి పాత్రలను, ప్రాణులు, వారి జీవించిన కాలంలో తమకు ప్రియమైన వస్తువులను పూడ్చేవారు.

చైనావారు పలుచని నూలు వస్త్రాలను ధరించేవారు. షాంగ్ ప్రజలు పట్టును ఉపయోగించే వారు. పట్టు పురుగలు పెంచుచుండేవారు. పట్టు ఉత్పత్తి ప్రధాన పరిశ్రమగా ఉండేది. చైనా దేశస్తులు అత్యుత్తమమైన మట్టి పాత్రలు తయారు చేసేవారు. పింగాణితో వివిధ వస్తువులను తయారు చేయడాన్ని నేర్చుకున్నారు. చైనా దేశస్తులు వారి పూర్వీకులను పూజించే అభ్యాసం వీరిలో ప్రధానంగా ఉండేది. మరిణించిన మానవుడు  ఆత్మయై పరివర్తనమగుట మరియు ఆ ఆత్మకు ప్రత్యేక మైన శక్తులు గలవిగా నమ్మకం వుండేది. చనిపోయిన మానవును దేహాన్ని శవసంస్కారం చేసి దానితో పాటు చెక్క వస్తువులు మట్టికుండలు, కంచు పాత్రలు మొదలగు వస్తువులు సమాధిలో ఉంచేవారు. చైనా వారి లిపి చిత్ర లిపితో ప్రారంభమై తర్వాత వైచారిక సందేశాన్ని ఇచ్చే లిపిగా పరివర్తన చెందింది. పట్టు, వెదురు చెక్కలపై లిపిని రాసేవారు. పింగాణి మరియు చైనాదేశం మహాకుడ్యం ఈ సంస్కృతి విశిష్టమైన సేవ.

## గ్రీకు నాగరికత

గ్రీకులు ఉత్తరం నుండి ఏజియన్ సముద్ర ప్రదేశానికి వచ్చారు. ఈ గొర్రెలు కాసే ఆటవిక తెగ ప్రజలు తమ మూల ప్రదేశాన్ని వదిలి గడ్డి భూములు ప్రదేశాల్ని వెతుకుతూ వచ్చారు. ఈ విధంగా వచ్చిన ప్రతి సమూహానికి తమదైన పేరుండేది. అది ఏమనగా అకియన్లు, అయోనియన్లు మరియు డోరియన్లు. తమను వారు హెలెనీస్ లేదా గ్రీకులు పిలుచుకునేవారు. గ్రీకులు మూల ఆటవిక సముదాయానికి చెందినటువంటి వారు. అనేక ఆటవిక జాతులకు రాజు ఉండేవారు. వీరి వృత్తి వ్యవసాయం మరియు పశు సంపాదనలో నిమగ్నమై ఉండేవారు. ఇవే కాకుండా కుండలు, ఖడ్గాలు మరియు ఆభరణాలు తయారు చేసే వాటిలో కూడా నైపుణ్యాన్ని పొంది ఉండేవారు. వ్యాపారం వస్తు వినిమయంగా జరిగేది. యుద్ధాలు, సాహసాలు మరియు ఆక్రమణలే వీరి జీవిత సంతోషాలు. గ్రీకులు తమ దేవతలు ఒలంబస్ అనే కొండపై నివాసం ఉండేవారని నమ్మేవారు. ఆరోగ్యకరమైన పంటలు మరియు ఇంకా ఇతర కార్యాలను విజయవంతంగా చేయడానికి ప్రార్థించేవారు. గ్రీక్‌లలో పురోహితులు ఉండేవారు కాదు. రాజే తన సమస్త ప్రజల కోసం ప్రార్థించేవాడు.

NOT TO BE REPUBLISHED © KTBS

### అలెగ్జాండర్

ఇతను (అలెగ్జాండర్) గ్రీస్ దేశంలోగల మాసిడోనియా రాజ్యానికి రాజు. తన అత్యల్ప జీవిత కాలం లో ప్రపంచాన్ని జయించాలని బయలు దేరాడు. అతడు విశాల సామాజ్యాన్ని స్థాపించడంలో సఫలుడయ్యాడు. అతడు పర్షియన్ సామ్రాజ్యాన్ని ఓడించి భారత దేశం మీద దండయాత్ర కొన సాగించడానికి వచ్చాడు. గ్రీకులలోని ప్రసిద్ధ శాస్త్రవేత్తలలో ఒకరైన అరిస్టాటిల్ అతని గురువు. భారతదేశ సరిహద్దులో పోరాడి వెనుదిరుగుతూ బ్యాబిలోనియాలోసా.శ.పూ. 323లో అలెగ్జాండర్ మరణించాడు.

గ్రీస్‌లో బానిస వ్యవస్థ వ్యాపించి వుండేది. ఇది గ్రీక్‌లకు చాలా విరామ సమయాన్ని కల్పించి వివిధ కళలలో మరియు వైభోగములతో నిమగ్నలయ్యేందుకు కారణమైనది. వీరి ఒలంపిక్ ఆట నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే ప్రసిద్ధమైన ఆట. ఇక్కడ వివిధ కళలకు అవకాశాన్ని కల్పించారు.

**రోమన్ నాగరికత :**

ప్రస్తుతం ఇటలీ దేశంలో మనం ప్రాచీన రోమన్ నాగరికత గుర్తులను చూడవచ్చు. ఉత్తర ఆఫ్రిక, స్పెయిన్ మరియు ఫ్రాన్స్‌వారు, ఇటలీ మూల నివాసులు సుమారు 4000 సంవత్సరాలకు వెనుక ప్రజలు ఇక్కడికి వలస వచ్చారు. కొంతకాలం తరువాత గ్రీకులు మరియు యిత్రుస్కానరు వచ్చి ఇక్కడ నివసించుచుండిరి. ఇటలి ప్రజలు వీరి వంశీయులు. ఇటలీవారు గ్రీకులనుండి అక్షరాలు, దార్మిక సమ్మకం మరియు కళను నేర్చుకున్నారు.

రోమ్ దేశం రాజు పరిపాలనకు లోబడి ఉండేది. రోమన్లకు 'అసెంబ్లీ' మరియు సెనేట్ అనే రెండు రాజకీయ జాతీయ సలహా సంస్థలుండేవి. అసెంబ్లీ అంతా మధ్య వయస్సు పురుషలను కలిగి ఉండేవి. సెనెట్ ప్రధాన సభగా ఉండేది. అది చాలా ప్రభావం కలిగిన సభ. అసెంబ్లి మరియు రాజు ప్రతిపాదనలను తిరస్కరించే హక్కు కూడా సెనెట్‌కు ఉండేది.సా.శ.పూ. 6 వ శతాబ్దంలో రాచరికాన్ని తొలగించి, గణతంత్రరాజ్యం స్థాపించబడింది.సా.శ.పూ. 3 వ శతాబ్దం నాటికి సమగ్ర ఇటలీ పరిపాలన గణతంత్ర రాజ్యాల చేతికి వచ్చింది. రోమన్ గణతంత్ర రాజ్య భాగంలోని సెనెట్ మరియు అసెంబ్లీ నలహా సంస్థలుగా కొనసాగాయి. ఆ సంస్థల సభ్యులే యుద్ధాలలో సైన్యాన్ని నడిపించారు. వారు చట్టాలను నియంత్రించి న్యాయాన్ని ప్రతిపాదించారు.

రోమన్ సమాజంలో పెట్రిషియన్లు మరియు ప్లేబియన్లు అను రెండు వర్గాలుండేవి. పేట్రియన్లు సమాజంలో గొప్పవారు. వీరు ఉన్నత వర్గం వారు మరియు భూ యజమానులు. వారు సెనేట్‌ను నియంత్రించేవారు. ప్లైబియనులు సామాన్య ప్రజలు వారు సాధారణ కార్మికులు. సన్నకారు రైతులు, చేతివృత్తుల వారు, చిన్న వ్యాపారులు మరియు సైనికులు. వారి హక్కులు

© KTBS NOT TO BE REPUBLISHED

పరిమితంగా ఉండేవి. వారు పన్నులు వసూలు చేయడనికి, శిక్ష అనుభవించేందుకు కేటాయించే దారులుగా ఉండేవారు. కౌన్సిల్ మరియు సెనేట్ ప్లెబియన్లు తీసుకున్న నిర్ణయాలను ట్రిబ్యూన్‌కు తిరస్కరించే అధికారం ఉండేది.సా.శ.పూ. 5 వ శతాబ్దంలో వ్యవస్థకు వ్యతిరేకంగా ప్లెబియన్లు తిరుగుబాటు చేశారు. దానివలన పెట్రిషియన్లు వారికి కొన్ని సడలింపులు ఇచ్చారు. ఆవిధంగా ప్రెబియన్లు ట్రిబ్యూన్ సభ్యులను ఎన్నుకొను హక్కు పొందారు. ఈ సందర్భంలో 'రోమన్ లా' (Roman Law) అను చట్టాల వలన చట్ట (శాసన) బద్ధపాలనను తెచ్చారు. దాని వలన ప్రజల హక్కులు పరిచయం చేయడమేగాక వాటి ఉల్లంఘనను వ్యతిరేకించడం నేర్పుకున్నారు.

కొత్తప్రదేశాల విస్తరణా అభిలాష రోమన్‌లను కొత్త ఘర్షణ లకు దారి తీసింది. ఈ విధంగా వీరు ఉత్తర ఆఫ్రికా తీర ప్రాంతాలలో గల కార్తేజ్ అనే నగరంలో యుద్ధం చేశారు. సిసిలి అనునది ఒక సారవంతమైన ప్రదేశం. దీనిని ఆక్రమించుకునేందుకు వీరు 118 సంవత్సరాల కాలం పోరాడారు. దీనినే ' ప్యూనిక్ యుద్ధాల'ని పిలిచారు. ఈ యుద్ధంలో అంతిమంగా కార్థేజియనులు పరాజయం పొందారు.సా.శ.పూ. 1 వ శతాబ్దం ప్రారంభంలో రోమనులు గ్రీక్, ఆసియా, ఈజిప్టు భూ భాగాలను పొంది ఉండేవారు. ఆక్రమణాలు మరియు విజయాల కారణంగా రోమ్ నిండా సంపద కలిగిన ధనవంత దేశంగా పేరు పొందింది. అదేవిధంగా బంగారం మరియ బానిసలను కలిగి ఉండేది. రోమ్ పెట్రిషియనులు మరియు ప్లెబియన్లే కాక వారితో పాటు చాలామంది బానిసలను కలిగి ఉండేది. బానిసులకు నాగరిక హక్కులు ఉండేది కాదు. వీరు వారి వారి యజమానుల ప్రైవేట్ ఆస్తిగా ఉండేవారు. బానిసులను అమ్మకానికి పెట్టేవారు. కొన్ని నిబందనలకు లోనయ్యి ఒక్కోసారి వారు స్వాతంత్ర్యాన్ని కూడా పొందేవారు. అంతస్తుల మదం లో మునిగియున్న రోమన్‌లు బానిసలను గ్ల్యాడియేటర్లగా ఉపయోగించేవారు. గ్లాడియేటర్ల కుస్తి పోటీలను థియేటర్ నుండి చూచి ఆనందించేవారు. చాలామంది బానిసలు మరియు ఖైదీలు ఈ ఆటలలో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు.

NOT TO BE REPUBLISHED © KTBS



వృత్తాకారపు బృహత రంగ మందిరం

## గ్లాడియేటర్

ప్రాచీన రోమ్ కుస్తీ ఆటగాళ్ళను 'గ్లాడియేటర్' అని పిలిచేవారు. వీరిలో శిక్షణ పొందిన మరియు పూర్వ సిద్ధత లేనివారు కూడా ఉండేవారు. నాగరిక ప్రేక్షకుల వినోదంకోసం కుస్తీపోటీలను ఏర్పాటు చెసేవారు. మనిషి–మనిషిమధ్య మనిషి–మృగాల మధ్య జరిగే ఈ పోటీలలో కొన్ని సందర్భాలలో ఆటగాడి దారుణ మరణంతో అంత్యమయ్యేవి. గ్లాడియేటర్ పోటిలు జరుగుతున్న స్థలాలను 'ఎంపిథియేటర్' మరియు 'కలోస్సియం' అని పిలిచేవారు. పౌరసత్వ హక్కును కోల్పోయిన దోషులు, బానిసలు, యుద్ధఖైదీలను గ్లాడియేటర్లుగా నియమించు కొనేవారు. గ్లాడియేటర్లు ఒక్కోసారి పేరు, దనాన్ని సంపాదించి, తమ స్వాతంత్ర్యాన్ని పొందేవారు. ఇటీవల గ్లాడియ్ అను పేరుగల ఆంగ్ల సినిమా ప్రపంచ ప్రసిద్ధి చెందినది.

కొంత కాలానికి రోమన్ సామ్రాజ్యం అవ్యవస్థకు లోనయ్యింది. తిరుగు బాటు, దురాక్రమణాలు, అల్లకల్లోలాలు ఈ సందర్భంలో నడిచాయి. లంచగొండితనం, ఎన్ని కలలో సర్వసాధారణమయ్యింది. ఇలాంటి సందర్భంలో స్పార్టకస్ నాయకత్వంలో సుమారు 60,000 పేద ప్రజలు, బాధితులైన బానిసలు తిరుగు బడ్డారు. ఒక సంవత్సర కాలం పోరాడిన వీరిని అమానుషంగా అంతమొందించారు. సుమారు 60,000 ప్రజలను ఈ సందర్భంలో శిలువకు ఎక్కించారు.

నిరంతర యుద్ధాలవల్ల సేనాధిపతులు సెనేట్ అధికారాన్ని తగ్గించారు. వేలాది సేనాధికారులలో పాంపె మరియు జూలియస్ సీజర్ ముఖ్యమైనవారు. వీరిద్దురు పరస్పరం పైపోటివల్ల పోరాడారు. చివరకు సీజర్, పాంపె విరుద్ధం విజయాన్ని సంపాధించి సర్వాధికారికావాలని ప్రయత్నించారు. పరిణామంగా, నిరంకుశంగా విరోధైన మరియు సీసర స్నేహితుడైన బ్రూటస్ మరియు అతని స్నేహితులు సెనెట్ ఆవరణంలో సీసర్‌ను చంపించారు. తరువాత రాజ్యం అధికారం సీసర్‌న అల్లుడైన ఆక్వేవియస్‌ల హస్తాంతరం చేశారు. సీసర్ మరణం తరువాత వీరు చంపిన మోసం చేసిన వారిని చంపి పగ తీర్చుకున్నారు. ఆక్టేవియస్సన ద్వారా గణతంత్రం పతనమయ్యేను ఇతడు 'ఆగస్టస్' అనే పేరుతో పరిపాలించెను. తనను 'ప్రిన్సెఫ్' అను పిలుచు కున్నాడు. 'ప్రిన్సెస్' అంటే రాజ్యం యొక్క మొదటి నాగరిక అని అర్థం ఇతడు అనేక నియమాలను తెచ్చి 44 సంవత్సరాలకాలం పరిపాలనను నడిపించాడు తరువాత వచ్చిన చాలామంది నిరంకుశ రాజులు అయినారు. సెనెట్ తన అధికారాలు అన్నింటిని పోగొట్టు కొనెను. రాజే సర్వ అధికారాన్ని పొంది సర్వాధికారి అయినాడు. అప్పటినుండి రోమనల పతనాన్ని చూస్తున్నాము.

ప్రతి యొక్క సంస్కృతి తన భాషా అభివృద్ధికి కారణం అవుతుంది. రోమన్ పరిపాలన లాటిన్ భాష మరియు సాహిత్య అభివృద్ధికి కారణమైనది. రోమ్ విశిష్ట కట్టడాలుకూ కారణం

NOT TO BE REPUBLISHED @KTBS

అయినది. ప్యాంథియోన్ ఒక దేవాలయం అయితే అక్కడ కనిపించే కలోసియయ్ ఒక రంగమందిరం అయింది. రోమన్‌లో కనిపించే మూర్తి శిల్పాలు గ్రీకుల నుండి ప్రేరేపించబడి, ప్రాణంతో కూడినవి. యేసుక్రైస్తులు బోధించిన క్రైస్తవ మతం నుండి రోమ్ జనప్రియంను పొందింది.

మీకిది తెలిసుండనీ : మధ్యకాలంలో యూరోప్ దేశాలు భారత దేశానికి కొత్త జల మార్గాలను కనుగొను ప్రయత్నంలో కొత్త భూఖండాలను కనుగొన్నారు. ఇలా కనుగొన్న అమెరికా, ఆస్ట్రేలియాలను భారతదేశం అని బావించి అక్కడి ప్రజలను ఇం డియన్‌లని పిలిచారు. ఈ కారణంగా అమెరికా మూలనివాసులు, ఆస్ట్రేలియా మూల నివాసులు ఇండియన్‌లు అని పిలిపించుకున్నారు. ఆ తర్వాత చరిత్రలో పరిచయమైన దేశాలకు పాత ప్రపంచం, కొత్తగా కనుగొన్న భూఖండాలను కొత్త ప్రపంచం అని పిలిచారు.

**అమెరిక నాగరికతలు :**

మాయ, ఆస్టెక్ మరియు ఇంకా–ఇవి అమెరికా ఖండంలోని ప్రాచీన కొలం బియానాగారికతలు.ఇవిఅమెరికాలోనిఇండియన్ మూల నివాసుల సంస్కృతిని సూచిస్తాయి అని పిలువబడ్డాయి. అమెరికాలో కనిపించే ప్రాచీన కొలంబియా నాగరికతలు, పాత ప్రపంచం నాగరికతలైన ఈజిప్ట్, మెసొపోటోమియ మరియు చైనా నాగరికతలవలె విశిష్ట మైనవి. ఈ కొత్త ప్రపంచం నాగరికతలలో సంస్థానాలు, సామ్రాజ్యాలు, అద్భుతమైన గుర్తులు, నగరాలు, కళ, లోహ తంత్రజ్ఞానం మరియు లిపిలను చూస్తున్నాం.

**మాయ నాగరికత:**

మెక్సికోలో యుకటన్ ప్రదేశంలోని అమెరికా ఇండియన్ మూల నివాసులను మాయ ప్రజలు అని అంటారు. సామాన్యంగా వారి భాషను ఇప్పుడు యుకటెక్ అని పిలుస్తారు. శారీరకం గా మాయ ప్రజలు పొట్టిగా ఉండి, నలుపురంగు, నిక్కబోడచిన వెంట్రుకలను కలిగి ఉంటారు. ఎక్కువ మంది గుండ్రని తలను కలిగి ఉంటారు. ప్రాచీన అమెరికా – ఇండియన్ల నగరాలలోని మిక్కిలి అభివృద్ధి చెందిన వారే మాయ ప్రజలు. రాతితో కట్టిన నగరాల అవశేషాలు మెక్సికోలోని యుకటన్, గాటెమాలా మరియు హోండరసాలలో దొరికాయి. ఇక్కడ నాగరికత సుమారు 1700 సంవత్సరాల వెనుక అభివృద్ధి చెందింది. వీరి మొట్టమొదటి నగరాలు సా.శ. 320 కాలానికి నిర్మాణం అయ్యాయి. సా.శ. 1527 నుండి సా.శ. 1546 వరకు కోర్టేస్ నాయకత్వంలో జరిగిన స్పెయిన్ స్పెయిన్ దురాక్రమణంతో మాయ సంస్కృతి పతనాన్ని చూసింది. అణచివేత మధ్య బ్రతికి, మిగిలిన మాయ ఇండియన్‌లు యుకటన్ ఉత్తర వలయం, గ్వాటమాలాలో ఇప్పటికి ఉన్నారు.

**ఆస్టెక్**

మెక్సికోలోని టెక్స్‌కోకో (Texcoco) అనునది ఒక సరోవరం. ఆ సరోవర ద్వీపం ఒకదానిపై ఆస్టెక్‌లు తను నగరాన్ని కట్టుకున్నారు. వీరి కుల పెద్దలలో ఒకరైనా టినొజ్ పేరు నేపత్యంతో ఆస్టెకోలన్లు టనోచర్ (నీటి నుండి ఉద్భవించు రాయి) అని పిలుస్తారు. వీరి

@KTBS NOT TO BE REPUBLISHED

నగరాన్ని మెక్సిక (Mexica) అని పిలిచారు. అక్కడి ప్రజలను అదేపేరుతో గుర్తిస్తారు. వీరి భాష, నహూవా. ఇప్పటికి మెక్సికోలో నహూవా భాషను మాట్లాడుతారు.

పెరూలోని ఇంకాలను తప్ప కొత్త ప్రపంచంలో ఆస్టెక్‌ల అంతటి పెద్ద సామ్రాజ్యాన్ని ఇతరులెవ్వరూ పొంది ఉండలేదు. ఒకే శతాబ్దంలో సామ్రాజ్యం ఒక దానిని నిర్మించి పాలించిన ఒకదేశ దిమ్మరి సంతతి అద్భుత చరిత్ర ఇది. అంతే త్వరగా అది పతనమయ్యింది. వారి ఈ శరవేగం పతనానికి కథవారి మౌఖిక వారసత్వం త్రవ్వా కాలలో వ్యక్తమయ్యాయి. మౌఖిక వారసత్వంను స్పానిష్ చరిత్రకారులు మరియు సమాజ శాస్త్రవేత్తలు అనువాదం చేశారు. వీటిని ఇండియన్ కొడైసన్ అని పిలిచారు.

స్పానిష్‌సైన్యం మెక్సికో లోయలకు 1519 లో ప్రవేశించినపుడు సరోవరం నందు ఒక ద్వీపం సుందరమైన నగరం వారి కంట పడింది. ఆ నగరమే ఆస్టెక్‌ల రాజధాని అయిన టనోటిట్‌లాను నగరం. అధికార గర్వంతో సంపదతో కూడి ఈ సుందర నగరం అభివృద్ధి చెందింది. స్పానిష్‌వారు ఈ నగరానికి కాలు పెట్టినవుడు వారికి మూడు దారులు కనిపించాయి. ఒకటవది రాజ మందిరంకు పోవుమార్గం, రెండవది అలంకృత దేవాలయానికి పోవుమార్గం, మూడదది పిరమిడ్లుకు పోవుమార్గం. ఇవన్నియు స్పానిష్క ఆక్రమణలకు గురి అయ్యాయి.

**ఇంకా**

15 మరియు 16వ శతాబ్దంలో అభివృద్ధి చెందిన ఇంకా సామ్రాజ్యం యొక్క వ్యాప్తి పేరూ, ఈక్వేడార్, చిలి, అర్జెంటైనా భాగాల వరకు వ్యాపించింది.

ఇంకా ప్రతిభను వారి కళాశక్తికంటే వారి సంఘటనా సామర్థ్యాన్ని చూచుట సాధ్యం. టటికాక సరోవరంలోని ద్వీపం ఒకదానిపై రాజభవనం, చంద్రుని దేవాలయం ఇంకాప్రజలు నిర్మించిన రెండు ప్రసిద్ధ కట్టడాలు.

మట్టికుండలు, బట్టలు, లోహం పనుల వీరు కొత్త పోకడలను అనుసరించారు. బంగారు ఆభరణాల పని ఉత్తర పేరూ భాగాలలో ఎక్కువ అభివృద్ధి చెందింది. శరీర కవచాలు, దేవాయంలోని సూర్యుని బొమ్మ, రాజభవనంలోని వివిధ బంగారు ఆభరణాలు వీరి బంగారు పని నాణ్యతకు సాక్షిగా నిలిచాయి.

ఇంకా ప్రజల ముఖ్యమైన ఆరాధ్యదైవం సూర్యదేవుడు వీరకోప అనే దేవుడు సృష్టికి కారణం అన్ని నమ్మినారు. సూర్యదేవుడు వీరకోచ మరియు ప్రజల మధ్య మద్యవర్తిగా ఉండెను అనేది వీరి నమ్మకం. ఈ కారణానికి ప్రతి ఇంకా కేంద్రాలలో ఒక సూర్య దేవాలయం ఉండేను. ప్రకృతి విస్మయాలైన చంద్రుడు, చుక్కలు, మెరుపు మరియు ఇతర భౌగోళిక అంశాలను వీరు ఆరాధించుచుండిరి.

**దయచేసి గమనించండి :** సా.శ.పూ సామాన్య శకం పూర్వం. సా.శ.పూ లోనిచో సామాన్య శకం అని తెలుసుకోవాలి)

©KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి :**

1. ఈజిప్ట్ నాగరికత కాలంనాటి రాతను ________ అంటారు.
2. ఈజిప్టు పాలించిన రాజులను ________ అని పిలుస్తారు.
3. గ్రీకులు మెసపటోమియాను ________ అని పిలిచారు.
4. అమోరైట్‌ల సుప్రసిద్ధ రాజు ________
5. ''ప్రిన్స్‌ప్'' అనగా ________
6. రోమనుల భాష ________
7. టెక్స్‌కోకో అనునది మెక్సికోలోని ఒక ________
8. ఇంకాల ఆరాధ్య దైవం ________

**II. జతపరచి రాయండి :**

| | 'ఎ' పట్టిక | 'బి' పట్టిక |
|---|---|---|
| i. | హవాంగో నది | ఎ. మెసపటోమియా |
| ii. | క్యూని ఫార్మ్ | బి. అమోరైట్ రాజు |
| iii. | క్లియోపాత్ర | సి. షాంగ్ |
| iv. | హమ్మురబి | డి. చైనా |
| v. | చైనా రాజవంశం | ఇ. ఈజిప్ట్ చివరి రాణి |

**III. సంక్షిప్తంగా జవాబులివ్వండి :**

9. ప్రాచీన కొలంబియాలోని నాగరికతలు ఏవేవి ?
10. 'మాయన్లు' ఎవరు ?
11. 'మమ్మీ'లను ఎలా సంరక్షించేవారు ?
12. పిరమిడ్‌ల గురించి రాయండి.
13. హవాంగో నది 'చైనా దుఃఖదాయిని' ఎందుకు?

**IV. కార్యాచరణాలు**

1. ఉపాధ్యాయుల సహాయంతో గ్రీక్ తత్వవేత్తల చరిత్ర తెలుసుకోండి.
2. షేక్‌స్పియర్ రాసిన జూలియస్, సీసర్ నాటకాన్ని చూడండి మరియు చదవండి.
3. నైలు నది గురించి విషయాలను సంగ్రహించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 5

# సనాతన ధర్మం

X3V2N6

**ఈ అధ్యాయంలో అభ్యసనం తరువాత మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- సనాతన ధర్మం అర్థం మరియు వ్యాప్తిని తెలుసుకొనుట
- భారతదేశ సాంస్కృతిక విశిష్టతను తెలుసుకొనుట
- వైవిధ్యతలో ఏకత్వంను పెంపొందించుట

సర్వే భవన్తు సుఖినః

సర్వే సన్తు నిరామయాః

సర్వే భద్రాణి పశ్యన్తు

మా కశ్చిత్ దుఃఖభాగ్ భవేత్

ఓం శాంతిః శాంతిః శాంతిః ||

©KTBS NOT TO BE REPUBLISHED

ఈ శ్లోకాన్ని వినే ఉంటారు. దీని అర్థమేమిటి? "అందరూ సుఖవంతులుగావుండని. అందరూ రోగాలు చింతలనుండి విముక్తులవని. అందరూ శుభాన్నే చూసేటట్లు అవ్వని. ఎవ్వరూ దుఃఖితులు కాకుండా వుండని. ప్రపంచంలోని సర్వ జీవరాశులకూ ఎల్లప్పుడూ సుఖం, శాంతి, ఇలాంటి లోకోత్తరమైన అద్భుత ఆలోచనయే సనాతన ధర్మం యొక్క జీవం. సనాతన అనగా అతి ప్రాచీన, అలాగే నిత్యనూతనం అను అర్థంగలదు. అంటే ఆలోచన / చిరంతనం, శాశ్వతం అని అర్థం. సనాతనధర్మం భారతదేశంలో పుట్టిపెరిగింది. ఇప్పుడు దానినే హిందూ ధర్మం అని భావించబడింది.

**సనాతన ధర్మపు మూలాలు :**

**1) శృతులు :**

సనాతన ధర్మానికి వేదమే ప్రధాన మూలం. వేదం శబ్దపు అర్థం 'అవగాహన' భారతదేశపు ప్రాచీన మత సాహిత్యంలో వేదాలే అత్యంత ప్రాచీన మరియు బహుముఖ్యం. ఋషులు విని తెలుసుకున్న జ్ఞానం అనే అర్థంలో లిపి సహాయం లేక గురు–శిష్య పరంపరలో మిగిలి వచ్చిన అనే అర్థంలో వేదాలను 'శృతులు' అంటారు.

ప్రాచీన కాలంలో లభ్యమైన అపారమైన వేదరాశిని మానవుని ఆయుస్సుమితిలో సంపూర్ణం గా అభ్యసనం చేయుటకు మరియు శిష్యులకు నేర్పించుటకు సాధ్యం అయ్యేదికాదు. కావున

కృష్ణద్వైపాయన అను ఋషి అపార వేదమంత్ర సమూహాన్ని విభజన (అంటే వ్యాసం) చేసి వేదవ్యాసుడని పించుకొనెను. ఇప్పుడు లభ్యంగల నాలుగు వేదాలనగా ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం మరియు అథర్వణ వేదం. ప్రతియొక్కవేదానికి నాలుగు స్కంధాలు అర్థాత్ విభాగాలు కలవు. అవి కింద నమోదు చేసిన విధంగా వున్నాయి.

1) **సంహితము :** ప్రకృతి శక్తులకు మూర్తరూపం ఇచ్చి వాటిని స్తుతించెడి భిన్న భిన్న ఛందస్సులుగల మంత్రాలు ఇవి వివిధ దేవతల స్తోత్రాలను కూడియున్నాయి.

2) **బ్రాహ్మణ :** యజ్ఞ ఆచరణ యొక్క విధి విధానాలను తెలిపెడి వేదభాగం అనేకంగా గద్యంలోగలవు.

3) **అరణ్యకం :** స్తోత్రాలు మరియు యజ్ఞాల అంతరార్థలను విశదపరిచే భాగం.

4) **ఉపనిషత్తు :** విశ్వసృష్టి, సృష్టికర్త మరియు మానవునిఉనికి గురించిన తాత్విక జిజ్ఞాస – అనేకంగా ఇవి గురు–శిష్యుడు సంవాద రూపంలో గలవు.

వేద స్కందాలలో ఉపనిషత్తులు విశేష మహత్వాన్ని పొందియున్నది. సంహిత, బ్రాహ్మణ, అరణ్యకాలు ప్రధానంగా కర్మపు వివేచనలో వుండే ఉపనిషత్తులు జ్ఞానపు వివేచనంలో ఉంటుంది. మానవుని అజ్ఞానాన్ని తొలగించుటకు సమర్థమైన అలౌకిక సత్వపు జ్ఞానాన్ని ప్రతిపాదిస్తుంది. ఉదాహరణకోసం గమనించవచ్చు :

ఓం అసతోమా సద్గమయ
తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ
ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

ఉదారమైన ఆలోచన యొక్క ఈ ప్రార్థన సందేశమనగా – 'అసత్యం నుండి శాశ్వత సత్యం పైపుకు, చీకటినుండి వెలుతురు వైపుకు, నడిపించు, మరణం నుండి అమరత్వం వైపునడిపించు' అన్ని రకాల సంకుచితలను మించిన ఒక బ్రతుకును రూపించుకొనవలె నన్న మహోన్నత ఆలోచన మరియు ఆశయం ఈ ప్రార్థనలో గలదు.

2) **స్మృతులు :**

స్మృతి అనగా జ్ఞాపకం చేసుకొన్నది అని అర్థం. వేదోత్తరపు కాలపు ఈ రచనలు వేదోపనిషత్తులను జ్ఞాపకం చేస్తుంది. వాటిని స్మృతి అంటారు. సమాజపు, మరియు అందులోని వ్యక్తుల దైనందిన లౌఖిక బ్రదుకు యొక్క విధానం – నీతులను నడవడిక –

©KTBS NOT TO BE REPUBLISHED

నియమాలను కూడా విధించెడి వీటిని ధర్మసూత్రాలని పిలుస్తారు. ముఖ్యమైన పద్దెనిమిది స్మృతులున్ననూ వాటిలో అత్యంత ప్రాచీనం, ప్రభావశాలి అయినది మనస్మృతి. ఇది సుమారు రెండు సంవత్సారల కాలాపు సనాతన ధర్మపు నియామక గ్రంథం అని పరిగణించబడిననూ / గుర్తించివచ్చు దానిని క్రమానుగత ప్రపంచ వీక్షణను ప్రదర్శనను ఇటీవల ఎవ్వరూ ఒప్పుకోరు. బదులుగా మన రాజ్యాంగమే మన సామాజిక ప్రపంచవీక్షణ / దృష్టియొక్క మననీయ గ్రంథం.

సాంప్రదాయకంగా ధర్మసూత్రాలతోపాటు వేదాంగం, పురాణం, చరిత్ర మరియు దర్శనలనూ స్మృతిలో చేర్చెడి వాడుకవుంది.

**వేదాంగం :**

వేదాల ఉచ్చారణం మరియు ప్రయోగంకోసం రూపించిన సహాయక విధ్యలు వేదాంగాలు, వేదపు శిక్షా (ఉచ్చారణ), కల్ప (యజ్ఞవిధానం), నిరుక్త (శబ్దార్థపు నిర్ణయ శాస్త్రం), జ్యోతిష్య, వ్యాకరణ మరియు ఛందస్సు ఇవి వేదాంగాలు, అన్నీ వేదాంగాలకు ఆచార్య పరంపర వారసత్వపు చరిత్రలు ఉన్నాయి.

**చరిత్ర మరియు పురాణాలు :**

రామాయణం మరియు మహాభారతం భారతదేశపు గొప్ప మహాకావ్యాలు. వీటిలో అమరివున్న అసంఖ్యాకమైన సంవాదాలు మరియు ఉపకథలలో నైతిక మరియు మత పరమైన ప్రశ్నల చర్చ కనబడుతుంది. ఈ కావ్యాలు ఇప్పటికీ విలువల మార్గదర్శిగానున్నాయి. భారతదేశపు దేశ-భాషలలో రామాయణం, మహాభారాతాలను అనేక విధానలలో పునః నిరూపించబడింది. పద్దెనిమిది పురాణాలు, అంతే సంఖ్య యొక్క ఉపపురాణాలు, దేవతల కథలు, రాజల వంశపు పూజ, ఆచరణ మరియు ఆరాధన యొక్క మార్గ సూచిలను కల్గివున్నాయి.

**దర్శనలు :**

దర్శనాలు భారతీయ తత్వశాస్త్రపు ఆధార స్తంభాలనిపించింది. ముఖ్యమైన దర్శనాలు ఆరు. న్యాయ, వైశేషిక, యోగ, సాంఖ్య, తూర్పు మీమాంసా మరియు ఉత్తర మీమాంసా. వీటిని ఆస్తిక మరియు నాస్తిక అను రెండు గుంపులు చేసే క్రమంగలదు. వేదాలను ప్రమాణమని ఒప్పుకోకపోతే

@KTBS NOT TO BE REPUBLISHED

అది నాస్తికం, జైన, బౌద్ధ మరియు చార్వాక మొదలగునవి అవైదిక నాస్తిక దర్శనాలు మిగిలినవి వేదాలను ప్రమాణంగా ఒప్పుకొనెడి ఆస్తిక దర్శనాలు.

**విగ్రహారాధన :**

వేదాలలో బ్రహ్మను సగుణ మరియు నిర్గుణం అని జంటగా గణించబడింది. నామం (పేరు), రూప (ఆకృతి) వీటిని కల్గియుండుట సగుణ. వాటిని మీరినవి నిర్గుణం. పేరు మరియు ఆకృతులను మోస్తున్న దేవతల ఆరాధన వేదాలలో కనబడుతుంది. వేదాలను ఒప్పుకొని ఆస్తిక శాఖగా అభివృద్ధి చెందివచ్చిన ఆగమ సాహిత్యం దేవుని విగ్రహారాధనకు ఎక్కువ అవకాశం కల్పించింది. వైష్ణవ, శైవ మరియు శాక్త ఇవి మూడు ప్రముఖ ఆగమ శాఖలు.

ఇంత విశాలమైన వైవిధ్యపూర్ణమైన ఆధారలతో రూపితమైన సనాతన ధర్మం తాత్వికంగా అనేకాన్ని ఒప్పుకుంటుంది. వైవిధ్యతను పురస్కరిస్తుంది మరియు ఆసమ్మతికి అవకాశం కల్పిస్తుంది. ''ఆ నో భద్రాః క్రతవో యస్తు విశ్వతః'' అను వేదమంత్రం సూచించునట్లుగా ''ప్రపంచలోని అన్ని చోట్ల నుండి మంచి విషయాలు మనవైపుకు ప్రవహించిరాని'' అనుటనే సనాతన ధర్మపు ఆశయం.

స్వామి వివేకానందుడు చికాగోలోని సర్వమత సమ్మేళనం యొక్క చివరిరోజు ఇచ్చిన ఉపన్యాసంలో (27-9-1893) చెప్పిన కింది మాటలు సర్వమతాలకు సదా ఆదర్శప్రాయంగా ఉన్నాయి. ''సంఘర్షం కాదు సౌహార్దం; వినాశం కాదు స్వీకరం; శత్రుత్వం కాదు, సామరస్యం మరియు శాంతి''.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**I. కింది వాక్యాలను సరైన పదాలతో పూరించండి.**

1. వేద శబ్దపు అర్థం ________.
2. ఉపనిషత్తు చాలామట్టుకు ________ రూపంలో ఉంది.
3. వేదాల ఉచ్ఛారణ మరియు ప్రయోగం కొరకు రూపించబడిన సహాయ విద్యలు ________ .
4. భారతదేశ గొప్ప ప్రధాన కావ్యాలు ________ మరియు ________ .
5. భారతీయ తత్వశాస్త్రపు ఆధార స్తంభాలు ________ .

**II. కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలివ్వండి.**

6. ప్రముఖ వేదాలు ఏవి?

7. వేదాల నాలుగు స్కందాలను పేర్కొనండి.

8. స్మృతి అనగా నేమి? వాటిని ధర్మ సూత్రాలని ఎందుకు పిలుస్తారు?

9. ప్రముఖ దర్శనాలు ఏవి?

10. ప్రధానంగా ఎన్ని ఆగమశాఖలు ఉన్నాయి? అవి ఏవి?

11. సనాతన ధర్మపు సందేశమేమిటి?

**III. కార్యాచరణాలు**

1. వేదమంత్రాల సస్వర పఠణాన్ని వినండి. వేదాలను ఏ భాషలో రచించారు అనే వివరాలు సేకరించండి.

2. ఉపనిషత్తులలో వచ్చిన బోధనలు / సందేశాలను సేకరించండి.

3. కనీసం ఐదు శాంతి మంత్రాలను, వాటి అర్థాలను ఉపాధ్యాయుల సహాయంతో సేకరించండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

* * * * *

అధ్యాయం – 6

# జైన మరియు బౌద్ధ మతాలు

S5K5B6

**ఈ అధ్యాయంలో అభ్యసనం తరువాత మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- జైన, బౌద్ధ మతాల పుట్టుక నేపథ్యం.
- జైన బౌద్ధ మతాల తత్త్వాలు.
- జైన బౌద్ధ మతాల అభివృద్ధి.

**నేపథ్యం :**

మనదేశం వివిధ సంస్కృతి మరియు మతాలకు పుట్టినిల్లు. ఇక్కడేపుట్టి పెరిగిన మతాలు వివిధ రకాల జీవన విధానాలు ఉద్భవించాయి. భారతదేశ ప్రత్యేకత సాంస్కృతిక వైవిధ్యతలు సా.శ.పూ. 6వ శతాబ్ధంలో గంగానది మైదానంలో రెండు క్రొత్త మతాలు పుట్టుకొచ్చాయి. అవి: జైన మరియు బౌద్ధమతాలు. శాంతి అహింస, సమానం మొదలగు మానవతా విలువలను ఈ మతాలు ప్రతిపాదించాయి' ఈ మతాల పుట్టుకకు ఆ కాలంనాటి సామాజిక, రాజకీయ మరియు ధార్మిక ఆచరణ మొదళగు కారణాలు ముఖ్యమైనవి. చరిత్రలో కారణాలు లేకుండా ఏ కొత్త అభివృద్ధి కాదు. అన్ని రకాల దృగ్విషయాల వెనుకు కూడా బలమైన కారణాలుంటాయి.

జైన మరియు బౌద్ధ మతాల పుట్టుక నేపథ్యాన్ని ముడిపడిన సామాజిక శ్రేణీకరణలలో చూడవచ్చు, వర్ణాశ్రమం శూద్ర సముదాయాల బ్రతుకును అసాధ్యంచేశాయి. శూద్రులు రైతులు, గృహస్థులు మరియు చే తివృత్తుల వారిగా మిగిలి పోయారు, స్త్రీలు మరియు శూధ్రులు అశుద్ధుగా పరిగణించబడ్డారు. అదే విధంగా వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థ మార్పులు చూసింది. నూతన నగరాలు అభివృద్ధి చెందాయి. నగరాలు ఆభివృద్ధి చెందేకొద్దీ వ్యాపారాలు ప్రాముఖ్యత పొందారు గంగానది మైదానంలో జానపదాలు, మహాజనపదాలు, రాచరిత ప్రభుత్వాలుగా రూపుగొన్నాయి. ఈ నేపథ్యం జైన మరియు బౌద్ధ మతాలు ఎందుకు ఆ ప్రజాదరణ పొందాయో అనేది తెలుస్తున్నది. ఎందుకనగా చేతివృత్తులవారు, వ్యాపారులు, క్రొత్తగా రూపుగొన్న రాజవంశాలు అందరూ క్రొత్తగా పుట్టకొచ్చిన జైన మరియు బౌద్ధ మతాలకు కావలసిన బలాన్నినింపారు. రెండు మతాలు మానవ సమస్యలకు ఆశమే మూలకారణమని ప్రకటించాయి. సంపద సేకరణ, విలాసవంతమైన జీవన శైలిని తిరస్కరించి సరళ, శుద్ధ సాంసారిక జీవనాన్ని సమర్థించాయి. సంస్కృతం వదిలిపెట్టి పాళి మరియు ప్రాకృత భాషలలో తత్త్వాలను బోధించారు. జైన అనికూడా పిలువబడ్డాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

## జైన మతం

అత్యంత పురాతన మతాలలో జైన మతం ఒకటి. సాంప్రదాయబద్ధంగా జైనులలో 24 మంది తీర్థంకరులున్నారనే నమ్మకం ఉంది. వృషభనాథుడు మొట్టమొదటి తీర్థంకరుడు. పార్శ్వనాథుడు 23 తీర్థంకరుడు. పార్శ్వనాథుడు సా.శ.పూ. 8 వ శతాబ్ధంలో రాజైన అశ్వసేనుని పుత్రుడిగా జన్మించాడు. ఇతడు సర్వసుఖాలనుత్యజించి సన్యాసి అయ్యాడు. ఇతడు సుఖమయ జీవితానికి నాలుగు తత్వాలను సూచించాడు.

**పార్శ్వనాథుడు బోధించిన నాలుగు తత్వాలు :**

1. అహింస
2. సత్యం
3. ఆస్తేయ (దొంగతనం చేయరాదు)
4. అపరిగ్రహ (ఆస్థి కలిగి ఉండరాదు)

5వ తత్త్వమైన బ్రహ్మచర్యాన్ని వర్ధమానుడు బోధించాడు. ఇతనే 24వ తీర్థంకరుడు.



వర్ధమాన మహావీరుడు

**వర్ధమాన మహావీరుడు (సా.శ.పూ 599–527)**

వర్ధమానుడు గణతంత్రరాజ్యాలలో ఒకటైన వైశాలి రాజ్యంలోని కుండల గ్రామం లో జన్మించాడు. ఇతని తండ్రి సిద్ధార్థుడు. జ్ఞాత్రిక అను ఆటవిక రాజు. తల్లి త్రిశలాదేవి. ప్రబల గణతంత్రరాజ్యమైన లిచ్ఛవి సామ్రాజ్య యువరాణి.

ఇతడు తన 30వ ఏట సత్యాన్వేషణకు పూనుకొని ఇంటిని, సంసారాన్ని త్యజించాడు. అనంతరం 12 సంవత్సరాలు సత్యాన్వేషణకు అన్వేషిస్తూ తపస్సు చేశాడు. ఇతడు ఉపవాసం చేసి స్వతః తనదేహాన్ని హింసించుకున్నాడు. తన 42వ ఏట కైవల్య జ్ఞానాన్ని పొందాడు. కైవల్య జ్ఞానం అనగా అంటే ''జ్ఞానోదయం'' అనిఅర్థం. ఇతడు ఇంద్రియాలు నిగ్రహించుకొని సుఖదుఃఖాలపై నియంత్రణను సాధించుకున్నాడు. ఈ సాధనతో మహావీరుడని పిలిపించుకొని 'జిను' డయ్యాడు. జినుడనగా నిగ్రహించినవాడు, జయించినవాడని అర్థం. అందువల్ల ఇతని అనుచరులను జైనులని పిలుస్తారు.

©KTBS NOT TO BE REPUBLISHED

మహావీరుడు మిగిలిన 30 సంవత్సరాల జీవితాన్ని గంగా మరియు యమునా నది ప్రదేశాలలోని ప్రజలకు తన జ్ఞానాన్ని బోధిస్తూ ప్రయాణించాడు. తన 72వ ఏట బిహార్‌లోని పావాపురిలో నిర్యాణం చెందాడు.

మహావీరుడు 5 ప్రతిజ్ఞలను మరియు 3 ప్రవర్తనా నియమాలను బోధించాడు. వీటిని ''పంచ ప్రతిజ్ఞలు'' మరియు ''త్రిరత్నాలు'' అని అంటారు.

**పంచ ప్రతిజ్ఞలు :** 1. అహింస 2. సత్యం 3. ఆస్తేయం 4. ఉదాసీనత 5. బ్రహ్మచర్యం

**త్రిరత్నాలు :** 1. సమ్యక్ జ్ఞానం 2. సమ్యక్ దర్శనం 3. సమ్యక్ చరిత్ర

జైన మతం పూర్తిగా దేవుడు వున్నాడని నిరాకరించదు. అయితే నాస్తిక వాదాన్ని ఒప్పుకుంటుంది. ప్రపంచంలో భూత భవిష్యత్ కాలాల విషయాల్లో దేవుని పాత్రను నిరాకరిస్తుంది – ఇక్కడ జినులకన్నా దేవున్ని కింది స్థానంలో ఉంచడమైంది.

ఈ చరాచర వస్తువులన్నిటిలో ఆత్మ (జీవం) కలదు అని వీరి నమ్మకం. ఆత్మ (జీవ) శుద్ధివల్ల మాత్రమే పునర్జన్మ నుండి విముక్తి మరియు నిర్యాణం సాధ్యం. ఆత్మశుద్ధి పొందడం తపస్సు, ఉపవాసం, దేహదండనం మరియు దానివల్ల జరిగే దేహనాశనంతో మాత్రమే సాధ్యం అనేది వీరి నమ్మకం. దీనిని సల్లేఖనం అంటారు. కర్మసిద్ధాంతంపై జైనుల ముఖ్యమైన ఆయామం. ఈ ధర్మం ప్రకారం ఉత్తమమైన పుణ్యకార్యలతో మాత్రమే విమోచనాన్ని పొందవచ్చు. కైవల్య జ్ఞానాన్ని పొందడానికి శారీరక బంధనం నుండి ఆత్మ విముక్తి పొందాలి.

సాంప్రదాయకంగా జైనులలో శ్వేతాంబరులు మరియు దిగంబరులు అనే రెండు ప్రముఖ సమూహాలు కన్పిస్తాయి. తెల్లని వస్త్రాలను ధరించిన జైన అనుచరులను శ్వేతాంబరులని పిలుస్తారు. వస్త్రాలను ధరించని జైన అనుచరులను, దిగంబరులని అంటారు. మొదటి జైన సమావేశానంతరం మహావీరుని బోధనలను 12 గ్రంథాలలో సంగ్రహించారు. వీటిని జైనులు 12 అంగాలని పిలిచారు. ఇవన్ని ప్రాకృత భాషలో ఉన్నాయి.

చాలా కాలం క్రిందటే జైనుల గుంపు బిహార్‌లో కరువు వల్ల దక్షిణానికి వచ్చి శ్రావణ బెళగోళలో నివసించారు. ఇలా దక్షిణ భారతంలో కూడా జైన మతం ప్రచారమైంది, దీనివల్ల అపారమైన గ్రంథాలు కన్నడ, తెలుగు, తమిళ భాషల్లో రచించబడ్డాయి. సుప్రసిద్ధ కన్నడ కవులైన రన్న, పొన్న, పంప, జన్న మొదలైన వారందరు జైన మతానికి చెందినవారు.

©KTBS NOT TO BE REPUBLISHED



గౌతమ బుద్ధుడు

గౌతమ బుద్ధునిగా ప్రసిద్ధిపొందిన సిద్ధార్థుడుసా.శ.పూ. 6వ శతాబ్ధంలో జన్మించాడు. తండ్రి శుద్ధోదనుడు శాక్య గణతంత్ర రాజ్యానికి రాజు. సిద్ధార్థుడు రాజభోగాలను, సంసార సుఖాన్ని త్యజించి సన్యాసి అయ్యాడు. అప్పటి ప్రజల బతుకు తీరులను నిర్థకతను చూసి నిరంతరంగా సత్యాన్ని వెతుకుతూ జ్ఞానోదయాన్ని పొంది బుద్ధుడయ్యాడు. జ్ఞానోదయం తరువాత ఇతడు ప్రప్రథమంగా వారణాసి (కాశి) సమీపంలోని సారనాథ్‌కి చేరాడు. అక్కడ జింకల వనంలో తన మొట్ట మొదటి బోధన చేశాడు. ఇది ''ధర్మచక్ర ప్రవర్తన'' అని పిలువబడింది. ఇక్కడ బుద్ధుడు చతుర్ ఆర్యసత్యం మరియు అష్టాంగ మార్గాన్ని బోధించాడు.

**చతురాయ్య సత్యం అనగా**

1) ప్రపంచమంతా దుఃఖం మరియు బాధతో ఆవరించింది. దానికి కారణాన్ని చతుర్ ఆర్య సత్యం వివరిస్తుంది.
2) ఆశ కోరిక దుఃఖానికి మూలకారణం అనే సత్యాన్ని బుద్ధుడు కనుగొన్నాడు.
3) దురాశ విముక్తి వల్ల మాత్రమే ప్రశాంతమైన జీవితం సాధ్యం.
4) ఆశ విముక్తికి అష్టాంగ మార్గాన్ని బుద్ధుడు బోధించాడు. దీనిని మధ్యమ పథమని పిలుస్తారు.

**అష్టాంగ మార్గం**

| | | |
|---|---|---|
| 1. మంచి నడవడిక | 2. మంచి మాట | 3. మంచి దృశ్యం (దృష్టి) |
| 4. మంచి జీవనం | 5. మంచి ప్రయత్నం | 6. మంచి జ్ఞాపకం |
| 7. మంచి నిర్ణయం | 8. మంచి ఆలోచన. | |

**కొత్త మతాల అనుచరులు**

ధనిక వ్యాపారులు, కళాకారులు, సామాన్య ప్రజలు ఈ కొత్త మతాల ప్రతిపాదనతో ప్రేరేపితులయ్యారు. సామాన్య ప్రజల భాషయైన ప్రాకృతంలో బుద్ధుడు తన బోధనలు చేశాడు మరియు వాటిని స్థానిక సాంప్రదాయల అంశాలతో సంబంధం కల్పించాడు. కొత్త నగరాలలో వాతావరణం ప్రజల జీవన విధానాన్ని మార్పించేశాయి. మారిన పరిస్థితులలో ఈ మతాలు

@KTBS NOT TO BE REPUBLISHED

ఆశాకిరణాలయ్యాయి. అందులోను బౌద్ధ మతం కొత్త పాత్రను పోషించి పరివర్తన వైపు దారిని చూపింది.


సాంచీ స్థూపం

బుద్ధుడు మరియు అతని అనుచరులు కోసల, మగధ మరియు గంగానది బయలు ప్రదేశంలో మిగిలిన అనేక నగరాలు సందర్శించి తమ సందేశాలను బోధించారు. వీరు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి కాలినడకతో ప్రయాణం చేసేవారు మరియు తమజీవితాన్ని పరుల కోసం అంకితం చేశారు. 80 సంవత్సరాల వయస్సులో బుద్ధని అద్భుత జీవితం, సార్థకమైన జీవితం కుశాలనగరంలో అంత్యమైంది. దీనిని "మహాపరి నిర్వాణం" అని పిలిచారు.

బుద్ధుడు విహరించిన ప్రదేశాలలో కాలక్రమేణా విహారాలను నిర్మించారు. అతని అస్థిపంజరం, కళేబరాన్ని మరియు అస్థికలను ప్రజలు అతని జ్ఞాపకార్థం సంరక్షించారు. వాటిద్వారా చైత్యాలయాన్ని, స్థూపాలను కట్టి అతనిసాధనను స్మరిస్తూ పూజించసాగారు. ఈ విధంగా ప్రారంభమైనవే దేవాలయాలు, విగ్రహాలు మరియు విగ్రహపూజలు.

©KTBS NOT TO BE REPUBLISHED

బౌద్ధ మతం దేశం అంతటా వ్యాపించడమే కాక దేశ విదేశాలలో వ్యాపించింది. దీని వైభవాన్ని చైనా దేశపు యాత్రికులైన ఫాహియాన్, ఇత్సింగ్ మరియు హుయాన్‌త్సాంగ్ కన్నులకు కట్టినట్లు వారి రచనలలో వివరించారు మలయా, బర్మా, థాయ్‌లాండ్, వియత్నాం, కంబోడియా, శ్రీలంక, బాబిలోనియా వరకూ బౌద్ధమతం విస్తరించింది పర్వతాల శిలలను చెక్కి బుద్ధ విగ్రహాలను నిర్మించారు. కొన్ని చోట్ల బుద్ధుని బృహత్ ప్రతిమలను నిర్మించారు. నేటికి మనం కాంబోడియాలోని అంకూర్వట్, ఆఫ్ఘనిస్థాన్‌లోని బామియాన్‌లో చూడవచ్చు. దురదృష్టం అంటే బామియాన్‌లోని బుద్ధుని బృహత్ విగ్రహాలు తాలిబన్ల దాడికి గురై ఇటీవల నాశనం అయ్యాయి.

1956 లో భారతదేశం సమాజవాది, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ బుద్ధుని బోధనలకు ప్రేరేపితులై బౌద్ధ మతాన్ని స్వీకరించారు.

బుద్ధుని మరణానంతరం అతని అనుచరులు బుద్ధుని బోధనలు మరియు సాంప్రదాయాన్ని త్రిపటకాలలో క్రోడీకరించారు. ఇవే వినయ, సుత్త, అభిధమ్మ పిటకాలని పిలవ బడుతున్నారు. కాలక్రమేణ బోధనలలో పుట్టకొచ్చిన భిన్నాభిప్రాయాలతో అంతర్గత శాఖలు పుట్టుకొచ్చాయి. ఇలాగే హీనయానం, మహాయానం, వజ్రయానం మరియు వాటిలో సూత్రాలు పుట్టాయి. నేడు బుద్ధుని ఆరాధించేవాళ్ళు అనేక మార్గాలను అనుసరించే సంఘటనలను ప్రపంచమంతటా మనం చూడవచ్చు.

## విదేశీయుల దండయాత్ర

ఈ కాలంలోనే గ్రీస్‌లో నగర రాజ్యాలు ఏర్పడ్డాయి. ప్రాచీన పర్షియా ఒక బలమైన సామ్రాజ్యం గా ఏర్పడింది. ఈ రెండు ప్రాంతాలు నిరంతరం సంఘర్షణకు గురి అయ్యాయి. ప్రాచీన పర్షియాను పాలించినవాళ్ళలో అఖిమెన్నియన్నులు ముఖ్యులు. సా.శ.పూ 6వ శతాబ్ధంలో ఈవంశపు రాజైన డేరియస్ బలమైన రాజ్యాన్ని స్థాపించాడు. ఇతని పాలనలో అతని సామ్రాజ్యం భారతదేశం సరిహద్దు వరకూ వ్యాపించింది.సా.శ.పూ. 4వ శతాబ్ధంలో మాసడోనియా రాజు అలెగ్జాండర్ గ్రీకు నగర రాజ్యాలను జయించి పర్షియాను వశపరచుకున్నాడు. తరువాత అలెగ్జాండర్ కాందహార్, హిందూకుష్ మార్గం నుండి భారతదేశంలోకి ప్రవేశించాడు. రావి మరియు బియాస్ నది వరకూ సాగిన ఇతడు ఇక ముందుకు పోలేక జీలం నది దాటి భారత సరిహద్దు ప్రదేశాన్ని దాటి వెనుదిరిగే మార్గంలో బాబిలోనియా వరకూ ప్రయాణించి అక్కడ మృతి చెందాడు.

NOT TO BE REPUBLISHED ©KTBS

**అలెగ్జాండర్ – పౌరవుల యుద్ధం**

తక్షశిల రాజైన అంబి ఆహ్వానాన్ని స్వీకరించి వచ్చిన అలెగ్జాండర్‌కు ఎదురైన వాడు పౌరవుడు. ఇతనుని "పోరస్" అని పిలుస్తారు. భీకరమైన తుఫాను, వరదతో నిండుగా ప్రవహించుచున్న జీలం నది ఎదురుగా రెండు సైన్యాలు తలపడ్డాయి. ప్రవాహం మధ్యలో నది దాటడాన్ని ఊహించిన పౌరవునిపై అలెగ్జాండరు సేనలు ఆక్రమణ చేశాయి. పోరాటంలో అలెగ్జాండర్ సేనలు విజయం సాధించాయి. బందీయైన పౌరవునితో అలెగ్జాండరు "నేను నిన్ను ఏవిధంగా చూడాలి" అని అడిగాడు. అపుడు పౌరుడు అత్యంత ధైర్యం, ఆత్మవిశ్వాసంతో "ఒకరాజు మరోక రాజుతో ఏవిధంగా చూసుకుంటాడో అదే విధంగా" అని సమాధానం చెప్పాడు. పౌరవుని, ధైర్య, సాహసాలు గ్రీకుల రచనలలో అమరమైయ్యాయి. అలెగ్జాండర్ దురాక్రమణం మౌర్యుల రాజ ప్రభుత్వానికి కారణమైంది. మహా జనపదాల మధ్య ఉన్న వ్యాపార సంబంధాలు ఈ సందర్భంలో తగ్గిపోయాయి. అయితే గ్రీకులు ప్రవేశంవల్ల ఉత్తర భారతదేశం కళ మరియు విజ్ఞానాల మీద పరిణామం చూపింది. ఆనాటి గాంధార శిల్పకళ గ్రీకుల ప్రభావానికి లోనైంది.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. జైనుల మొదటి తీర్థంకరుడు ________.
2. వర్ధమానుడు జన్మించిన స్థలం ________
3. మహావీరుడు తన 42వ ఏట ________ ను పొందాడు.
4. మహా వీరుడు తన 72వ ఏట ________అనుచోట నిర్వాణం పొందాడు.
5. గౌతమ బుద్ధుని మొదటి పేరు ________
6. బుద్ధుడు తన మొదటి బోధనను ________ వద్ద చేశాడు.
7. బుద్ధుడు మొదటి బోధనను ________అని పిలిచారు.
8. భారతదేశం మీద దాడి చేసిన మ్యాసిడోనియా రాజు ________ .

**II. కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

9. మహావీరురు బోధించిన పంచ ప్రతిజ్ఞలు మరియు త్రిరత్నాలను తెల్పండి.
10. జైనుల వర్గాలను పేర్కొనండి.
11. బుద్ధుడు బోధించిన ఆర్య సత్యాలు ఏవి?
12. మధ్యమ పథం అనగానేమి?
13. బుద్ధుడు బోధించిన అష్టాంగ మార్గాలు ఏవి?
14. త్రిపిటకాల గురించి వ్యాఖ్యానించండి.

**III. కార్యాచరణాలు.**

1. మహావీరుని జీవిత చరిత్ర గురించి విషయాలు సేకరించండి.
2. గౌతమ బుద్ధుని జీవితానికి సంబంధించిన చిత్రాలను సేకరించండి.

* * * * *

NOT TO BE REPUBLISHED @KTBS

T9X1G7

అధ్యాయం - 7

# రాజనీతి శాస్త్రం అర్థం మరియు ప్రాముఖ్యత

**ఈ అధ్యాయంలో అభ్యసనం తరువాత మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- రాజనీతి శాస్త్రం పరికల్పన తెలుసుకుంటారు.
- రాజనీతి శాస్త్రం అభివృద్ధి చెందిన విధానాన్ని వివరిస్తారు.
- రాజనీతి శాస్త్ర ఆలోచనాపరులు మరియు వారి సేవలను గుర్తిస్తారు.
- రాజనీతి శాస్త్రం ప్రాముఖ్యత తెలుసుకుంటారు.

© KTBS NOT TO BE REPUBLISHED

**అర్థం :** రాజనీతి శాస్త్ర సమాజ విజ్ఞానంలో ఒక భాగం. ఇది మానవుని రాజకీయ కార్యకలాపాలకు మరియు రాజ్యానికి, ప్రభుత్వానికి సంబంధించింది. ఇది రాజ్యం ఆవిర్భావం, స్వరూపం, వివిధ రాజకీయ సంస్థలను గురించి అధ్యయనం చేయడం రాజనీతి శాస్త్రం ముఖ్య ఉద్దేశ్యం.

రాజనీతి శాస్త్రం మూలాన్ని మనం మొదట గ్రీసు దేశంలో చూడవచ్చు. గ్రీకుల కన్నా ముందు ఈజిప్షియన్లు, బాబిలోనియన్‌లు, భారతీయులు, చైనావారు ''రాజనీతి''కి సబంధించిన కొన్ని విషయాలను తెలియ చేసినప్పటికి ఒక క్రమబద్ధమైన అధ్యయనంగా అభివృద్ధి చేయలేదు. రాజనీతి శాస్త్రానికి ఒక స్వతంత్ర్య విజ్ఞానం అనే పోదాను కల్పించిన వారే గ్రీక్‌లు.

గ్రీకు తత్వవేత్తలైన సోక్రటీస్ మరియు అతని శిష్యుడు ప్లేటో గొప్పరాజనీతి శాస్త్రజ్ఞులు. ప్లేటో తన గ్రంథం 'రిపబ్లిక్' లో మొదటి సారిగా రాజ్యం, ప్రభుత్వం, స్వరూపం మరియు కర్తవ్యాల గురించి చర్చించారు అయితే గ్రీకు దేశ మరొక దార్శనిక అరిస్టాటిల్‌కు ''**రాజనీతి శాస్త్ర పితామహుడు**'' అని గౌరవించడమైంది. ఎందుకంటే అరిస్టాటిల్ రాజనీతిశాస్త్రం అధ్యయనాన్ని క్రమబద్ధం చేయడానికి పునాది వేసిన మొదటి తత్వవేత్త. అరిస్టాటిల్ రాజనీతి శాస్త్రం గురించి రాసిన ప్రపంచంలోనే మొదటి గ్రంథం ''ది పాలిటిక్స్'' (The politics). ఇందులో రాజ్యం ఆవిర్భావం, అభివృద్ధి మరియు విధుల గురించి చర్చించడమైంది. కౌటిల్యుని ''అర్థశాస్త్రం''లో కూడా రాజకీయ నీతి గురించి చాలా వివరాలున్నాయి.

ప్రాచీన గ్రీక్‌లు రాజ్య సమస్త కార్యకలాపాలకు సంబందించి పాలిటిక్స్ (రాజకీయం) అనే పదాన్ని ఉపయోగించేవారు. 'పాలిటిక్స్' అనే పదం 'నగర రాజ్యం' (City - State) అనే అర్థం వచ్చే గ్రీక్ మూల పదం అయిన పోలీస్ (Polis) నుండి పుట్టింది. గ్రీకులకు నగరమే రాజ్యంగా ఉండేది

మరియు నగర రాజ్య పరిపాలన అధ్యయనమే రాజకీయంగా ఉండేది. ఆధునికంగా శాస్త్రవేతలు రాజనీతి శాస్త్రం అని పిలిచేవారు.

రాజకీయం (పాలిటిక్స్) అనేపదం ప్రభుత్వం ప్రతినిత్యం ఎదుర్కొనే విభిన్న సమస్యలను సూచిస్తుంది. అయితే రాజనీతి శాస్త్రం (పోలిటికల్ సైన్స్) రాజ్యం పుట్టుక, అభివృద్ధి, స్వరూపం, పరిపాలనా పద్ధతి, కార్యవాప్తి, పౌరుని హక్కులు, విధులు మొదలైన విషయాలను గురించి అధ్యయనం చేస్తుంది. రాజనీతి శాస్త్రం రాజ్యం గురించి అన్ని విధానాలను అధ్యయనం చేస్తుంది.

రాజనీతి శాస్త్రం భూత, వర్తమానం, భవిష్యత్తు రాజకీయ సంస్థలు, రాజకీయ కార్యకలాపాలు మరియు రాజకీయ సిద్ధాంతాలు, వాటి గురించి అధ్యయనం చేస్తుంది. రాజ్యం, ప్రభుత్వం మరియు మానవుని రాజకీయ కార్యకలాపాల గురించి అధ్యయనం చేయడమే రాజనీతి శాస్త్రం అని సామాన్యంగా చెప్పవచ్చు.

**రాజనీతి శాస్త్రం నిర్వచనం**

**గార్నర్ గారి ప్రకారం :** రాజ్యం నుండి ప్రారంభమై రాజ్యంలోనే పరిసమాప్తం చెందెడి అధ్యయనమే రాజనీతి శాస్త్రం.

**పాల్ జెనెట్ గారి ప్రకారం :** రాజ్యం యొక్క మూలం మరియు ప్రభుత్వ సూత్రాల గురించి అధ్యయనం చేయు శాస్త్రమే రాజనీతి శాస్త్రం.

NOT TO BE REPUBLISHED @KTBS

**రాజనీతి శాస్త్రం ప్రాముఖ్యత**

ప్రస్తుత కాలంలో రాజనీతి శాస్త్రం జ్ఞానం ప్రతి ఒక్కరికి అత్యంత ఆవశ్యకతమైంది. రాజ్యం అభివృద్ధి, ప్రగతి అక్కడి ప్రజల ఆలోచన జ్ఞానం, రాజకీయంలో పాల్గొనడం పై ఆధారపడి ఉంది.

- రాజనీతి శాస్త్రం రాజ్యం పుట్టుక అభివృద్ధి అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. రాజ్య కార్యకలాపాల్లో వివిధ ప్రభుత్వాలు ఎలా పాలుపంచుకుంటున్నాయి అనే విషయాల గురించి అవగాహన అందిస్తుంది.
- ఇది రాజరికం, స్వాతంత్ర్యం, న్యాయం, సమానత, ఉత్తమ ప్రభుత్వం, యుద్ధం, శాంతి మొదలైన విషయాల మూలం మరియు అభివృద్ధి గురించి అవగాహన పరుస్తుంది.
- రాజనీతి శాస్త్రం రాజ్యం మరియు ప్రభుత్వాల నిర్మాణం మరియు విధుల గురించిన విషయాలను తెలియపరుస్తుంది.

- రాజనీతి శాస్త్రం ప్రభుత్వ భూత, వర్తమాన కాలాల్లో ప్రవేశపెట్టిన కార్యకలాపాల ఆధారంగా భవిష్యత్తులో చేయదగిన పనులకు ప్రణాళిక తయారు చేయడానికి సహకరిస్తుంది. అంతేగాక ఆధునిక సంక్షేమ రాజ్య స్థాపనకు సహాయపడుతుంది.
- రాజనీతి శాస్త్రం రాజ్యాంగం మరియు శాసనాల గురించి జ్ఞానాన్ని అందిస్తుంది.
- ఇది ప్రభుత్వ భాగాలైన శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ మరియు న్యాయశాఖ వాటి విధులను తెలుపుతుంది.
- ఇది సాధారణ ప్రజల్లో రాజకీయ ప్రజ్ఞను పెంపొందించడంతో పాటు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు జాగ్రత్తగా చురుకుగా ఉండేటట్లు చేస్తుంది.
- రాజనీతి శాస్త్రం ఉత్తమ నాయకులు, సమాజ సేవకులు ప్రజల సమస్యలు తెలుసుకొని, పరిహారచర్యలు చేపట్టడానికి సహాయం అవుతుంది.
- రాజనీతి శాస్త్రం జ్ఞానం ఉత్తమ నాయకులు, ఉత్తమ పౌరులు తయారు కావడానికి సహకరిస్తుంది.
- రాజనీతి శాస్త్రం రాజకీయ సంస్థలైన రాజకీయ పార్టీ, రాజకీయ సంఘాలు, స్థానిక సంస్థలు మొదలైనవి తెలుసుకోవడానికి దోహదపడుతుంది.
- ఇది ప్రజలు చురుకుగా రాజకీయాల్లో పాల్గొనేటట్లు చేయు తత్వాన్ని మరియు నీతిని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది.
- ఇది అంతర్జాతీయ సంబంధాల గురించి జ్ఞానాన్ని అందించటంతో పాటు, దేశదేశాలు మధ్య యుద్ధాల గురించి శాంతి ఒప్పందాలు మరియు సహకారం యొక్క గొప్పతనాన్ని తెలుపుతుంది.

పైన వివరించిన అన్ని అంశాల వల్ల రాజనీతి శాస్త్రం అధ్యయనం గురించి రాజ్యానికి ఉన్న ఆవశ్యకత, ఉత్తమ పరిపాలన, నాయకుల పాత్ర మరియు ప్రజల భాగస్వామ్యం గురించి స్పష్టమైన జ్ఞానాన్ని ఇస్తుంది. ఇది ప్రజలందరూ ఉత్తములుగా, భాధ్యతాయుతంగా, మంచి ప్రవర్తనాశీలురుగా, క్రియాశీల పౌరులుగా తీర్చిదిద్దుటకు సహకరిస్తుంది. రాజనీతి శాస్త్రం జ్ఞానం న్యాయం, శాంతి, ప్రగతి మరియు ఆనందదాయకమైన రాజ్యాన్ని స్థాపించడంలో మహత్తరమైన సేవలను అందించడం వలన వేలాది ప్రజల కలలను సాకారం చేస్తుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. 'పాలిటిక్స్' అనే పదం ________ అనే గ్రీకు పదం నుండి పుట్టింది.
2. 'రిపబ్లిక్' గ్రంథ రచయిత ________
3. అరిస్టాటిల్ రాజనీతి శాస్త్రం గురించి రాసిన గ్రంథం ________.
4. రాజనీతి శాస్త్రం గురించి కౌటిల్యుడు రాసిన గ్రంథం ________

**II. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

5. రాజనీతి శాస్త్రం అనగానేమి ?
6. రాజనీతి శాస్త్రం క్రమబద్ధ అధ్యయనం ఎవరితో ప్రారంభమైంది?
7. రాజనీతి శాస్త్ర పితామహుడు ఎవరు?
8. రాజనీతి శాస్త్రం నిర్వచనం రాయండి.
9. రాజనీతి శాస్త్రం అధ్యయనం యొక్క ఏవైనా రెండు ప్రయోజనాలను తెలపండి.

**III. కార్యాచరణాలు**

1. భారతదేశంలో ప్రాచీన రాజకీయ వ్యవస్థను ప్రతిబింబించే చిత్రాలను సేకరించి ఒక పుస్తకం తయారు చేయండి.
2. మీ తరగతిలో ఉపాధ్యాయుని సహాయంతో అరిస్టాటిల్ రాజనీతి శాస్త్రం గురించి చెప్పిన వ్యాఖ్యానంను చర్చించండి.
3. 'మానవుని సామాజిక అవసరాలు రాజ్యం నిర్మాణానికి నాంది పలికింది.' ఈ విషయం గురించి మీ తరగతిలో చర్చను ఏర్పాటు చేయండి.

**IV. కార్యయోజనాలు (Project work)**

1. నీవు ఒక ప్రాచీన గ్రీకు పౌరుడని భావించి నగర, రాజ్యం యొక్క ఏదేని ఒక నిర్దిష్ట విషయాన్ని గురించి చర్చించండి.
2. ప్రపంచ ముఖ్య రాజకీయ ఆలోచనాకారుల భావచిత్రాలను సేకరించి ఆల్బమ్ తయారించండి.

* * * * * *

©KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 8

# పౌరుడు మరియు పౌరసత్వం

YZB9D8

**ఈ అధ్యాయంలో అధ్యయనం తరువాత మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- పౌరుడు మరియు పౌరసత్వం – అర్థం తెలుసుకుంటారు.
- పౌరునికి దేశం ఇచ్చే సౌలభ్యాల గురించి తెలుసుకుంటారు
- పౌరులు మరియు విదేశీయుల మధ్య వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.
- పౌరసత్వం పొందే విధానాలు మరియు కోల్పోయే విధానాల గురించి తెలుసుకుంటారు.

**అర్థం :** 'పౌరసత్వం' అనే పదం కాలకాలానికి వివిధ అర్థాలు పొందింది. గ్రీకుల కాలంలో పౌరసత్వం అనేది సంకుచిత అర్థం కలిగి ఉంది. ఆకాలంలో గ్రీకు నగర–రాజ్యాలలో నివసించి రాజ్య పరిపాలనలో క్రియాశీల పాత్రవహించేవారికి మాత్రమే పౌరులు అన్న పదం అన్వయించేది. రాజ్యంలో నివసించే వారందరూ పౌరులు కాదు. రాజ్య పరిపాలన న్యాయం, శాసన కార్యాలలో పాల్గొనేవారు మాత్రం పౌరులు అని పిలువబడేవారు. మిగిలిన స్త్రీలు, కార్మికులు, పిల్లలు, విదేశీయులు, బానిసలు, వ్యాపారులు మొదలైనవారు పౌరులు కాదు. ఇది పౌరసత్వం గురించి ప్రాచీన గ్రీకుల భావన.

NOT TO BE REPUBLISHED @KTBS

అయితే ఆధునిక కాలంలో 'పౌరసత్వం' విశాల అర్థాన్ని పొందింది. ఒక నాగరికుడు సమాజం/రాజ్యం సభ్యత్వం పొంది, తాను నివస్తున్న రాజ్యం పట్ల విధేయతతో ఉండి రాజ్యం ఇచ్చే పౌర మరియు రాజకీయ హక్కులను అనుభవించే వ్యక్తిని 'పౌరుడు' అని పిలుస్తారు. నాగరిక సమాజంలో సభ్యుడై, నిర్దిష్టమైన విధులు పాటిస్తూ, సామాన్య అధికారానికి లోబడి, రాజ్యం ఇచ్చే సౌకర్యాలను సమానంగా అనుభవించే వాడే ''పౌరుడు'' అని **వ్యాచెల్** నిర్వచించారు. అలాగే ఒక వ్యక్తి పౌరుడు అనిపించుకోవాలంటే ఆ రాజ్యం శాశ్వత నివాసియై ఉండాలి. రాజ్యం సభ్యత్వాన్ని పొంది ఉండాలి, పౌర హక్కులు మరియు రాజకీయ హక్కులు అనుభవించడం, హక్కులతో పాటు విధులను పాటిస్తూ, రాజ్యం పట్ల విధేయతను కలిగి ఉండాలి.

ప్రజలకు మరియు పౌరులకు మధ్య ఖచ్చితమైన వ్యత్యాసం ఉంది. సా.శ. 1947 కన్నా ముందు మనమందరం బ్రిటిష్‌వారి పాలనలో ప్రజలము మాత్రమే. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనం భారతీయ పౌరులమయ్యాము. సామాన్యంగా ఒక రాజ్యానికి సంబంధించి అక్కడ నివసించే ప్రజలు ఆ రాజ్యం పౌరులు అనిపించుకుంటారు. పౌరుడు కావాలంటే తను నివసించే రాజ్యం లేదా దేశం చేసే చట్టాలకు అనుగుణంగా నడచుకోవాలి. దేశం పౌరునికి రక్షణ మరియు సౌకర్యాలు కల్పిస్తే, పౌరుడు దేశం నీతి, నియమాలు, చట్టాలు పాటించి దేశ ప్రగతిలో తన అభివృద్ధిని పొందాలి.

పౌరుడైన వాడు ఆ దేశం సభ్యుడై దేశం కల్పించే కొన్ని సౌకర్యాలు మరియు అధికారం అనుభవిస్తాడు. అవి ఏమిటంటే.

- దేశం నుండి భద్రత మరియు రక్షణ పొందుతాడు.
- దేశం శాంతి, భద్రతలు కల్పించడం వల్ల శాంతి యుతమైన జీవనం గడపుతాడు.
- ప్రస్తుతం సామాజిక సంక్షేమ పథకాల కింద దేశం కల్పించే విద్య, అరోగ్యం, భీమా, ఆశ్రయం, ఉద్యోగం మరియు ఇతర ప్రయోజనాలను పొందుతారు.
- పౌరుడు పౌర హక్కులు, రాజకీయ హక్కులు అనుభవిస్తాడు.
- దేశం కల్పించే ప్రాథమిక హక్కులు అనుభవిస్తాడు.
- ఎన్నికలలో పాల్గొనడం, పోటీచేయడం, ఓటు వేయడం మొదలైన అవకాశాలు లభిస్తాయి.
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, సుప్రీంకోర్టు (అత్యున్నత న్యాయస్థానం), ఉన్నత న్యాయస్థానాలలో న్యాయమూర్తులుగా మరియు ఉన్నత పదవులు పొందవచ్చు.
- ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకంకు అర్హత కలిగి ఉంటాడు.

**పౌరడు మరియు విదేశీయుల మధ్య వ్యత్యాసాలు**

ఒక దేశంలో పుట్టి, పెరిగి అక్కడే శాశ్వతంగా నివసించే వారిని అక్కడి పౌరులు అని పిలుస్తారు. అయితే వేరే దేశం పౌరుడై తాత్కాలికంగా వేరొక దేశానికి వచ్చి నివసిస్తున్న వారిని 'విదేశీయలు' అని పిలిస్తారు. అతడు తాత్కాలికంగా నివసించే దేశంలో విదేశీయుడు అవుతాడు. అయితే తన మాతృ దేశంలో పౌరుడు అవుతాడు. పౌరుడు, విదేశీయుల మధ్య వ్యత్యాసం కింది విధంగా వివరించవచ్చును.

1) పౌరునికి తన దేశంలో శాశ్వత నివాసియై సంపూర్ణ సభ్యత్వం ఉంటుంది. విదేశీయుడు తాత్కాలిక నివాసి లేదా పర్యాటకుడు.

2) పౌరుడు రాజకీయ హక్కు కలిగి ఉంటాడు. ఎన్నికలలో ఓటు వేసే హక్కు ఉంటుంది. ఎన్నికలలో పోటీ చేయవచ్చు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందవచ్చు. కానీ విదేశీయుడు వీటిని పొందలేడు.

3) పౌరుడు తన దేశానికి విధేయత చూపుతాడు. దేశం పట్ల బాధ్యత కలిగి ఉంటాడు. కానీ విదేశీయుడు వేరొక దేశం పౌరుడిగా, తాత్కాలిక సభ్యుడిగా ఉంటాడు. తాత్కాలికంగా తాను నివసించే దేశ చట్టాన్ని గౌరవించాలి మరియు పాటించాలి.

©KTBS NOT TO BE REPUBLISHED

4) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆవాంచనీయ విదేశీయులను చట్ట వ్యతిరేఖ కార్యాకలాపాలాకు పాల్పిడినపుడు వీసా అవధి ముగిసిన తరువాత మొదలైన కారణాలవల్ల దేశం విడిచి వెళ్ళమని ఆదేశించవచ్చును. అయితే పౌరునికి ఆ విధంగా ఆజ్ఞాపించలేం.

## పౌరసత్వాన్ని పొందు విధానాలు

పౌరసత్వాన్ని పొందడంలో రెండు విధానాలున్నాయి, అవి

1) పుట్టుక ద్వారా పొందే పౌరసత్యం (Natural Citizenship)

2) సహజీకృత (సహజసిద్ధమైన) పౌరసత్వం (Naturalised Citizenship)

**1) పుట్టుక ద్వారా పొందే పౌరసత్వం :** పుట్టిన స్థలం ఆధారంగా పౌరసత్వం పొందడం ఆచరణలో ఉంది, ఒక దేశంలో జన్మిస్తే ఆ దేశం పౌరసత్వం పొందడానికి అర్హులు అవుతారు. అయితే పుట్టిన స్థలం ఆధారంగా పౌరసత్వాన్ని ఇవ్వడం సరికాదు అనే వాదన ఉంది. ఎందుకంటే ఒక్కొక్కసారి ఇతర దేశాలలో ప్రసవం జరిగే అవకాశం ఉంది.

**2) సహాజీకృత పౌరత్వం :** ఏదైనా వ్యక్తి దేశీయత (సహాజీకృత పౌరసత్వం) ద్వారా ఒక దేశం పౌరసత్వాన్ని పొందవచ్చు. అయితే ఇందు కొన్ని నియమాలు, అర్హతలు ఉన్నపుడే పౌరసత్వాన్ని పొందడానికి అర్హతపొందుతారు. ఈ సహజీకృత నియమాలు దేశ దేశానికి వేరుగా ఉన్నప్పటికీ సామాన్యంగా కొన్ని నియమాలు ఈ కింది విధంగావున్నాయి.

ఎ) **నివాస స్థళం :** ఒక దేశ పౌరుడు వేరొక దేశంలో దీర్ఘకాలంగా నివసిస్తూ ఉంటే ఆ దేశ పౌరసత్వాన్ని పొందవచ్చు. ఈ అవధి దేశ దేశాలకు భిన్నంగా ఉంది. అమెరికా, ఇంగ్లాండ్ దేశాలలో ఈ అవధి 5 సంవత్సరాలు అయితే ఫ్రాన్స్‌లో 10 సంవత్సరాలుంది.

బి) **వివాహం :** ఒక దేశం మహిళ విదేశీ పురుషున్ని వివాహం చేసుకుంటే ఆమె తన భర్త దేశ పౌరసత్వాన్ని పొందుతుంది. అయితే భర్త తన భార్య దేశం పౌరసత్వాన్ని పొందలేడు. జపాన్ మరియు కొన్ని దేశాలు దీనికి భిన్నంగా ఉన్నాయి.

సి) **విదేశీ ప్రభుత్వ సేవ :** ఒక దేశ పౌరుడు విదేశీ ప్రభుత్వ ఉద్యోగంలో చేరితే ఆ దేశ పౌరసత్వం పొందవచ్చు. చాలా దేశాలు విదేశీయుల నిజాయితీని ఉల్లంఘించడం వల్ల విదేశీయులను ప్రభుత్వ ఉద్యోగాలలో నియమించరు.

డి) **దరఖాస్తు ఆధారంగా :** దరఖాస్తు లేదా మనవి పత్రం మూలకంగా వేరే దేశం పౌరసత్వాన్ని పొందవచ్చు. అయితే దరఖాస్తు వేసేవాళ్ళు కొన్ని అర్హతలను కలిగి ఉండాలి. దరఖాస్తుదారుడు దివాళాకాకుండా, సామాన్యంగా మంచి వ్యక్తిత్వం కలిగి ఉండాలి. పౌరసత్వం ఇచ్చే దేశం పట్ల విధేయత కలిగి ఉండాలి.

©KTBS NOT TO BE REPUBLISHED

ఇ) **ఆస్తులు సంపాదన ద్వారా:** ఒక వ్యక్తి వేరే దేశంలో ఆస్తులు సంపాదిస్తే అతనికి ఆ దేశం పౌరసత్వం ఇవ్వవచ్చు. మెక్సికో దేశంలో ఈ నియమం ఉంది. కానీ ప్రస్తుతం విదేశాలు తమ దేశాల్లో ఆస్తులు కొనడానికి అనుమతి అవకాశం కల్పించడం అపురూపం.

**భారతదేశంలో పౌరసత్వాన్ని పొందు విధానాలు :**

భారతదేశంలో పౌరసత్వానికి సంబంధించిన చట్టం మరియు శాసనాలు చేసే అధికారాన్ని శాసన సభ (పార్లిమెంట్) కు ఉంది. రాష్ట్ర శాసన సభలకు ఈ విషయంలో ఎలాంటి అధికారం ఉండదు. భారత పౌరసత్వ చట్టం 1955వ సంవత్సరంలో అమలులోకి వచ్చింది. ఇందులో పౌరసత్వం పొందడం మరియు రద్దు గురించి చట్టాన్ని రూపొందించింది. భారత పౌరసత్వ చట్టంలో 1986లో సవరణలు జరిగాయి, భారత పౌరసత్వాన్ని పొందే నియమాలను ఎంతో కఠినంగా రూపొందించింది. భారత పౌరసత్వ చట్టం – 1955 పౌరసత్వాన్ని పొందే పద్ధతులు నిర్దేశించింది. అవి

**1) జన్మపరమైన పౌరసత్వం (Citizenship by Birth) :**

భారత దేశంలో 1950 జనవరి 26 నుండి పుట్టిన ప్రతి ఒక్కరూ జన్మతః భారత దేశ పౌరుడు అవుతాడు. 1950 జనవరి 26కు ముందు జన్మించిన భారత దేశంలో నివసించిన వారికి పౌరసత్వాన్ని ఇవ్వడం జరిగింది.

**2) రక్త సంబంధం (Citizenship by descent)/వారసత్వం ద్వారా పౌరసత్వం :**

1950 జనవరి 26 నుండి లేదా తరువాత భారత దేశం బయట జన్మించిన వ్యక్తి భారతీయ పౌరసత్వం పొందాలంటే అతని తల్లి దండ్రులలో ఎవరైనా భారత పౌరసత్వం ఉంటే అతను కూడా భారత పౌరసత్వం పొందవచ్చు.

**3) దరఖాస్తు ద్వారా పౌరసత్వం(Citizenship by Registration) :**

భారత పౌరాడుకాని ఏదైనా వ్యక్తి భారత పౌరుడు కావాలంటే భారత రాజ్యాంగ చట్టం ప్రకారం నమోదు చేసుకొని పౌరసత్వాన్ని పొందచచ్చు.

**4) సహజీకృత పౌరసత్వం (Naturalisation) :**

విదేశీయులు సహజీకృత పద్ధతి ద్వారా పౌరసత్వం పొందాలంటే (భారత రాష్ట్రపతికి దరఖాస్తు చేసుకొని భారత పౌరసత్వాన్ని పొందవచ్చు. అయితే దరఖాస్తుదారుడు కనీసం 5 సంవత్సరాలకు తక్కువ కాకుండా భారతదేశంలో నివసించి ఉండాలి, ఇంకా ఇతర నిబంధనలను పాటించాలి.

© KTBS NOT TO BE REPUBLISHED

**5) నూతన భూభాగం విలీనం ద్వారా (By Incorpopration of new Territory) :**

ఏదైనా కొత్త భూభాగం భారత దేశంలో విలీనమైనపుడు ఆ ప్రాంత ప్రజలకు భారత ప్రభుత్వం ఆ దేశం భూభాగంలేని ప్రజలకు భారత పౌరసత్వం లభిస్తుంది.

**భారత పౌరసత్వం రద్దు అయ్యే విధానాలు (Loss of Citizenship)**

భారత పౌరసత్వం పొందినట్లే కొన్ని కారాణాలతో రద్దుకూడా అవుతుంది ఆ కారణాలేవనగా:

**1) వదులుకోవడం (Renunciation) :**

ఏ భారతీయ పౌరుడైన మరొక దేశ పౌరసత్వం పొందిఉంటె స్వచ్ఛందంగా నమోదు చేసుకుని భారత పౌరసత్వని రద్దు చెసుకోవచ్చు.

**2) రద్దు చేయడం (Termination) :**

భారత దేశ పౌరుడు ఏరకమైన ఒత్తిడి, నిర్బంధం లేకుండా ఏదైన దేశపు పౌరసత్వం పొందితే అతని భారతదేశపు పౌరసత్వం చట్ట బద్ధంగా రద్దు చేయబడుతుంది.

**3) నిరాకరణ (Deprivation) :**

ఒక వ్యక్తి భారత పౌరాసత్వాన్ని మోసంతో పొందినపుడు భారత రాజ్యాంగానికి విధేయత చూపకుంటే, అతడు/ఆమె దేశ విద్రోహచర్యలకు పాల్పడితే లేదా భారత రాజ్యాంగానికి అవిధేయులుగా నడుచుకొన్నట్లైతే పౌరసత్వాన్ని భారత ప్రభుత్వం రద్దు చేస్తుంది. ఇది బలవంతపు నిరాకరణ అవుతుంది.

**పౌరసత్వ విధాలు :** పౌరసత్వంలో రెండు విధాలున్నాయి. మొదటిది ఏక పౌరసత్వం, రెండవది ద్వంద్వ పౌరసత్వం.

**ఏక పౌరసత్వం :** ఏక పౌరసత్వం అనగా ఒక వ్యక్తి తాను నివసించు దేశంలోని ఏ రాష్ట్రస్తుడు అయినప్పటికీ కేవలం ఆ దేశ పౌరసత్వం మాత్రమే పొందియుంటాడు. ఇక్కడ రాష్ట్ర పౌరసత్వ అవకాశం ఉండదు. ఉదాహరణకు మనం కర్నాటక రాష్ట్రంలో నివసిస్తున్నప్పటికీ మనకు భారతదేశ పౌరసత్వం ఉంటుంది.

**ద్వంద్వ (ద్వి) పౌరసత్వం :** ద్విపౌరసత్వం అనగా దేశం మరియు రాష్ట్రాలకు ప్రత్యేక పౌరసత్వంగల వ్యవస్థను ద్విపౌరసత్వం అంటారు. ఒక వ్యక్తి తాను నివసిస్తున్న రాష్ట్ర పౌరుడవుతాడు. అదేవిధంగా ఆ దేశ పౌరుడు కూడా అవుతాడు. ఉదాహరణకు కూటమి రాష్ట్ర వ్యవస్థగల అమెరికాలో ద్విపౌరసత్వం ఉంది అక్కడి పౌరుడు న్యూజెర్సి (New-Jersy)

@KTBS NOT TO BE REPUBLISHED

రాష్ట్రంలో నివసిస్తున్నటో, అతనికి న్యూజెర్సి రాష్ట్ర పౌరసత్వం ఉంటుంది. దానితోపాటు అమెరికా సంయుక్త రాష్ట్రాల పౌరసత్వం కూడా ఉంటుంది.

**పౌరసత్వం మరియు ప్రభుత్వం :** దేశం మరియు పౌరుని మధ్య అత్యంత దగ్గరి సంబంధం కలదు. పౌరులు లేనిదే దేశం లేదు అనే విషయం తెలుస్తుంది. దేశం లేదా ప్రభుత్వం ప్రజల శ్రేయస్సుకోసం మరియు విదేశీయుల దాడినుండి రక్షణకల్పించుటకు చట్టాలను రూపొందించడం ద్వారా ఐక్యతను కాపాడుటలో విజయవంతమవుతుంది.

దేశం చట్టాలను రచించుకొని దోపిడిదారులను తగ్గించి దేశంలో శాంతిని నెలకొల్పినట్లు చేయాలి. ప్రభుత్వం ప్రజల ఉపయోగం కోసం అనేక సామాజిక, ఆర్థిక మరియు విద్యా కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది, ప్రభుత్వం నిరక్షరాస్యత, పేదరికం, అసమానత మరియు నిరుద్యోగం లాంటి సమస్యల నివారణకు వివిధ ప్రణాళికలను చేపట్టడంతో పాటు రాజ్యాంగం ప్రాథమిక హక్కులు ఇచ్చినది.

దేశ పౌరులు తమ దేశం కోసం కొన్ని విధులు నిర్వహించాలి. హక్కులు మరియు విధులు ఒక నాణేంకు రెండు ముఖాల వంటివి. వీటివల్ల పౌరునికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. అందువల్ల పౌరుడు తనదేశానికి కొన్ని విధులను నిర్వహించాల్సి ఉంది.

- పౌరులు ప్రభుత్వ శాసనాలకు విధేయుడై రాజ్యాంగాన్ని గౌరవించాలి.
- దేశ గౌరవాన్ని, ఘనతను రక్షించి మాట తప్పని పౌరుడుగా మెలగాలి.
- దేశ ద్రోహ వంటి పనులు చేయరాదు.
- పౌరులు లంచగొండితనం, పక్షపాతం, వరకట్నం, బాల్యవివాహం మొదలైన దురాచారాలను ఎదురించి నిర్మూలించడనికి రాజ్యాంగపర ఉపాయాలు అనుసరించాలి.
- ప్రభుత్వం గుణాత్మకత పౌరులపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి రాజకీయ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలి.
- పౌరులు తన స్వంత పనులపై ఆసక్తికన్నా, దేశ అభివృద్ధిపై ఆసక్తి చూపి దేశ ప్రగతికి శ్రమించాలి.
- పౌరులు స్వార్థపరుడు కాకుండా సేవా మనోభావాన్ని పెంచుకొని దేశం కోసం త్యాగానికి సిద్ధపడాలి.
- పౌరులు దేశ రక్షణకు మరియు పన్నులు చెల్లించడంలో బాధ్యతను కలిగి ఉండాలి.

© KTBS NOT TO BE REPUBLISHED

పైన చెప్పిన కార్యాలే కాకుండా ఇంకా అనేక ప్రాథమిక విధులను రాజ్యాంగంలో పొందుపరిచారు. పౌరులలో సామాజిక మరియు ఆర్థిక ప్రజ్ఞను జాగృతం చేయడం ప్రాథమిక విధుల ఉద్దేశ్యం. దేశం సమాజ శ్రేయస్సు కోసం పౌరులు ఏమి చేయకూడదో మరియు ఏమి చేయాలో తెలుసుకోవడానికి ఇది సహాయపడుతుంది. ప్రతి పౌరుడు తన సముదాయం దేశం, స్వంత అభివృద్ధికి ప్రాథమిక విధులను తప్పకుండా అనుసరించాలి. పౌరులు మరియు ప్రభుత్వం స్నేహపూర్వకమైన సంబంధం ఉండాలి. ఈ సంబంధం ఇచ్చిపుచ్చుకొనే తత్త్వాన్ని కలిగి ఉండాలి.

> మన రాజ్యాంగంలో 42వ సవరణ ద్వారా ప్రాథమిక విధులు సా.శ. 1976వ సంవత్సరంలో పొందు పరచబడ్డాయి. రాజ్యాంగంలోని 51A అధికరణం నందు ప్రాథమిక విధులు చేర్చబడ్డాయి.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. బ్రిటీష్‌వారి పాలనలో భారతదేశంలో నివసించేవారిని ________ అని పిలిచేవారు.
2. మన దేశంలో విదేశీయులు తాత్కాలికంగా నివాసం ఉంటే వారిని ________ అని పిలుస్తారు.
3. పౌరసత్వ చట్టం అమలులోకి వచ్చిన సంవత్సరం________
4. మీరు పౌరసత్వాన్ని పొందిన విధానం ________ విధం అవుతుంది.

**II. కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి.**

5. పౌరసత్వం అనగానేమి?
6. పౌరుడు అనుభవించే ప్రయోజనాలు ఏవేవి?
7. భారత దేశంలో పౌరసత్వం చట్టం మరియు శాసనాలు రూపొందించే అధికారం పొందిన భాగం ఏది?
8. పౌరసత్వాన్ని పొందే విధానాలు తెలపండి.
9. విదేశీయులు పౌరసత్వం పొందే విధానాలు వివరించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

10. పౌరసత్వం రద్దు పరిచే విధానాలు ఏవేవి?

11. పౌరసత్వాన్ని తొలగించే సన్నివేశాన్ని ఒకటి తెలపండి.

12. పౌరసత్వం విధానాలు తెలిపి, వాటి వ్యత్యాసాలు రాయండి.

13. పౌరుని విధులు ఏవేవి?

## III. కార్యాచరణాలు

1. ప్రాథమిక హక్కుల చిత్రాలు సేకరించి మీ పాఠశాలలో ప్రదర్శించండి.

2. మీ ఉపాధ్యాయుని సహాయంతో ప్రాథమిక హక్కుల ప్రయోజనాలు చర్చించండి.

3. మీ ఉపాధ్యాయుని మార్గదర్శనంతో సమానత్వపు హక్కు, స్వాతంత్ర్యం హక్కుల ప్రాముఖ్యతను చర్చించండి.

4. పౌరసత్వం సంపాదించడం మరియు కోల్పోయే విధానాల చిత్రపటాన్ని తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించండి.

5. భారత దేశంలోని ఏక పౌరసత్వం ప్రయోజనాలను చర్చించండి.

6. అమెరికా సంయుక్త రాష్ట్రంలో ఉన్నట్లు ద్వంద్వ పౌరసత్వం భారత దేశంలో అమలు చేస్తే దాని వల్ల కలిగే ప్రయోజనాలు చర్చించండి.

## IV. కార్య యోజనాలు

1. ప్రాథమిక హక్కుల ఉల్లంఘన మరియు వాటికోసం చేపట్టిన పరిహారాలు గురించి దినపత్రిక, ఇతర పత్రికలలోప్రచురిత మైన సమాచారాన్ని సంగ్రహించండి.

2. భారతీయుడు విదేశాలలో తాత్కాలికంగా నివసించడానికి అనుసరించాల్సిన ప్రక్రియ గురించి సంబందించిన అధికారి నుండి సమాచారాన్ని సేకరించండి.

* * * * *

NOT TO BE REPUBLISHED @KTBS

D1Q6X7

## అధ్యాయం – 9

# మానవుడు మరియు సమాజం

**ఈ అధ్యాయం చదివిన తరువాత మీరు కింది అంశాలను తెలుసుకుంటారు.**

- మానవుడు సమాజ జీవి ఎలా అయ్యాడో అర్థం చేసుకుంటారు.
- మానవుని సామాజికరణం, మానవుని భావనల వ్యక్తీకరణం గురించి తెలుసుకుంటారు.
- ప్రారంభా సామాజిక శాస్త్రవేత్తల గురించి పరిచయం చేసుకోగలరు.

విశ్వంలోని జంతు జీవజాలంలో మనుషులు మాత్రం తమ ఉనికిని గురించి జ్ఞానాన్ని పొందారు. తమ జీవనోద్దేశ్యం గురించి ఆలోచిస్తారు. అందుకే మానవుని మనసులో అనేక ప్రశ్నలు పుట్టకొచ్చాయి. మానవుడు ఎందుకు సంఘజీవి అయ్యాడు ? మానవున్ని దేవుడు సృష్టించాడా? లేదా దేవుడిని మానవుడు సృష్టించాడా? సమూహ సమూహాల మధ్య వ్యత్యాసం ఎందుకు? ప్రజలను, సమూహాలను ఒక్కటి చేసే శక్తి ఏది? సమాజం నిరంతరం ఎందుకు మార్పు చెందుతోంది. ఈ మార్పు ప్రగతి సూచకమా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానం కనిపెట్టడానికి మరియు మానవ సమాజాన్ని క్రమపద్ధతిలో వైజ్ఞానికంగా అధ్యయనం చేసే ప్రయత్నం నూటాయాబై సంవత్సరాల కిందటే ప్రారంభమైంది.

ఇలాంటి ప్రయత్నాల ఫలితంగా కొత్త శాస్త్రం పుట్టింది. ఈ అధ్యయన శాస్త్రమే సమాజశాస్త్రం.

సమాజశాస్త్రం యొక్క శబ్దపు సమానార్థక పదమైన 'సోషియాలజి' అను ఆంగ్ల పదం ల్యాటిన్ భాషలోని 'సోషియస్' మరియు గ్రీకు భాషలోని 'లోగోస్' పదాల కళయిక నుండి వచ్చింది. దీని అర్థం సమాజాన్ని అధ్యయనం చేయి అనడం. ఈ పదాన్ని ఆగస్ట్ కామ్టె మొదటి సారి ఉపయోగించాడు.

**ఆగస్ట్ కామ్టె** గారి ప్రకారం ''సామాజిక క్రమం మరియు సామాజిక ప్రగతికి సంబంధించిన విషయాలను అధ్యయనం చేయు విజ్ఞానమే సమాజ శాస్త్రం''.

**మెకైవర్ మరియు పేజ్ గార్ల ప్రకారం** ''సామాజిక సంబంధాలను అధ్యయనం చేయు విజ్ఞానమే సమాజ శాస్త్రం''.

**సమాజశాస్త్ర అధ్యయనపు ప్రాముఖ్యత**

1) వ్యక్తిత్వ వికాసానికి సహాయపడుతుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

2) సామాజిక సమస్యలకు పరిష్కారం ఒదిగిస్తుంది.

3) ఆధునిక సన్నివేశాలు మరియు వికాసపు జ్ఞానానిస్తుంది.

4) వెనుకబడిన మరియు బలహీన వర్గాల అభివృద్ధికి సహాయపడుతుంది.

**మానవుడు సంఘ జీవి / సమాజ జీవి**

వ్యక్తి మరియు సమాజం మధ్యం సంబంధము అన్యోన్యమైంది. వ్యక్తి లేనిదే సమాజం లేదు. సమాజం లేనిదే వ్యక్తి లేడు. అందువల్లే మానవుడు సమాజం సృష్టి. సమాజం మానవుని సృష్టి అని కొంతమంది సమాజశాస్త్రజ్ఞులు చెపుతారు. మనం ఒక క్షణం కళ్ళు మూసుకొని నేనొక్కడినే మా ఊరిలో ఉండడం సాధ్యమా ? అని ఆలోచిద్దాం. అపుడు అందరికీ దొరికే సమాధానం 'అసాధ్యం' అనునది. మానవుడు సంఘు జీవి. అందరితో బ్రతకటానికి ప్రయత్నిస్తాడు. మానవ ఉనికికి సామాజిక సంబంధాలు అవసరమైనవి. అందువలనే మానవ సమాజాన్ని 'సామాజిక సంబంధాల జాలం' అని పిలవబడుతుంది. మానవున్ని సమాజ జీవి అని పిలువ బడుతుంది.

© KTBS NOT TO BE REPUBLISHED

**సామాజీకరణం**

మనం సమాజంలో సభ్యులు కావాలంటే సమాజంలోనే బ్రతకాలి. సమాజం లేకపోతే ఇపుడు మనం మాట్లాడే భాష, చదువు, ఆటలు, ఆలోచన విధానం శారీరిక భాష మొదలైనవి, నేర్చుకోవడానికి సాధ్యం కాదు. ఇలా నేర్చుకొనే క్రియను 'సామాజీకరణం' అంటారు. కుటుంబం, పాఠశాల స్నేహితులు, సమూహం మాధ్యమం మొదలైనవి సామాజీకరణానికి దోహదం చేస్తాయి. కుటుంబం మనకు అహారం, పోషణం, విద్య, రక్షణ మొదలైనవి అందిస్తుంది. తల్లిదండ్రులు మనల్ని మానసికంగా మరియు శారీరకంగా ఆరోగ్యంగా పెరగడానికి సహాయం అందిస్తారు.

పాఠశాలలో ఔపచారిక విద్య (అధికారికవిద్య) లభిస్తుంది. స్నేహితులతో కలసి మనం ఇతరులతో సహకరిస్తూ బ్రతకడం నేర్చుకుంటాం. సమూహ మాధ్యమాలు మనకు బయటి ప్రపంచాన్ని తెలియచేస్తుంది. అందువల్ల పొందుకొని జీవించడానికి అనుకూలం అవుతుంది. అందువల్ల సమాజములో మానవుడు విజయవతంగా జీవించడం సాధ్యమవుతుంది.

**మానవునికి సామజిక పరిసరం ఆవశ్యకత**

మానవుడు సామాజిక పరిసరంలో పెరగక పోతే తనలో మానవ లక్షణాలు అలవర్చుకోవడం సాధ్యం కాదు. సమాజము, సమూహం నుండి దూరంగా నివసించే వాడు సామాజీకరణానికి లోనుకాలేడు. ఈ వ్యాఖ్యానాన్ని సమర్థించుకోవడానికి కింది ఉదాహరణ చూడవచ్చు.

సా.శ. 1920లో మిడ్నాపురంలో దొరికిన కమల అనే 9 సంవత్సరాల బాలిక అడవిలో జంతువులతో గడిపేది. అక్కడ పచ్చి మాంసం తింటూ, పశువుల మాదరిగా నాలుగు కాళ్ళతో

నడిచేది. ఆ తరువాత మానవుల సహవాసంతో ఉడికించిన పదార్థాలు తినడం, మాట్లాడటం, ఇతర పిల్లల్లా ప్రవర్తించడం నేర్చుకుంది. ఆమెకు స్వంత ప్రజ్ఞలేదు. ఈ ఉదాహరణతో తెలిసేది ఏమంటే మానవుడు మానవ సమాజంలో లేక పోతే అతను జంతువులా మారుతాడు. దీన్ని అనేక ప్రయోగాలతో సామాజిక శాస్త్రవేత్తలు సమర్థించారు.

**మానవుడు మరియు భాష :**

మనం మనం భావనలను ఏవిధంగా వ్యక్తపరుస్తాం? శారీరక సంజ్ఞ, సూచకాల ద్వారా తమ భావనలైన ఆకలివేయటం, నిద్రా, దాహం, బాధ, సంతోషంలాంటి వాటిని తెలుపవచ్చు. అయితే మానవులు ఈ భావనలన్నింటిని ఆంగిక భాషా ద్వారా తెలుపడానికి సాధ్యం కాదు. అలాంటి సంర్భంలో భాష అనివార్యమైంది.

మనం మాట్లాడేటపుడు అమ్మ నాన్న, అన్న, అక్క, చిన్నాన్నా, పెదనాన్న మొదలైన పదాలు వాడుతాం, మీరు అన్న, అక్క అనే పదాలు మన పెద్దవాళ్ళు అయిన సహోదరుడు మరియు సహోదరిని ఉద్దేశించి ఉపయోగించే పదాలు. నిర్ధిష్టంగా సంబంధాలు మరియు భావనలను అర్థం చేసుకోవడానికి భాష చాలా ముఖ్యం.

మనుషలుకు భాష ఉంది. జంతువులకు భాష లేదు. అదే మనుషులకు, జంతువులకు ఉండే వ్యత్యాసం. భాష లేకపోతే ఏమయ్యేది? ఒకసారి ఊహించుకోండి, పాఠ్య పుస్తకాలు కానీ, పాఠశాలలుగానీ, సమూహ మాధ్యమాలుగానీ, నాగరికత గానీ, అస్థిత్వంలో ఉండేది కాదు. మానవ సమాజం జంతు సమాజంలాగే ఉండే సాధ్యత ఉంది. అందువల్ల సమాజ శాస్త్రంలో సమాజాన్ని అధ్యయనం చేసేందుకు భాషను చాలా ప్రముఖ అంశంగా పరిగణిస్తారు.

**ప్రాచీన సమాజ శాస్త్రజ్ఞులు**

సమాజం, సంస్కృతి, ప్రవర్తన సామాజిక సంబధాలు మొదలైన వాటి గురించి అధ్యయనం చేసేవారే సమాజ శాస్త్రజ్ఞులు. వీరి గురించి పరిచయం చేసుకుందాం.

ఆగస్ట్‌కామ్టెగారు, సమాజంను అధ్యయనం చేసి విజ్ఞానాన్ని 'సమాజశాస్త్ర' అని పిలిచారు. అందువల్ల వీరిని సమాజశాస్త్ర పితామహుడు అని పిలువబడ్డారు. హెర్బర్ట్ స్పెన్సర్ గారు 19వ శతాబ్ధంలోని బ్రిటిష్ సమాజ శాస్త్రజ్ఞులు. వీరు సమాజ వికాసం గురించి అధ్యయనం చేశారు.



ఆగస్ట్ కామ్టె

ఫ్రాన్స్‌కు చెందిన ఎమిలి డర్ఖీమ్ అనే సమాజ శాస్త్రజ్ఞుడు 19వ శతాబ్ధం చివరన మరియు 20 వశతాబ్ధం మొదటి భాగానికి చెందినవారు. ఈయన సమాజ శాస్త్రాన్ని విజ్ఞాన శాస్త్రంగా మార్చడానికి శ్రమించారు. మ్యాక్స్ వెబర్ అనే జర్మనికి చెందిన సమాజశాస్త్రజ్ఞుడు అర్థశాస్త్ర, తత్త్వశాస్త్రం మరియు ఇతిహాసాల

© KTBS NOT TO BE REPUBLISHED

గురించి అపారమైన పాండిత్యాన్ని కలిగినవాడు. ఈయన కార్మిక శక్తి మరియు క్రిస్చియన్ రిలిజన్ గురించి సమాజశాస్త్ర అధ్యయనం చేశారు.



హర్బర్ట్ స్పెన్సర్



మ్యాక్సవెబర్

కార్ల్ మార్క్సగారు జర్మనకి చెందిన తత్త్వజ్ఞాని. ఈయన చరిత్ర, తత్త్వశాస్త్రం మరియు క్రిస్టియన్ రిలిజన్ శాస్త్రాలలో అపారమైన జ్ఞానాన్ని గడించారు. సమాజ శాస్త్రం వ్యాప్తిని విస్తరింవ జేశారు. భారతదేశానికి బ్రిటిష్ వారు వచ్చిన తరువాత 1914వ సంవత్సరం ముంబై విశ్వవిద్యాలయంలో సమాజ శాస్త్రాన్ని పరిచయం చేశారు. భారత దేశంలో ప్రముఖ సమాజ శాస్త్రజ్ఞులు జి.ఎస్. ఘుర్యే, ఎం.ఎస్. శ్రీనివాస్, ఆర్. దేశాయ్, ఇరావతి కర్వే, ఎస్.సి. దూబె మొదలైనవారు.

NOT TO BE REPUBLISHED @KTBS



కార్ల్‌మార్క్స



ఎమిలి డర్కిమ్

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. మానవుడు ________ జీవి.
2. అధికారిక విద్య ________ లో లభిస్తుంది.
3. సమాజ శాస్త్ర పితామహుడు ________
4. మనిషి మానవుడు కావడానికి ________ అవసరం.
5. మానవుడు తన భావనలను ________ ద్వారా వ్యక్తపరస్తారు.

**II. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి :**

6. సమాజ శాస్త్రాన్ని నిర్వచించండి.
7. సామాజీకరణం అనగానేమి?
8. మిడ్నాపురంలో లభించిన కమల ఎలావుంది?
9. ప్రారంభ సాంఘిక శాస్త్రజ్ఞులను పేర్కొనండి?

**III. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులివ్వండి:**

10. మానవుడు సంఘజీవి అనే దానిని వివరించండి?
11. మానవునికి, భాషకు గల సంబంధం గురించి రాయండి.
12. సమాజ శాస్త్ర అధ్యయనం ప్రాముఖ్యత ఏమిటి?

**IV. కార్యాచరణం:**

1. భారతీయ సమాజ శాస్త్రజ్ఞుల చిత్రపటములను సేకరించండి.

* * * * * *

NOT TO BE REPUBLISHED @KTBS

అధ్యాయం - 10

# మానవుడు మరియు సంస్కృతి

I6T3J1

**ఈ అధ్యాయంలో అధ్యయనం తరువాత మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- సంస్కృతి మరియు దాని అభివృద్ధి.
- సాంస్కృతి వైవిధ్యం మరియు ఆచార వ్యవహారాలు.

మనం ప్రతిరోజు మన సంభాషణలో సంస్కృతి అనే పదం, ఒక ఉత్తమ మైన ప్రవర్తనను సూచించుటకు ఆచారాలు, విచారాలు, అలవాట్ల సాంప్రదాయాలను, వివరించుటకు ఎక్కువగా ఉపయోగించబడుతుంది అలాగైతే సమాజశాస్త్రంలో ఈ పదాన్ని ఎలా ఉపయోగించబడుతుందో తెలుసుకుందాం.

సంస్కృతి అనేపదం ఆంగ్లభాషలో 'కల్చర్' అని జనప్రియమైనది. ఈ పదం ల్యాటిన్ భాషలోని 'కోలేరె' పదం నుండి గ్రహించబడింది  అనగా 'కృషి చేయట' అని అర్థం. సంస్కృతి వివిధ సమాజ శాస్త్రజ్ఞులు వివిధ రూపాలలో వివరించారు. మానవుడు సమాజంలో ఒక సభ్యుడిగాఉండి నేర్చుకొనే  జ్ఞానం, కళ, నైతిక నియమాలు, చట్టం అలవాట్లు, సామర్థ్యం మరియు నైపుణ్యాలతో ఒక సంకీర్ణమైన వ్యవస్థ అయినది లేదా మనం ఏమైనామో అనునదే సంస్కృతి.

సంస్క ృతి ఆయా సమాజపు భౌగోళిక నిర్మాణ వారసత్వం, ఆచార విచారాలు సాంప్రదాయాలు మొదలగు వాటిపై ఆధారపడివుండును. ఒక సమాజం యొక్క సంస్క ృతి మరొక సమాజం యొక్క సంస్క ృతి కన్న భిన్నంగా వుండును. కావున మనం ఏదేని ఒక సంస్కృతిని ఉత్తమమైనది ఉత్తమం కానిది అని చెప్పడానికి వీలు లేదు. సంస్కృతి ఒక తరం నుండి మరో తరానికి మార్పు చెందుతూ ఉంటుంది. ప్రస్తుతం మనం నేర్పుకున్న భాష మన పూర్వికుల నుండి మనకు వచ్చింది. సంస్కృతి ఎల్లప్పుడూ మార్పుచెందుతూ ఉంటుంది. మీరు గమనించినట్లు ధరించే వస్త్రాల శైలి, కేశ శైలి, ఆహారపు శైలి గత పది సంవత్సరాలలోనే అనేక మార్పులు చెందాయి.

## సాంక్కృతిక వైవిధ్యం :

మనం కర్నాటక రాజధాని బెంగళూరు సుప్రసిద్ధమైన ఒకదారిలో నడుచుకుంటా పోతున్నా. అనుకుందాం, అపుడు మన కంటకి వివిధ రకాల వస్త్రాలను ధరించినవారు కనబడుతారు. వివిధ రకాల ప్రజలు, వివిధ భాషలు మాట్లాడే వారు మనకు కనబడుతారు.

NOT TO BE REPUBLISHED @KTBS

ఏదేని సమాజంలో ఒకే విధమైన సంస్కృతి గలవారు ఉండుట సాధ్యం కాదు.

వివిధ ధర్మాలు జీవన విధానం అనుసరించి వేర్వేరు రకాల సంస్కృతులు కనబడుతాయి. దీనికే మనం వైవిధ్యమైన సంస్కృతి అనిపిలుస్తాం.

సంస్కృతులు వేర్వేరైనా కాని ఒకదాని మీద మరొకటి ప్రభావం చూపుతుంది. ఉదాహరణకు బాలికలు ధరించే చూడిదార్‌వాయువ్య భారతీయులు ధరించు వస్త్రాలు, అలాగేసామాన్యంగా పురుషులు ధరించు ప్యాంటు, షర్టు, ఆంగ్లపదాలు బ్రిటిషువారి నుండి పరిచయమైనది. భారతదేశంలో వందలకొద్ది తెగలవారు, వేలకు పైగా జాతులు వందల కొద్ది భాషలు ఇలా వైవిధ్యమైన సంస్కృతి, సాంప్రదాయాలు కలిగివున్నాయి. అందువల మన భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం కలిగివుంది.

**ఆచార వ్యవహారాలు మరియు సాంప్రదాయం :**

మనం సంస్కృతి మరియు సాంస్కృతిక వైవిధ్యం గురించి తెలుసుకున్న తర్వాత సం స్కృతి అంశాల గురించి తెలుసుకుందాం. సంస్కృతి అంశాలు అనగా, నమ్మకాలు, విలువలు, నియమాలు, ఆచారాలు మరియు నైతిక విలువలు సంస్కృతి అంశాలయ్యాయి. సరళంగా వీటిని ఆచార విచారాలు అని చెప్పవచ్చును.

స్వాతంత్ర్యం, ప్రామాణికత, శుభ్రత, విధేయత, దేశ ప్రేమ మొదలగునవి విలువలయ్యాయి. విలువలు అనగా సమాజం వ్యక్తుల ద్వారా ఆశించే నడత క్రమం అని భావించవచ్చు. ప్రతి ఒక్క సంస్కృతిలో కూడా ఏది మంచిది, ఏది చెడ్డది అనేదానిని నిర్ధారించటకు విలువులు అనుకూలిస్తాయి.

నియమాలకు పూరకంగా అలవాట్లు మరియు నైతిక నియమాలుంటాయి అలవాట్లు అనగా ప్రతిరోజు జీవనంలో అలవర్చుకున్న కార్యక్రమాలు ఉదాహరణకు – భోజనం చేయుట నిద్రించుట, శుభాకాంక్షలు తెలియజేయుట మొదలగు పనులు మనం ఆలోచించకుండానే ప్రతిరోజు అలవాట్ల ఆధారంగా పనులు చేయగలుగుతాం. మీరు భోజనం చేయునపుడు గాని లేదా పాఠశాలలో కూర్చొన్నప్పుడు గాని మనం ఎలా భోజనంచేయాలి, ఎలా కూర్చోవాలి అనే ప్రశ్నలను ప్రతిరోజు ఎవరిని అడగము. మనకు రోజువారి అలవాట్లు కొద్ది ఇవన్నీయూ అభ్యాసం అవుతాయి. మన నిత్యకృత్యాలు ఏదేని ఇబ్బందులు లేకుండానే అలవాట్లుగా కలిగివుంటాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను పూరించండి.**

1. సంస్కృతి అనగా ________ అని అర్థం.
2. ప్రపంచ ఆచారాలు అనగా మనం ________ తరచూ చేయదగు కృత్యాలు
3. భారతదేశంలో ________లో ఐక్యత కనబడుతుంది.

**II. కింది ప్రశ్నలకు ఒక్కమాటలో జవాలిమ్ము :**

4. సంస్కృతి అనగా నేమి?
5. మీ చుట్టు ప్రక్కల పరిసరంలో వున్న సాంస్క ృతిక వైవిధ్యతకు ఉదాహరణాలు ఇవ్వండి.
6. ఆచార వ్యవహారాలు అనగా నేమి?
7. ఆచార వ్యవహారాలకు ఉదాహరణలివ్వండి.

**III. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులివ్వండి:**

8. ప్రపంచ ఆచారాలు అనగానేమి ? ఉదాహరణలివ్వండి.
9. సాంస్కృతిక వైవిధ్యతను వివరించండి.
10. సంస్కృతి యొక్క గుణలక్షణాలను తెల్పండి.

**IV. కార్యాచరణం**

1. మీ ఊరిలో జరిగే జాతర గురించి పెద్దల ద్వారా సమాచారాన్ని సంగ్రహించి జాతర జరిగే విధానాల పట్టికను తయారుచేయండి.

* * * * * *

© KTBS NOT TO BE REPUBLISHED

భూగోళ శాస్త్రం

అధ్యాయం – 11

# భూమి మన సజీవగ్రహం

**ఈ అధ్యాయంలో అధ్యయనం తరువాత మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- భూమికి ఉన్న వివిధ పేర్లను పరిచయం చేసుకోవడం.
- భూ పరిమాణం మరియు భూమియందలి జల భాగాన్ని తెలుసుకోవడం.
- భూఖండాలు మరియు మహాసముద్రాలను గుర్తించుట.
- అక్షాంశాల, రేఖాంశాల పరిచయం వీటివల్ల కాలం, ఉనికి, దిక్కులు, సమయాలను అంతర్జాతీయ దినాంకాలను నిర్ధారించుట ద్వారా తెలుసుకోవడం.
- ప్రపంచ నైసర్గిక భూపటంలో భూఖండాలు మహాసముద్రాలను గుర్తించడం.

©KTBS NOT TO BE REPUBLISHED

**మనం ఎక్కడ జీవిస్తున్నామో మీకు తెలుసా ?**

మనం భూమిపైన జీవిస్తున్నాం. మన భూమి సూర్యుని నుండి మూడవ గ్రహం సౌర కుటుంబంలోని గ్రహాలలో ఒక్క భూమి మాత్రమే జీవరాశులను కలిగివుంది. భూమి అన్నిరకాల జీవులకు నివాస స్థానంగా ఉంది, ఇది మానవులు, అన్ని రకాల ప్రాణాలకు, వృక్షజాతులకు నివాసస్థానంగా ఉంది. దీనికి కారణం సూర్యుడు భూమికి మధ్యగల అనుకూలకరమైన దూరం ఉష్ణోగ్రత, వాయువులు, వాతావరణం మరియు జలచక్రాలు అందువలననే భూమిని 'సజీవ గ్రహం', విశిష్ట గ్రహం, 'జలావృతగ్రహం', 'నీలిగ్రహం' ఇలా ఎన్నోపేర్లతో పిలుస్తారు.

**భూపరిమాణం, భూభాగం మరియు జల భాగాల పంపకం.**

సౌర కుటుంబలో భూమి ఐదవ పెద్దగ్రహం, భూమి వ్యాసం చంద్రుని వ్యాసం కన్నా సుమారు నాలుగు రెట్లు పెద్దదిగాను మరియు సూర్యుని కన్నా 107 రెట్లు చిన్నదిగా ఉంది.

భూమి మొత్తం భౌగోళిక విస్తీర్ణం 510 మిలియన్ చ.కి.మీ. దీనిలో 361 మిలియన్ చ.కి.మీ. భాగం (70.78%) జలభాగంతో నిండినది. మిగిలిన 149 మిలియన్ చదరపు కిలో మీటర్లు (29.22%)



భూమి

భూభాగంతో విస్తరించబడివుంది. ఇలా భూభాగం, జలభాగం రెండూ అసమానంగా ఉన్నాయి. భూ, జల భాగాల నిష్పత్తి 1:2.43 గా ఉన్నది.

భూమి ఆకారాన్ని 'గోళాకారం' లేదా 'జియాడ్' అని పిలిచారు. ఎందు కనగా ఇది భూమధ్య రేఖ వద్ద ఉబ్బెత్తుగా ఉండి ధృవాల వద్ద నొక్క బడినట్లు చదునుగా ఉంది. అందువలన భూమియొక్క భూమధ్య రేఖ వ్యాసం 12,756 కి.మీ మరియు ఉత్తర, దక్షిణ ధృవాల వద్ద వ్యాసం 12,714 కి.మీ. ఉన్నది. అదేవిధంగా భూమధ్య రేఖ వద్ద భూమి చుట్టుకొలత 40,076 కి.మీ. మరియు ధృవాల చుట్టుకొలత 40,008 కి.మీ. ఉన్నది. వ్యాసంలో 42 కి.మీ. వ్యత్యాసం ఉండటం వల్ల భూమి గోళాకారంగా ఉన్నదని ఋజువు చేస్తున్నాయి.

భూమియందలి భూభాగాన్ని ఖండాలని పిలుస్తారు. భూభాగాన్ని ఏడు ఖండాలుగా విభజించారు. అవి ఆసియా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, అంటార్కిటికా, యూరప్ మరియు ఆస్ట్రేలియా. ఈ ఖండాలు విశాలమైన భూప్రదేశాలు కలిగి ఉన్నాయి. ఇందులో ఆసియా ఖండం అత్యంత పెద్దది, ఆస్ట్రేలియా అత్యంత చిన్న ఖండం. అదే విధంగా భూమి పైవున్న విశాలమైన జల భాగాన్ని మహాసముద్రాలని పిలుస్తారు. భూమిపైగల జలరాశిని నాల్గు మహాసముద్రాలుగా విభజించడమైనది. అవి పసిఫిక్ మహా మహా సముద్రం, అట్లాంటిక్ మహా సముద్రం హిందూ మహాసముద్రం మరియు ఆర్కిటిక్ మహ సముద్రం. మహాసముద్రాలలో మిక్కిలి పెద్దది పసిపిక్ మహా సముద్రం, అత్యంతలోతైనది. మరియు మిక్కిలి చిన్నది ఆర్కిటిక్ మహా సముద్రం ఇది తక్కువ లోత్తైనది.

భూభాగాలు, జలరాశులు, ఉత్తరార్ధగోళం మరియు దక్షిణార్ధగోళంలో సమానంగా విస్తరించలేదు. ఉత్తరార్ధగోళంలో 60% భూభాగం 40% శాతం జలరాశులతో కూడివుంది. అందువల్ల దీనిని ''భూ ప్రధానగోళం'' (భూగోళార్ధం) అని పిలువ బడింది. దీనికి విరుద్ధంగా దక్షిణార్ధగోళం లో 81% శాతం జలరాశి మరియు 19% శాతం భూభాగం కలిగివుంది కావున దీనిని ''జల ప్రధాన గోళం'' (జలగోళార్ధం) అని పిలుస్తారు.

NOT TO BE REPUBLISHED @KTBS

**అక్షాంశాలు – రేఖాంశాలు**

**ఒక ప్రదేశం యొక్క ఉనికి, దిక్కు మరియు అంతరాన్ని ఎలా తెలుసుకుంటారు?**

భూమి గోళాకారంగా ఉంది, అందువల్ల భూమిపైగల ప్రదేశాలను, దిక్కులను మరియు రెండు ప్రదేశాల మధ్యగల అంతరాన్ని గుర్తించడం కష్టసాధ్యం. భూమిపైగల ఒక ప్రదేశం యొక్క నిర్దిష్టస్థానం, ప్రదేశం, అంతరం మరియు దిక్కులను తెలుసుకోవడం కొరకు ఒక ఊహా రేఖాజాల వ్యవస్థను భూపటం లేదా గ్లోబుపైన గుర్తించారు. ఈ ఊహారేఖలు తూర్పు, పడమరలుగా, ఉత్తర దక్షిణలుగా గీయబడ్డాయి. వీటినే అక్షాంశాలు, రేఖాంశాలు అంటారు. దీనినే ''భౌగోళిక నిర్దేశాంకాలు (Geographical Co-ordinates) లేదా భౌగోళిక జాల వ్యవస్థ అని కూడా అంటారు.




ప్రపంచ భౌగోళిక భూపటం

NOT TO BE REPUBLISHED

**అక్షాంశాలు :**

భూ అక్షాన్ని ఆధారంగా చేసుకొని గోళం పై అక్షాంశాలను గీయబడ్డాయి. ఉత్తర దక్షిణ ధ్రువాల మధ్య భాగంలో అక్షానికి లంబంగా భూమధ్య రేఖను గీయడమైనది. ఈ భూమధ్య రేఖకు సమాంతారంగా ఉండునట్లు గోళంపై ఉత్తర దక్షిణంకు గీయబడిన ఊహ రేఖలనే' అక్షాంశాలు (Latitude) అంటారు. భూమధ్యరేఖ గల అత్యంత పొడవైన రేఖ అలాగే ఉత్తరం మరియు దక్షిణానికి ఉన్న అక్షాంశ వలయాలు చిన్నవిగా ఉంటాయి. అనగా 90°లు ఉత్తర మరియు దక్షిణ అక్షాంశాలు బిందువులుగా ఉంటాయి. భూమధ్యరేఖ నుండి ఉత్తర గోళార్ధంలో 90°ల అక్షాంశాలను మరియు దక్షిణార్ధగోళంలో 90° అక్షాంశాలను రచించడమైనది. ఒక అక్షాంశ రేఖ నుండి మరొక అక్షాంశ రేఖ వరకు భూమిపై గల మధ్యదూరం 110.4 కి.మీ. గా వుండును.

**ప్రముఖమైన అక్షాంశాలు :**




**అక్షాంశ, రేఖాంశాల జాలం**

1. 0°ల అక్షాంశ రేఖ – భూమధ్యరేఖ – అత్యంత పొడవైన అక్షాంశరేఖ.
2. 23°.30'ల ఉత్తర అక్షాంశరేఖ – కర్కాటక రేఖ
3. 23°.30'ల దక్షిణ అక్షాంశరేఖ – మకరరేఖ
4. 66°.30'ల ఉత్తర అక్షాంశరేఖ – ఆర్కిటిక్ వలయం
5. 66°.30'ల దక్షిణ అక్షాంశరేఖ – అంటార్కిటికా వలయం
6. 90°ల ఉత్తర అక్షాంశ ం – ఉత్తరధ్రువం
7. 90° ల దక్షిణ అక్షాంశరేఖ – దక్షిణ ధ్రువం

**రేఖాంశాలు :** భూ మధ్య రేఖను సమాంతరగా ఖండిస్తూ ఉత్తర దక్షిణ ధ్రువాలను కలుపుతూ గోళంపై గీయబడిన ఊహారేఖలను "రేఖాంశాలు" (Langitude) అంటారు. రేఖాంశాలలో 0° ల 'ప్రధానమైన రేఖ (గ్రీనిచ్ మధ్యగత రేఖ)' కు తూర్పు మరియు పడమరలకు ఒకే కోణ అంతరంలో గల ప్రదేశాలను కలిపే మరియు భూమధ్య రేఖ పై డిగ్రిలలో కొలిచే ఊహ జనిత రేఖలు.

గోళంపై రేఖాంశాలు అర్ధవృత్తాల శ్రేణులుగా కనిపిస్తాయి. ఇవి ఉత్తర దక్షిణ ధృవాల నుండి భూమధ్య రేఖల అనుసంధిస్తాయి. అన్ని రేఖాంశాల పొడవు ఒకటే అయివుంటాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

రేఖాంశాలను మధ్నాహ్న లేక మెరిడియన్ రేఖ అంటారు. (మెరి–మధ్య, డియన్–దినం) ఎందుకంటే ఒక రేఖాంశం పొడవునా గల అన్ని ప్రదేశాలలో ఒకే సమయంలో మధ్యాహ్న అయివుంటుంది. ఉత్తరార్ధగోళానికి సమీపించే కొద్దీ కొన్ని ప్రదేశాల కాలం చలికాలం మరియు వేసవి కాలాలలో మార్పు చెందుతుంది (Day light saving time).

ఇంగ్లాండ్‌లోని గ్రీనిచ్ మీద సాగిపోయే రేఖాంశాన్ని ప్రధాన రేఖాంశంగా ఎన్నుకోబడింది. దీనిని $0^\circ$ డిగ్రీగా గుర్తించడమైనది. గ్రీనిచ్ రేఖాంశం నుండి తూర్పుకు $180^\circ$ మరియు పడమరకు 180 రేఖాంశాలున్నాయి. మొత్తం 360 రేఖాంశాలు కలిగివుంటాయి. ప్రధాన రేఖాంశ రేఖ నుండి 180 తూర్పు రేఖాంశాలవరకు గల వలయాన్ని పూర్వార్ధగోళం అని, దానికి వ్యతిరేక దిశలో ఉన్న భాగాన్ని పశ్చిమార్ధగోళం అంటారు.

భూమధ్యరేఖ నుండి ధ్రువం వైపుకు వెళ్ళిన కొలది రెండు రేఖాంశాల మధ్యగల అంతరం క్రమేణ తక్కువై పోతుంది. దీనికి కారణం అన్ని రేఖాంశాలు రెండు ధ్రువాల చోట కలుస్తాయి. భూమధ్యరేఖపై రెండు రేఖాంశ రేఖల మధ్య దూరం గరిష్టంగా 111 కి.మీ. కలిగి వుండును.

**రేఖాంశాలు మరియు సమయం :**

రేఖాంశానికి మరియు ప్రామాణిక కాలానికి అవినాభావ సంబంధం కలిగివుంటుంది. భూమితన అక్షం చుట్టూ తిరుగుతూ ఉంటుంది. భూమి తన చుట్టూ తాను ఒక సారి భూభ్రమణం చేయడానికి 24 గంటలు సమయం పడుతుంది. అనగా 360 రేఖాంశాలను చుట్టి తిరగడానికి 24 గంటలు అవసరం. ఒక రేఖాంశం నుండి మరొక రేఖాంశానికి ఉన్న మధ్య సమయ వ్యత్యాసం 4 నిమిషాలు. ప్రతి 15 రేఖాంశాలకు పట్టేకాలం 60 నిమిషాలు అనగా ఒక గంట పడుతుంది. (360 x 4ని. = 1440/ 60 = 24 గంటలు) మనం పశ్చిమ దిక్కు నుండి తూర్ప దిక్కుకు వెళ్ళినట్లు సమయం పెరుగుతూ ఉంటుంది (EGA - East Gain Add) అలాగే తూర్పుదిక్కు నుండి పడమరక వెళ్ళేకొది సమయం తగ్గుతూ ఉంటుంది (WLS-West Lose Subtracts).

**స్థానిక కాలం :** ఒక ప్రదేశం స్థానిక కాలాన్ని ఆ ప్రదేశం యొక్క రేఖాంశము లేదా సూర్యుని స్థానాన్ని అనుసరించి చెప్పగలరు. స్థానిక సమయాన్ని ఆ స్థళం యొక్క స్థానిక రేఖాంశాన్ని, అందులోనూ స్థానిక మధ్యాహ్న రేఖను అనుసరించి వుంటుంది. ఆ ప్రదేశం పై సూర్య కిరణాలు నేరుగా పడినప్పుడు మధ్యాహ్నం 12 గంటలవుతుంది. ఆ మధ్యాహ్న రేఖ గుండా పోయే అన్ని ప్రదేశాలలో ఒకే స్థానిక కాలం ఉంటుంది ప్రతి రేఖాంశం తనదైన స్థానిక కాలాన్ని కలిగివుండును.

NOT TO BE REPUBLISHED @KTBS

**ప్రామాణిక కాలం :**

ఒక ప్రదేశానికి ఇంకొక ప్రదేశానికి మధ్య స్థానిక కాలంలో వ్యత్యాస ముంటుంది ప్రతి ప్రదేశం తనదైన స్థానిక కాలాన్ని అనుసరించుట వల్ల చాలా గందరగోళాన్ని కలిగిస్తుంది. ఈ గందరగోళాన్ని నివారించుటకు అనేక దేశాలు దేశం మొత్తం ఏకరూప సమయాన్ని అనుసరిస్తున్నాయి. ఈ ఏకరూపమైన సమయం ఆదేశం మధ్యగుండా వెళ్ళే రేఖాంశం యొక్క సమయాన్ని అనుసరించి ఉంటుంది లేదా ఆ రేఖాంశం వుండే ప్రధాన నగరం సమయం గావుంటుంది. ఆ సమయాన్ని దేశవు అన్ని భాగాలలోను అనుసరించడం వల్ల దీనిని 'ప్రామాణిక' కాలం (Standard Time) అంటారు.

భారత దేశంలో $82^{0}.30^{1}$ డిగ్రీల తూర్పు రేఖాంశ రేఖను మధ్య రేఖాంశ రేఖ అని నిర్ధారించారు. ఇది ఉత్తర ప్రదేశ రాష్ట్రంలోని ప్రయాగరాజ్ నగరం గుండా సాగి పోతుంది. భారతదేశ కాలం ఈ రేఖాంశాన్ని ఆధారం చేసుకొని ఉండటంవల్ల దీనిని భారత కాలమానం (IST -Indian Standard Time) అంటారు. ఇది గ్రీనిచ్ కాలం కన్నా 5 గంటల 30 నిమిషాలు ముందుంటుంది.

**కాల వలయాలు :** ప్రపంచంలోని కొన్ని దేశాలలో 45 కంటే ఎక్కువ రేఖాంశాలు సాగిపోవడం వల్ల ఒక ప్రదేశం నుండి మరోక ప్రదేశానికి మధ్య 3 నుండి 4 గంటలవరకు వ్యత్యాస ముంటుంది. ఇక్కడ ఒకే ప్రామాణిక కాలం అనుసరించడం సాధ్యం కాదు అందవల్ల మొత్త దేశాన్ని కాల వలయాలుగా విభజించడమైనది. మొత్తం గోళాన్ని 24 కాల వలయాలుగా విభజించడమైనది. ప్రతికాల వలయానికి ఒక గంట మాత్రం వ్యత్యాసం ఉంటుంది. విశాలమైన దేశాలలో అనేక రేఖాంశాలు సాగి పోవుచున్నందువల్ల ఎక్కువ కాల వలయాలు కలగిఉన్నాయి. ఉదాహరణకు రష్యాలో 11 కాల వలయాలు, అమెరికా మరియు కెనడాలలో 5 కాలవలయాలు మరియు ఆస్ట్రేలియాలో 3 కాల వలయాలున్నాయి.

**అంతర్జాతీయ తీదీ రేఖ (IDL - International Day Line) :**

ప్రపంచంలోని కాలాల సమస్య మొదట ప్రామాణిక కాలం ద్వారా ఆ తరువాత కాల వలయాల ద్వారా పరిష్కరించబడింది. అయితే ప్రపంచాన్ని చుట్టువచ్చే ప్రయాణికులకు వారంలో సరియైన తేదీని మరియు రోజులను సరిచేయడానికి ఒక కొత్త సమస్య ఎదురవుతుంది అందువల్ల గ్రీనిచ్ రేఖాంశానికి వ్యతిరేకమైన 180° డిగ్రీల రేఖాంశ ప్రపంచ పర్యటన చేయువారు, తమ అనుకూలం కొరకు వారం, తేదీలను సరిచేసుకోవాల్సిఉంటుంది. ఇది పసిఫిక్ మహాసముద్రం మీదుగా పోయే 180° డిగ్రీల రేఖాంశంపై ఉన్ననూ కొన్ని భూభాగాలను తప్పించుటకు అక్కడక్కడ వంకరగా గీయబడినది. దీనినే '' అంతర్జాతీయ లేదా రేఖ' అంటారు.

@KTBS
NOT TO BE REPUBLISHED

నౌకలలో మరియు విమానాలలో ప్రయాణించేవారు ఈ రేఖను దాటేటప్పుడు, వారం, తేది మార్చు కోవాల్సి ఉంటుంది. ఏదైనా నౌక ఈ రేఖను పడమరనుండి తూర్పుకు దాటినప్పుడు (ఆసియా నుండి ఉత్తర అమెరికా) ఒకే రోజును రెండు సార్లు పొందగల్గుతారు. అదేవిధంగా ఆ రేఖను తూర్పునుండి పడమరకు వైపుకు సాగి పోతున్నప్పుడు (ఉత్తర అమెరికా నుండి ఆసియా) ఒకరోజును తీసివేయాల్సి ఉంటుంది.




**ప్రపంచ కాల వలయాలు – అంతర్జాతీయ తేది రేఖ**

@KTBS
NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను పూరించండి.**

1. భూమియొక్క మొత్తం భౌగోళిక విస్తీర్ణం ________ చ॥కి॥మీ.
2. భూమి ________ ఆకారంలో గలదు.
3. భూమియొక్క భూమధ్యరేఖ మరియు ధ్రువ ప్రదేశాల వ్యాసం ________ మరియు ________ కిలో మీటర్లు.
4. $23^0.30^1$ ల ఉత్తర అక్షాంశరేఖను ________ అని పిలుస్తారు.
5. భారత దేశ ప్రామాణిక కాలమానం ________ రేఖాంశాన్ని పరిగణిస్తారు.

II. **కింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులివ్వండి :**

6. భూమిని 'సజీవ గ్రహం' అని ఎందుకు పిలుస్తారు ?
7. ఉత్తర గోళార్థాన్ని 'భూప్రధానగోళం' అని మరియు దక్షిణ గోళార్థాన్ని 'జలప్రధాన గోళం' అని ఎందుకు పిలుస్తారు?
8. అక్షాంశాలు, రేఖాంశాలు అనగా నేయి?
9. స్థానిక కాలానికి, ప్రామాణిక కాలానికి గల వ్యత్యాసం తెల్పండి.
10. అంతర్జాతీయ తేది రేఖ అనగానేమి?

III. **కింది వాటికి అర్థాలు రాయండి :**

11. విశిష్టం గ్రహం
12. భూపరిమాణం
13. భూమి ఆకారం
14. భూ ఖండాలు
15. ప్రధాన రేఖాంశం
16. భారత దేశపు ప్రామాణిక కాలమానం

IV. **గుర్తుంచు కోవలసిన అంశాలు :**

17. సజీవ గ్రహం
18. భూమధ్యరేఖ
19. ఉత్తర ధ్రువం (అర్కిటిక్ వలయం)
20. అంటార్కిటికా రేఖ
21. కాల వలయాలు
22. అంతర్జాతీయ దిన రేఖ

V. **కార్యాచరణం**

1. రేఖాంశాలు ఆధారంగా తూర్పుసగం (పూర్వార్ధ) గోళం దేశాల మరియు పశ్చిమార్ధ గోళాల దేశాలను పట్టీచేయండి.

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 12

# శిలావరణం

K9L6E4

**ఈ అధ్యాయం అభ్యసనం తర్వాత మీరు ఈ క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- శిలావరణం అర్థం, ప్రాముఖ్యతను తెలుసుకోవడం.
- భూ అంతర్భాగ నిర్మాణం మరియు సంయోజనాల గురించి అర్థం చేసుకోవడం.
- శిలల నిర్మాణం మరియు వాటి పరిచయం
- భూ అంతర్భాగం శక్తులైన అగ్ని పర్వతాలు, భూకంపాలు వీటికి గల కారణాలు వాటి పరిణామాల గురించి తెలుసుకోవడం.
- భూమి బాహ్య అంశాలైన ఉష్ణోగ్రత, పవనాలు, వర్షం, నదుల మహత్వాన్ని తెలుసుకోగలరు.
- అంతర్జలం అర్థం మరియు ప్రాముఖ్యతను తెలుసుకోవడం.

©KTBS NOT TO BE REPUBLISHED

**అర్థం మరియు ప్రాముఖ్యత :**

భూమిలో అత్యంత పై భూగంలోని ఘనరూపంలోగల పొరను శిలావరణం అని అందురు. ఇది భూఖండాల మీద ఎక్కువ మందంగా ఉండి, సముద్రాల అడుగున పలచగా ఉంది. శిలావరణంలో రాళ్ళు, ఖనిజాలు, లవణాలు ఉండే మందపాటి మట్టిపొరవుంటుంది. వాతావరణం మరియు జలావరణం సహాయంతో శిలావరణంలో అన్నిరకాల జీవులు నివశిస్తున్నారు. భూఖండాలు కూడా శిలావరణంలోని భాగాలే వీటిలో పర్వతాలు, పీఠభూములు మైదానాలు వివిధరకాల భూస్వరూపాలు కనబడతాయి.

**భూ అంతర్భాగం నిర్మాణం మరియు సంయోజనం :**

**భూ అంతర్భాగంలో ఏమున్నదో మీకు తెలుసా?**

మన భూగ్రహం 460 కోట్ల సంవత్సరాల కంటే ప్రాచీనమైనది. నిరంతరంగా భౌతిక మార్పులు జరుగుతూ వచ్చింది. మానవుడు ఈ మార్పును అర్థ చేసుకోవడానికి మరియు భూ అంతర్భాగం గురించి ఎక్కువుగా తెలుసుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నాడు. ఇప్పటి వరకు అనేక అధ్యయనాల వల్ల భూమియొక్క అంతర్భాగంలోని 10 నుండి 12 కి|| మీ|| గలలోతు వరకు గల భూమిలోని వస్తువుల గురించి ప్రత్యక్షంగా తెలుసుకోగలిగాడు. మరింత లోతుకు పోయిన కొలది ఉష్ణోగ్రత పెరుగుతూ వున్నందునా (ప్రతి 32 మీటర్లకు $1^\circ$ సెంటీగ్రేడ్) ఎక్కువ తెలుసుకోవడానికి సాధ్యంకాలేదు.

భూ అంతర్భాగం నిర్మాణం గురించి తెలుసుకోవడానికి పరోక్ష విధానాలను అవలంభించారు అవి ఏవనగా, భూకంపం తీవ్రత, అగ్నిపర్వతాల ద్వారా వెలువడు వస్తువులు, వేడినీటి బుగ్గలు మొదలైనవి. భూ అంతర్భాగం అనేక రూపాల్లో అనేక పదార్థాలను కలిగివుంటుంది. ఈ పదార్థాల సాంద్రత, రసాయన సమ్మేళనాలు మరియు భౌతిక రూప ఆధారంగా భూ అంతర్భాగాన్ని 3 వలయాలుగా విభజించవచ్చు. అవి 1. భూపటలం, 2. భూ ప్రావారం (మ్యాంటిల్ వలయం) 3. కేంద్రమండలం.



భూ అంతర్భాగం

**1. భూపటలం : (Crust)** ఇది భూ అంతర్భాగంలో అత్యంత పై పొర. ఇది సిలికా, అల్యూమినియం మరియు మెగ్నీషియం లను కలిగి ఉంది. దీనిని సామాన్యంగా 'శిలావరణం' అని పిలుస్తారు. ఈ వలయం 60 కి॥మీ లోతువరకు విస్తరించింది. ఈ వలయం పైభాగం తేలిక పాటి వస్తువులతో కూడివుంది. వీటిలో సిలికా, అల్యూమినియంల ప్రమాణం ఎక్కువ అందువల్ల ఈ భాగాన్ని ''సియాల్ (Sial) అని పిలుస్తారు. దీనిని 'భూఖండములపైపొర' అనికూడా అంటారు. దీని కింది భాగం 'సిలికా' మెగ్నీషియంలను కలిగి ఎక్కువ సాంద్రత కలిగి ఉంది. దీనిని 'సిమా' (Sima) అని పిలుస్తారు. కొన్ని సార్లు దీనిని 'సాగర వలయపు పైపొర' అంటారు.

**2. మ్యాంటల్ వలయం: (భూప్రావారం) (Mantle)** ఇది భూమి రెండవ మధ్యభాగపు పొర. భూ ప్రావారం భూ పైభాగం నుండి సుమారు 2900 కి॥మీ వరకు లోపు ఉంటుంది. దీనిలో అన్ని పదార్థాలు పాక్షికంగా ద్రవ పదార్థంలో ఉంటాయి. దీనినే 'శిలారసం' (మాగ్నా) అని పిలుస్తారు. మ్యాంటల్ వలయం ఎక్కువ సాంద్రత కలిగిన కఠిన శిలావస్తువులతో కూడి ముఖ్యంగా ఖనిజాలను సమృద్ధిగా కలిగివుంది. ఇవి ఏవంటే మెగ్నీషియం, ఇనుము, మ్యాంటిల్‌లో రెండు భాగాలున్నాయి, అవి ఎ) మ్యాంటల్ పైపొర లేదా ''ఎస్తేనో స్ఫియర్' (Asthenosphere) అని ఇది పాక్షిక ద్రవరూపంలో ఉండును. బి) మ్యాంటల్ కింది పొర లేదా 'మెసొస్ఫియర్' (Mesosphere) అని పిలుస్తారు. ఇది ఘన రూపంలో ఉండును.

భూపటలం, మ్యాంటల్ రెండూ కలిసే వలయాన్ని మోహోరేవిసిక్ లేదా మోహో వలయం అంటారు. అదే విధంగా మ్యాంటిల్, కేంద్ర మండలను వేరుచేసే సరిహద్దులను 'గుటెన్ బర్గ్ సీమా వలయం'' అంటారు. దీని పైన లేదా క్రింద శిలలు రసాయనిక మిశ్రమాలతో కూడి ఉంటాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

**3. కేంద్రమండలం: (కేంద్రవలయం)** : ఇది భూమి అత్యంత లోపలి భాగం ఇది భూమిపై భాగం నుండి 6371 కి.మీ.లోతు వరకు ఉంటుంది, కేంద్ర మండలం నికెల్ (Ni) ఇనుము (Fe) వస్తువులతో కూడివుంది. అందువలన కేంద్రవలయాన్ని 'నిఫె'(Nife) అనికూడా పిలుస్తారు కేంద్రవలయాన్ని రెండు ఉప వలయాలుగా విభజించబడినది. అవి a) ఉపరితల కేంద్రం – ఇది పాక్షికంగా ద్రవ రూపంలో ఉండును. b) లోపలి కేంద్రం – ఇది ఘన రూపంలో ఉండును.

ఇది మీరు తెలిసుండనీ

**ప్రపంచంలోని అత్యంత లోత్తైన గని ప్రదేశాలు**

**1. కోలా చాలా లోత్తైన గొట్టపు రంధ్రం :** రష్యాలోని కోలా పర్యాయ ద్వీపపు మురమాన్స్క్ సమీపంలోని వైజ్ఞానిక పరిశోధనా లోతు కొరత ప్రణాళికలో భాగంగా ఈ రంధ్రాన్ని త్రవ్వడమైనది (1989). అది భూమి మీద సహజంగా త్రవ్వబడిన లోతైన భాగం – 12, 262 మీ.

**2. టౌ టోన్ గని :** దక్షిణాఫ్రికాలోని బంగారు గని అది ప్రస్తుతం ప్రపంచంలోని అత్యంత లోతైన గని (3.9 కి.మీ).

3. భారతదేశ కర్నాటకలోని కె.జి.ఎఫ్. లోగల చాంపియన్ రీఫ్ బంగారు గని సుమారు 3.2 కి.మీ. ల లోతైన గని.

@KTBS NOT TO BE REPUBLISHED

## శిలలు (Rocks)

శిలలు వివిధ రకాల ఖనిజాలతో కూడిన కఠిన వస్తువులు. ఇవి శిలావరణంలో సహజంగా ఘన రూపలో ఉండి అకర్బనీయ (Inorganic) పదార్థాలను కలిగి ఉండును అందువలన శిలలను ఖనిజాల మిశ్రమాలు అని కూడా అంటారు. ఈ శిలలు వివిధ నైసర్గిక ప్రక్రియల వల్ల నిర్మితమై ఉండటంవల్ల వీటిని 3 విధాలుగా విభజించడమైనది. అవి అగ్నిశిలలు, అవక్షేపణశిలలు, రూపాంతర శిలలు.

**1. అగ్ని శిలలు (Igneous Rocks) :** అగ్నిశిలలను ఆంగ్లభాషలో 'ఇగ్నియస్ రాక్స్' అని పిలుస్తారు. ఇగ్నియస్ అనగా అగ్గి అని అర్థం. ఇది ల్యాటిన్ భాషలోని 'ఇగ్గిస్' లేదా సంస్కృతం భాషలోని 'అగ్ని' అనే పదం నుండి వచ్చింది. అగ్నిశిలలు భూమి యొక్క అంతర్భాగం నుండి శిలాద్రవం పైకి చిమ్మి భూమి పైభాగాన చల్లబడి ఘనీభవించడంద్వారా అగ్నిశిలలు ఏర్పడుతాయి. అగ్నిశిలలు మొదట ఏర్పడటం చేత వీటిని ప్రాథమిక శిలలుగా పిలుస్తారు. అగ్ని శిలలో కింద చూపిన విధంగా రెండు రకాలుగా ఉంటాయి.




**అంతర్గమ అగ్నిశిలలు** : శిలాద్రవం లేక మాగ్మా భూపైభాగానికి రాజ ముందే రాక ముందే చల్లారి ఘనీభవించి నిధానంగా అంతర్గమ శిలలు లేక అంతరాగ్ని శిలలుగా ఏర్పడతాయి. ఈ శిలలు మందమైన స్పటికతో కూడి ఉంటాయి. భూమిలోపల ఎక్కువ లోపులో ఉంటాయి. ఉదా: గ్రానైట్, డయోరైట్, గ్యాబ్రో మొదలైనవి.

**మొజాయిక్ అగ్ని శిలలు** : అగ్ని పర్వతాల నుండి వెలువడిన లావా భూమిపైన క్రమంగా ఘనీభవించడం వల్ల ఈ శిలలు ఏర్పడతాయి. ఈ శిలలు సామాన్యంగా చిన్న స్పటికాలతో కూడివుండి గాజు లాగా సున్నితంగా ఉంటాయి. ఎందుకనగా లావా ద్రవం భూమిపైనా చాలావేగంగా చల్లబడి ఘనీభవించి శిలలుగా మారుతాయి. ఉదా : బసాల్ట్, ఆండె సైట్.



@KTBS NOT TO BE REPUBLISHED

శిలాచక్రం

శిలావస్తువులు భూమిలోపలి ద్రవం లేదా పాక్షిక ద్రవరూపంలో ఉన్న శిలా వస్తువులను ''మాగ్మా'' అనియు బయటకు వచ్చిన శిలా వస్తువును ''లావా ద్రవం'' అంటారు.

**2. అవక్షేప శిలలు (Sedementary Rocks) :** ఇది ఆంగ్లభాషలోని 'సెడిమెంటరీ లేదా ల్యాటిన్ భాషలోని 'సెడిమెంటమ్' అనే పదం నుండి వాడుకకు వచ్చింది. శిలల ముక్కలు గాలిద్వారా, నీటిద్వారా మరియు హిమం మొదలగు కృత్యాల ద్వారా ఏర్పడుతాయి. ఇవి అగ్ని శిలలను ముక్కలు ముక్కలుగా శిథిలమై సమిసిపోతాయి. పగిలిన శిలా ముక్కలు సాగిపోయి కొన్ని

ప్రదేశాలలో ఏర్పడివుంటాయి. ఇవి పొరల రూపంలో నిర్మాణమై ఉండటంవల్ల అవక్షేప శిలలను, పొరల శిలలు అని పిలుస్తారు. అపేక్షక శిలలు, అగ్నిశిలలు తర్వాత ఏర్పడుట వలన వీటిని ద్వితీయ శిలలు అని కూడా పిలుస్తారు. సామాన్యంగా ఇవి సముద్రం, సాగరం మొదలగు జలరాశులలో క్రమేణ నిర్మితమై ఉండటం ద్వారా వీటిని 'జల శిలలు' అని కూడా అంటారు. వీటి నిర్మాణంలో నీరు ముఖ్య పాత్రవహించును. అవక్షేప శిలలను రెండు రకాలుగా విభజించవచ్చు. అవి ఏవనగా భౌతిక చర్యవల్ల ఏర్పడిన అవక్షేపశిలలు, రసాయనిక చర్యవల్ల ఏర్పడిన అవక్షేప శిలలు.




i) **భౌతిక చర్యవల్ల ఏర్పడే శిలలు:** శిలల శిథిలీకరణం వికోశీకరణం వల్ల ఏర్పడిన శిలల ముక్కలతో ఇవి ఏర్పడుతాయి ఉదా: ఇసుక శిలలు, మృత్తికా శిలలు.

ii) **రసాయనిక క్రియవల్ల ఏర్పడే అవక్షేప శిలలు:** లవణాంశాలతో కూడిన నీరు ఉష్ణాంశవల్ల భాష్పీకరణ చెంది రసాయానిక చర్యల వల్ల ఈ శిలలు ఏర్పడుతాయి. ఉదా: జిప్సం, రాతిఉప్పు.

iii) **జైవిక (సేంద్రీయ) క్రియవల్ల ఏర్పడే అవక్షేప శిలలు:** జంతు వృక్షసంబంధ అవశేషాలు వ ఒట్టిలో చేరి గట్టిగా శిలలు రూపాంతరం చెందడం వల్ల ఈ శిలలు ఏర్పడుతాయి. ఉదా: సున్నపురాయి, బొగ్గు.

**3. రూపాంతర శిలలు (Metamorphic Rocks) :** అగ్నిశిలలు మరియు కఠిన శిలలు అత్యధిక ఉష్ణం మరియు పీడనం వల్ల మార్పు చెందడం వల్ల 'రూపాంతర శిలలు' ఏర్పడుతాయి.

ఉదా :

| | |
|---|---|
| గ్రానైట్ –> నీస్ | ఇసుకశిలలు –> స్పటిక శిలలు |
| బసాల్ట్ –> శిస్ట్ | నేలబొగ్గు –> గ్రాఫైట్ |
| సున్నపురాయి –> అమృతశిలలు (పాలరాయి) | గ్రాఫైట్ –> వజ్రం |

NOT TO BE REPUBLISHED @KTBS

రూపాంతర శిలలు అత్యంత కఠిన మైన శిలలు. ఇవి విలువైన ఖనిజాలను మరియు అమూల్యమైన రత్నాలు రాళ్ళను కలిగివుంటాయి. ఉదా : వజ్రపురాళ్ళు, రూబి, ఎమరాల్డ్ మొ.

### భూకవచపు శక్తులు

భూమి రెండు రకాల శక్తులు కలిగివుంది ఈ శక్తులు భూమి పైభాగం మరియు స్వరూపం మీద ప్రభావం చూపిస్తాయి. అవి ఏవనగా అంతర్భాగం లేదా అంతర్జనిత శక్తి (Internal or Indogenic force) మరియు బాహ్యశక్తి లేదా బహిర్జనిత శక్తి (External or Exogenic force).

**అంతర్జనిత లేదా అంతర్భాగ శక్తులు :**

ఇవి భూమి లోపలి లేక అంతరిక శక్తులు భూమి పైభాగపు స్వరూపాలు నిధానంగా మార్పు చెందుతాయి. ఉదా : అగ్ని పర్వతాలు, మరియు భూకంపాలు.




అగ్నిపర్వతం నిర్మాణం

**అగ్ని పర్వతాలు (Volcanoes)**

భూమిపై పగళ్ళు లేక రంధ్రాలు లేక ద్వారాలు ఏర్పడి దాని ద్వారా భూమియొక్క అంతర్భాగం నుండి శిలాద్రవం పెల్లుబికి బయటికి వెలువడే దానిని ''అగ్ని పర్వతం'' అంటారు. భూపటలం నుండి నేరుగా చాలా లోతులో వుండే శిలాద్రవం స్థలానికి అనుసంధానం ఏర్పరచే రంధ్రాలను ద్వారాలు అంటారు. దీని ద్వారా శిలాద్రవం, శిలాముద్దలు, బూడిద, లావాద్రవం, నీటి ఆవిరి, అగ్నిజ్వాలాలు మరియు ఇతర వాయువులు భూమి అంతర్భాగం నుండి బయటికి వెలువడుతాయి.

గరాటు ఆకారంగా ఉన్న అగ్ని పర్వతాల ముఖద్వారాన్ని అగ్నికుండం అని అంటారు లోత్తైన విస్తారమైన అగ్నిపర్వతపు ద్వారాన్ని కాల్డెరా(**Caldera**) అంటారు.

**అగ్నిపర్వతాల రకాలు : (Volcanoes)**

అగ్ని పర్వతాలు వాటి క్రియాశీలతను ఆధారంగా చేసుకొని మూడు విధాలుగా విభజించారు.

**క్రియాశీల అగ్నిపర్వతాలు : (Active Valcanoes)**

ఇవి పై నుండి పై భాగాన విస్ఫోటనం చెంది లావాద్రవం, వాయువులు, బూడిద మొదలగు వాటిని బయటికి వెదజల్లుతుంది. దీనిని ''క్రియాశీల అగ్నిపర్వతాలు'' అంటారు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1350 క్రియాశీలమైన అగ్నిపర్వతాలున్నాయి. ఉదా : ఫిలిపైన్స్ ద్వీపంలోని పినాటుబో,

NOT TO BE REPUBLISHED @KTBS

ఇటలిలోని స్ట్రాంభోలి మరియు ఎట్నా, యు.ఎస్.ఎ. లోని సెయింట్ హేలీనా, హవాయి ద్వీపం లోని మౌనలోన మొదలగునవి.

**నిద్రాణ అగ్ని పర్వతాలు : (Dormant Volcanoes)**

ఒకసారి పేలి బద్దలై తర్వాత చాలా కాలం వరకు క్రియాశీలంగా లేక నిద్రాణంగా ఉండి తిరిగి క్రియాశీలంగా మారే అగ్ని పర్వతాలను 'నిద్రాణ అగ్నిపర్వతాలు' అంటారు. ఉదా: ఇటలీలోని మౌంట్ వెసూవియస్, జపాన్‌లోని ఫ్యూజియామా, ఇండోనేషియాలోని క్రకటోవ, టాంజేనియాలోని కిలిమంజారో మొదలైనవి.

**లుప్త మైన అగ్నిపర్వతాలు (Extinet Volcanoes)**

ఇవి పురాతన కాలంలో క్రియాశీలంగా ఉండి తర్వాత ఎటువంటి కార్యశీలత లేని వాటిని లుప్తమైన అగ్నిపర్వతాలు అంటారు.

ఉదా : అర్జెంటీనాలోని అకాంకగువ, టాంజేనియా లోని గోరాంగోరో, స్కాట్లాండులోని ఆర్థర్ సెట్ మొదలగునవి.

NOT TO BE REPUBLISHED @KTBS

**మీకివి తెలిసుండనీ !**

**ప్రపంచంలో ప్రసిద్ధమైన అగ్నిపర్వతాలు**

1. మౌంట్ వెసువియస్ – (ఇటలీ)
2. క్రకటోవ (ఇండోనేషియా)
3. మౌంట్ పీలే (వెస్ట్ ఇండీస్)
4. మౌంట్ ఫ్యూజియామా అగ్నిపర్వాతాన్ని జపానీయులు దేవుడిగా పూజిస్తారు.

**అగ్నిపర్వాతాలునుండి వెలువడే వస్తువులు:**

అగ్నిపర్వతాల నుండి మూడురకాల వస్తువులు బయటకు వెదజల్లుతాయి అవి ఏమనగా

**ఘనవస్తువులు :** అగ్నిపర్వతపు రాళ్ళు, ధూళి, బూడిద

**వాయు పదార్థాలు :** గంధకం, హైడ్రోజన్, కార్బన్‌డై ఆక్సిడ్, నీటి ఆవిరి మొదలగునవి.

**ద్రవ వస్తువులు :** లావాద్రవం.

**అగ్నిపర్వతాలు వ్యాప్తి :**

ప్రపంచంలోని అనేక ప్రదేశాలలో అగ్నిపర్వతాలు సంభవిస్తూ ఉంటాయి. ద్వీపాలు, పర్వతశ్రేణులు మరియు భూఖండాలలోని పీఠభూములలో కనబడతాయి. అగ్నిపర్వతాలు కనిపించే ప్రముఖ ప్రదేశాలు ఏవనగా :

**1) పసిఫిక్ అగ్ని పర్వత వలయం :** పసిఫిక్ సముద్ర తీర ప్రాంతాలలో అనగా ఫిలిప్పెన్, జపాన్, యు.ఎస్.ఎ., మధ్య అమెరికా, దక్షిణ అమెరికా మొదలగు ప్రదేశాలలో అగ్ని పర్వతాలు కనిపిస్తాయి.

**2) మధ్య అట్లాంటిక్ వలయం :** ఐస్‌ల్యాండ్ వెస్ట్‌ండీస్, ద్వీపాలు.

**3) మధ్య భూఖండ వలయం :** ఇటలీ, స్పెయిన్, ఫ్రాన్స్, గ్రీస్, టర్కి, మొదలగునవి.

## భూకంపాలు : (Earthquakes)



భూకంప క్రియలు

భూమి ఉపరితలం నందు సంభవించే ప్రకంపనల వల్ల ఉద్భవించే కంపనలనే 'భూకంపం' అంటారు. భూపటలంలోని శీఘ్ర చలనం వల్ల భూపటలం లేదా మ్యాంటల్ పొరలలో ఇవి సంభవిస్తాయి. భూకంప తీవ్రత భూకంప అధికేంద్రం సమీపంలో గరిష్టంగా ఉంటుంది. అధికేంద్రం నుండి దూరం వెళ్ళిన కొద్ది కంపనాల తీవ్రత తగ్గుతూ ఉంటుంది. భూకంప నాభి భూమి ఉపరితలం సమీపంలో ఉండే భూకంప అలలు ప్రభలంగా ఉండి తీవ్ర పరిణామాల్ని కలిగిస్తాయి.

భూ అంతర్భాగంలో ఏర్పడే భూకంప ఉధ్భవస్థానాన్ని 'భూకంప నాభి కేంద్రం లేదా భూకంప అంతరకేంద్రం అంటారు. భూకంప నాభి నుండి లంబకోణంలో గల భూ ఉపరితల స్థళాన్ని భూకంప బాహ్యకేంద్రం అంటారు.

భూకంపాల గురించి వైజ్ఞానిక అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'భూకంపశాస్త్రం' (Seismology) అని అంటారు. భూకంప అలలు, ప్రారంభ ప్రదేశం, సమయం, వేగం మరియు దిక్కును నమోదు చేసే ఉపకరణాన్ని భూకంప లేఖిని (Seisonography) అంటారు.

**భూకంపాలు సంభవించడానికి కారణాలు :**

**భూరచనా కారణాలు :** భూపటలం అనేక పెద్ద చిన్న శిలా ఫలకాలతో కూడిఉంది. ఈ ఫలకాల అంచులు చలనాల స్థలాలై, భూకంపాలు సంభవించే మూల స్థంభాలయ్యాయి. (ఫసిఫిక్ సాగరం యొక్క చుట్టు ప్రక్కల వలయాలు)

**అగ్నిపర్వతపు సంబంధ కారణాలు :**

అగ్నిపర్వతపు వాయువులు పేలడం ద్వారా 'భూకంపాలు' ఏర్పడుతాయి. (ఇండోనేషియాలోని క్రకటోవ అగ్నిపర్వతాలు)

**విరూపక కారణాలు :** భూమి లో గల శిలా పలకాల వ్యత్యాసాల ద్వారా అనేక రకాలుగా కనిపిస్తాయి. అవి స్థానభ్రంశం, భూమి క్రుంగిపోవడం భూశిలా పొరలు పై భాగానికి లేదా అడుగుభాగానికి జరగడం జరుగుతుంది. దీనిద్వారా చాలా పొడవునా బీటలు ఏర్పడుతాయి. ఈ విధంగా శిలాఫలకాలు చలించడం ద్వారా భూకంపాలు ఏర్పడుతాయి (అమెరికాలోని క్యాలిఫోర్నియాలో ఉన్న స్యాన్‌యాండ్రియాస్ స్థాన భ్రంశ ప్రదేశం.)

© KTBS NOT TO BE REPUBLISHED

**మానవ నిర్మిత కారణాలు :** మానవుడు ప్రకృతిలో చేపట్టే అనేక కార్య కలాపాలవల్ల కూడా భూకంపాలకు కారణములవుతాయి అని ఏమనగా విచ్చలవిడిగా గనుల త్రవ్వకం, బహుళార్ధక సాధక ప్రాజెక్టుల నిర్మాణం మరియు అణు పరీక్షలు చేయడం మొదలగునవి.

**భూకంప తరంగాలు :**

భూకంప నాభి నుండి భూకంప తరంగాలు ఏర్పడి అక్కడి నుండి వృత్తాకార మార్గంలో తరంగాల రూపంలో భూ బాహ్యకేంద్రం వైపు ప్రవహిస్తాయి. ఇవి మూడు రకాలుగా ఏర్పడతాయి అవి

1. **ప్రాథమిక తరంగాలు :** ఇవి భూకంప నాభి నుండి భూకంప అధికేంద్రానికి మొదటగా చేరుకుంటాయి. ఇవి అత్యధిక వేగంతో చలిస్తాయి మరియు ఘన, ద్రవ వాయు స్థితులలో చలిస్తాయి.

2. **ద్వితీయ తరంగాలు :** వీటిని 'అడ్డ తరంగాలు' (Transverse) అని కూడా అంటారు. ఇవి ద్రవ పదార్థాలుగా చలించగలవు. ఇవి ప్రాథమిక తరంగాల తర్వాత భూకంప అధికేంద్రాన్ని చేరుకుంటాయి.

3. **ఉపరితల తరంగాలు :** వీటిని ధీర్ఘతరంగాలు అని కూడా అంటారు. ఇవి అత్యంత ప్రభావం చూపే హానికారక తరంగాలు. ఇవి భూ ఉపరి తలంపై అత్యంత నష్టానికి కారణాలవుతాయి.

| |
|---|
| భూకంప తీవ్రతను, ప్రమాణాన్ని రిక్టర్ స్కేలుతో కొలుస్తారు. |

భూకంపాలు అత్యంత వినాశకానికి దారితీస్తాయి. వీటివల్ల అపారమైన ప్రాణ నష్టం మరియు ఆస్థి నష్టానికి లోనవుతాయి. వీటివల్ల ఏర్పడే భూమి కృంగిపోవడం, ఆకస్మికంగా ఏర్పడే ప్రవాహాలు మొదలగు వాటి ద్వారా అపారమైన మానవ సంపద కట్టడాలు, వంతెనలు, రోడ్లు మరియు రైలు మార్గాలు ధ్వంసమవుతాయి.

**సునామి (Tsunami) :** సముద్రాలు మరియు మహాసముద్రాల అడుగు భాగాన భూకంపాలు సంభవించినపుడు సముద్రపు భీకర అలలు అత్యంత ఎత్తుగా తీరానికి చేరుతాయి వీటినే 'సునామి' అని పిలుస్తారు. ఇది జపాన్ భాష యొక్క పదం. దీని అర్థం తీరానికి వచ్చే అత్యంత ఎత్తైన కెరటాలు. (బందరు అలలు)

**మీ కివి తెలుసుండనీ:**

1. సా.శ. 2004 డిసెంబర్ 26న సునామి అలలు, భారత దేశం, ఇండోనేషియా, థాయ్‌లాండ్, శ్రీలంక మొదలైన దేశాల తీరాన్ని కోలుకోలేని అపారమైన నష్టాన్ని కలిగించాయి.
2. సా.శ. 2011 మార్చి 11 న సునామి అలల వల్ల జపాన్ దేశపు ఫుకుషియా, సెండై, మీయాగి మొదలైన ప్రదేశాలను అలల తాకిడికి అపారమైన నష్టాన్ని చేశాయి.
3. భారత దేశంలోని కొన్ని భూకంప కేంద్రాలు ఏవనగా గౌరిబిదనూరు, కోడైకెనాల్, పూనా, హైదరాబాదు. మరియు డెహ్రాడూన్.

NOT TO BE REPUBLISHED ©KTBS

**భూకంపాల వర్గీకరణ :** భూకంపాల వర్గీకరణ క్రింది విధంగా ఉన్నాయి :

- పసిఫిక్ మహాసముద్రం చుట్టూవున్న తీర ప్రాంతం ఇది న్యూజిల్యాండ్, పిలిపైన్స్, యు.ఎస్.ఎ. జపాన్, పెరూ మొదలగునవి.
- మధ్యదరా సముద్రం చూట్టూవున్న తీర ప్రాంతాలు
- భారతదేశపు హిమాలయ పర్వత ప్రదేశాలు (శివాలిక్ ప్రాంతం)




**భూకంపాలు మరియు అగ్ని పర్వత ప్రదేశాలు**

@KTBS NOT TO BE REPUBLISHED

**బాహ్యాశక్తులు** (Exogenic Forces)

బాహ్యాశక్తులు భూమి పైన గల సహజ శక్తులు. ఇవి తమ చర్యలవల్ల భూమి ఉపరితలం స్వరూపాలను మారుస్తాయి. ఈ బాహ్యాశక్తులేవనగా ఉష్ణోగ్రత, పవనాలు, వర్షపాతం, హిమ వృష్టి, నదులు, హిమ నదులు, గాలులు మొదలైనవి.

**శిథిలీకరణం :** శిలలు పగలడం మరియు క్షీణించే సహజ ప్రక్రియే శిథిలీకరణం అంటారు. ఇది వాయు మండలంలోని ఉష్ణోగ్రత, వర్షం గాలి మొదలైన వాటివల్ల జరుగుతూ ఉంటాయి. **శిథిలీకరణ రకాలు ఏవనగా.**

**1. భౌతిక శిథిలీకరణం :** శిలలు ఎటువంటి రసాయనిక మార్పులు లేకుండానే పగిలి, ముక్కలుగా మరియు క్షీణించిపోయే క్రియనే "భౌతిక శిథిలీకరణం" అంటారు. ప్రముఖమైన భౌతిక శిథిలీకరణ క్రియలు ఏవనగా కణాల విభజన, శిలల విభజన పొరల విభజన మొదలగునవి. భౌతిక శిథిలీకరణానికి ఉష్ణోగ్రత, వర్షం, గాలి, హిమం మొదలగునవి ప్రధాన కారణాలుగా ఉంటాయి.

**2. రసాయనిక శిథిలీకరణం :** రసాయనిక శిథిలీకరణలో వర్షపు నీరు వాతావరణంలోని వాయువులలో చేరి శిలలను పగలగొట్టి నశింప చేస్తుంది మరియు శిలలు విస్ఫోటనం చెందును. ఈ శిథిలీకరణానికి కారణం ఏవనగా శిలలోని ఖనిజాల సంయోగం చెంది మార్పు జరుగుతాయి రసాయనిక శిథిలీకరణంలో నాలుగు విధాలున్నాయి.

**1. ఆక్సిడేషన్ (Oxidation) :** ఆక్సిజన్‌తో కూడిన వర్షపు నీరు కొన్ని ఖనిజాలపై ప్రభావం చూపిస్తుంది. దీనివలన శిలలు నశిస్తాయి. ప్రత్యేకంగా ఇనుము ఇనుప ఆక్సైడ్ అవుతుంది.

**2. కార్బోనేషన్ (Carbonation) :** కార్బన్‌తో కూడిన వర్షపు నీరు సున్నపురాయిపై పడినపుడు శిలలోని కాల్షియం కార్బనేట్లను వర్షపు నీటిలోని కార్బన్ డై ఆక్సైడును గ్రహించి క్యాల్షియం బై కార్బోనేట్‌గా మారుతుంది.

**3. హైడ్రేషన్ (Hydration) :** ఈ క్రియలో కొన్ని రకాల ఖనిజాలలోని కణాలు నీటిని గ్రహించడం ద్వారా ఉబ్బి పొడి రూపంలో క్రమంగా నశిస్తాయి. ఫెల్స్పర్ ఇది స్ఫటికాలతో ఏర్పడిన ప్రముఖ శిల.

**4. ద్రావణీకరణం (Solution) :** వర్షపునీరు కొన్ని రకాల శిలలను కరిగించి ద్రవీకరిస్తాయి. ఉదా: జిప్సం, ఉప్పు, ఫాస్ఫేట్ మొదలైనవి.

**3. జైవిక శిథిలీకరణం (Biological Weathering)**

వృక్షజాతులు, జంతుజాతులు, మానువుని వలన శిలలు పగిలి ముక్కలై పోవడాన్ని ‘‘జైవిక శిథిలీకరణం అంటారు. దీనిలో భౌతిక మరియు రసాయనిక క్రియలు రెండింటిలోను శిథిలీకరణం జరుగును.

**వృక్షజాతులు –** వృక్షాల వేర్లు పెరిగి పెద్దవిగా మారడంవల్ల శిలలు పగిలి ముక్కలవుతాయి.

**జంతు జాతులు –** కలుగు (రంధ్రం) లలో నివశించు జీవులు, ఎలుకలు, వానపాము, మొదలైనవి.

**మానవ జీవి –** గనుల త్రవ్వకం, క్వారీలు తీయుట భవన నిర్మాణ పనులు మొదలగునవి.

## వికోషీకరణం (నేలకోరివేత) (Denudation)

**వికోషీకరణం క్రియలకు కారణాలు :** వివిధ రకాలైన ప్రకృతి శక్తులు భూమిపై పొరను హరింప చేసే ప్రక్రియనే ‘‘వికోషీకరణం’’ లేదా నేలకోరివేత అని అంటారు. భూమిని హరించిచేయబడే శక్తులేవనగా నదులు, ప్రవాహాలు, హిమనదులు అంతర్జలాలు, పెనుగాలులు, పవనాలు మరియు సముద్రపు అలలు ఇవన్నియూ హరింపచేయుట రవాణా చేయుట, ప్రోగు చేయుట వల్ల భూమి ఉపరితలంపై విశిష్టమైన ఎన్నో భూస్వరూపాలను ఏర్పరుస్తాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

**నది :**

తన జన్మస్థానం నుండి ముఖద్వారం వరకు ప్రవహించే మంచినీటి జలధారాన్నే మనం 'నది' అని అంటాం. ప్రవహించే నది భూ ఉపరితలంపై విశాల ప్రదేశంలో వికోషీకరణ జరపటంలో ముఖ్యపాత్ర వహిస్తుంది. సామాన్యంగా నదులు నీటి బుగ్గలు, హిమనదులు మరియు వర్షపు నీటివల్ల పుట్టి ప్రవహిస్తాయి. నదియొక్క జన్మస్థానం నుండి ముఖద్వారం వరకు ప్రవహించే మార్గాన్ని'' 'నది ప్రవాహ మార్గమని' అంటారు. నది ప్రారంభమయ్యే భాగాన్ని నదిమూలం (జన్మ స్థలం) అని నది ప్రవహించి అంతిమంగా సముద్రం కలిసే భాగాన్నే 'నది ముఖద్వారం' అని అంటారు. పెద్దనదులను కలిసే చిన్న నదులను 'ఉపనదులు' అంటారు. చిన్న చిన్న నదులు పెద్దనదిని కలిసేదానిని ''సంగమం'' అంటారు.

**నది పాత్ర :** నది ప్రవాహ మార్గాన్ని మూడు దశలుగా విభజించారు. ఎగువ లోయ మట్టం, మధ్యలోయ మట్టం, దిగువలోయ స్థాయి. ప్రతి స్థాయిలోను ప్రవహించే నీటి పరిమాణం, వేగం మరియు నదీలోయ యొక్క ఆకృతులు వేరువేరుగా ఉంటాయి ప్రతి స్థాయిలోను నదుల చర్యల వల్ల ఏర్పడే భూ స్వరూపాలు విశిష్టంగా ఉంటాయి.




**నది పాత్రల వివిధ దశలు మరియు వాటికి సంబంధించిన భూస్వరూపాలు.**

**ఎగువ లోయదశ :** నది ఈ దశలో ఎత్తైన భాగంలో ఉండి, ప్రధానంగా కోత కార్యాన్ని నిర్వహిస్తుంది అందులోనూ ముఖ్యంగా నిట్టనిలువుగా కోతకోస్తుంది. దానివల్ల లోత్తైన నీటి లోయలను కోస్తుంది దీనివలన లోతైన లోయలు పెద్ద కందకాల ' V ' ఆకార లోయలు, జలపాతాలు (ఏంజెల్ జలపాతం, నయాగార జలపాతం, జోగ్ జలపాతం మొదలైన) మరియు సెలయేర్లు మొదలైన భూ స్వరూపాలు ఏర్పడుతాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

**మధ్యలోయ మట్టం:** ఇక్కడ నది మైదాన ప్రాంతంలోకి ప్రవేశిస్తుంది. భూమి వాలు తగ్గడం వల్ల నదీ ప్రవాహ వేగం కూడా తగ్గుతుంది. ప్రవాహ నదికి అనేక ఉప నదులు చేరడంద్వారా నీటి పరిమాణం పెరుగుతుంది. ఈ దశలో నది ముఖ్యంగా రవాణా, ప్రవాహ విధిని నిర్వహిస్తుంది. అక్కడక్కడ నిక్షేపణ కార్యాలు కనబడుతాయి. దీనివలన అనేక భూ స్వరూపాలు నిర్మితమవుతాయి. అవి ఏవనగా ఒండ్రు మైదానాలు, నదీ వంపులు మొదలైనవి.

**దిగువలోయ దశ :** ఈ దశలో నది అత్యంత నిధానంగా ప్రవహిస్తుంది. ఇందుకు కారణం వాలు అత్యంత తక్కువగా ఉండటం మరియు నది పరిమాణం పెరుగుతుంది. ఈ దశలో నది ముఖ్య వాహకంగా కార్యాన్ని నిర్వహిస్తుంది. దిగువలోయ దశలో ప్రవాహమైదానం, సహజ కరకట్టలు, శృంగ సరోవరాలు, సుందర్బన్ ముఖద్వారం, నైలు నది ముఖద్వారం మొదలగు భూస్వరూపాలు ఏర్పడ్డాయి.




**నది పరివాహకాల వల్ల ఏర్పడిన భూస్వరూపాలు**

**మీ కిది తెలుసుండాలి:**

**పాయలు** (Estuary) నదులు సముద్రం కలిసే భాగంలో విశాలమైనదిగా కనిపించే ముఖ ద్వారం.

**డెల్టా భూమి** (Delta) నది సముద్రం కలిసే ముందు కొన్ని పాయలుగా చీలి మైదానాలుగా ఏర్పరచిన భాగం

**హిమనది :** పర్వతపు అత్యంత ఎత్తైన భాగాలలో మరియు మంచుగడ్డలతో కూడిన అగాధమైన హిమరాశి కనిపిస్తుంది. ఈ హిమరాశి దాని బరువు మరియు గురుత్వాకర్షణ బలంతో వాలును అనుసరించి జారడాన్ని 'హిమనది' అంటారు. హిమరాశి యొక్క అడుగు భాగం ఎక్కువ ఒత్తిడి కలిగి కరిగి లోతట్టు ప్రదేశానికి జారి ప్రవహిస్తుంది.

**హిమనదుల విధాలు :** హిమ నదులలో ప్రధానంగా రెండు రకాలు. అవి ఖండాంతర హిమనదులు, మరియు పర్వత హిమనదులు.

**ఖండాంతర హిమ నది :** ధ్రువ ప్రదేశంలోని విస్తారమైన మంచగడ్డ ప్రాంతాన్ని ఖండాంతర హిమనదులంటారు. ఉదా: గ్రీన్‌లాండ్, మరియు అంటార్కిటికా.

**పర్వత లేదా ఆల్పైన్ లేదా లోయ హిమ నదులు :**

ఎత్తైన పర్వత ప్రదేశాలలోని హిమనదులను 'పర్వత హిమనది' అంటారు.

భూ కోత కారణంగా, హిమనదుల కోత ప్రవహం మరియు సంశ్లేషిత (పోగయ్యే) కార్యాన్ని నిర్వహిస్తుంది. హిమనదుల కోత సాధారణంగా పార్శ్వకోతవల్ల జరిగివుంటాయి. వీటి ద్వారా వివిధ రకాల భూస్వరూపాలు ఏర్పడ్డాయి. అనగా హిమాగారం, గిరిశృంగ, పర్వత పంక్తి, శిలాసోపానాలు **U** ఆకారవు లోయలు, ఊగేలోయలు మొదలైనవి.

హిమనది రవాణా మరియు సంచయన కార్యాన్ని జతజతగా నిర్మించదగు భూస్వరూపాలు ఏవనగా మొర్రైన్లు, అనియత శిలలు, అండాకారపుదిబ్బలు సర్పాకారపు దిబ్బలు, త్రికోణాకృతి దిబ్బలు మరియు హిమజల ప్రవాహ మైదానాలు (Out wash plains).



హిమనది కార్యం

మొర్రైన్లు హిమనది వికోషీకరణ ప్రదేశంలో కనబడే అతి ముఖ్యమైన భూస్వరూపాలు ఇవి హిమనదివల్ల సంచయన (ప్రోగు) చేయబడిన వివిధ ఆకారాల మరియు పరిణామముల శిలావస్తువులు. వీటిని అవి సంచయనం చేయబడిన ప్రదేశాలను బట్టి నాల్గు రకాలుగా విభజించబడినది. అవి ఏవనగా :

**పార్శ్వపు మొర్రైన్లు :** హిమానది లోయ పొడవునా రెండు వైపులా శిలా వస్తువులు సంచయన అగుటను పార్శ్వపు మొరైన్లు అంటారు.

**మధ్యభాగవు మొరైన్లు :** రెండు హిమనదులు కలసినపుడు వాటి మొరైన్లు పరస్పరం కలిసి పోయి ఏర్పడిన శిలా నిక్షేపమును మధ్యభాగం మొరైనలు అంటారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

**అడుగు భాగం మొరైన్లు :** హిమనది అడుగున శిలావస్తువులు సంచయింపబడితో దానిని అడుగు భాగం మొరైన్లు అంటారు.

**అంత్య భాగం మొరైన్లు :** ఇవి హిమనది చివరి భాగంలో సంచయించ బడతాయి.

హిమనది యొక్క కార్యాన్ని గ్లేషియల్ సైకల్ అంటారు.

## భూగర్భ జలం (అంతర్జలం)

భూమి మీద పడే వర్షపు నీటిలో కొంత భాగం ఇంకిపోయి భూమిలోపలకు చేరుతుంది ఈ విధంగా భూమిలోపలి పొరలో సంగ్రహించబడిన నీటిని 'అంతర్జలం' అంటారు. ఈ అంతర్జలం భూమి వివిధ పొరల ద్వారా లోనికి వెళుతుంది. అంతర్జలం సులభంగా ప్రవహించదగిన శిలాపొరలను 'ప్రవేశ్యశిల' లేక వ్యాప్య శిల అంటారు. అంతర్జలం ప్రవేశించలేనటువంటి శిలాపొరను 'అప్రవేశ్యశిల' లేక అవ్యాప్యశిల అంటారు. కొన్ని ప్రవేశ్యశిలలు అపారమైన ప్రమాణంలో అంతర్జలాన్ని కలిగి ఉంటాయి. వీటిని 'జలశిల అంటారు. ప్రవేశ్య శిలలలో పూర్తిగా నిండిన తర్వాత నీరు కొన్ని సందర్భాలలో సహజంగా బయటికి వెలువడుతాయి. ఇలా అంతర్జలం సహజంగా బయటికి వెలువడుటాన్ని 'నీటి బుగ్గ' (Spring)అని అంటారు.

**నీటి బుగ్గల లోని రకాలు :**

1. **నిరంతరమైన నీటి బుగ్గలు :** వీటి నుండి సంవత్సర మంతా నిరంతరంగా నీరు బయటికు వస్తుంది.

2. **విరామ నీటి బుగ్గలు :** వీటి నుండి సంవత్సరంలో కొంత కాలం వర్షాకాలం మాత్రమే అంతర్జలం బయటకు వస్తుంది.

3. **వేడి నీటి బుగ్గలు :** ఈ బుగ్గలలో వేడి నీరు తరచూ బయటికి చిమ్ముతాయి. సామన్యం గా ఇవి అగ్నిపర్వత ప్రదేశాలలో కనబడతాయి.

4. **గీజర్లు :** కొన్ని నీటి బుగ్గలనుండి వేడినీరు నీటి ఆవిరితో కలిసి ఎప్పటికప్పుడు తగినంత ఎత్తు వరకు చిమ్ముతుంది. ఉదా. యు.ఎస్.ఎ లోని 'ఓల్డ్ ఫేత్‌ఫుల్ గీసర్'.

5. **ఆర్టీసియన్ బావులు :** కొన్ని చోట్ల ఒక ప్రదేశ శిల పొరల మీద మరియు క్రింద అప్రవేశ్య శిలా పొరలు ఉంటాయి. అందువల్ల ప్రవేశ్య శిలాపొరలో చేరిన నీరు సహజంగా బయటికు రాలేవు. ఇటువంటి చోట్ల ప్రవేశ్య శిలవరకు రంధ్రం పెడితే నీరు సహజంగా బయటకు చిమ్ముతాయి. వీటినే ఆర్టీసియన్ బావులు' అంటారు. ఇవి ఆస్ట్రేలియా ఖండంలో ఎక్కువుగా కనబడతాయి.

©KTBS NOT TO BE REPUBLISHED




**ఆర్టీసియన్ బావులు**

అంతర్జలం కూడా, కోత, రవాణా సంచయన కార్యాలను నిర్వహిస్తుంది. సున్నపురాయి ఉన్న ప్రదేశాలలో భూగర్జజల కార్యం ప్రముఖమైనది అంతర్జల పనివల్ల ఏర్పడే భూస్వరూపలనగా ల్యాపిస్, నిమజ్జన కృత రంధ్రాలు, డోలైన్, ఆరోహణ, అవరోహణ శంకువులు, సున్నపురాయి స్థంభాలు మొదలగునవి.




**అంతర్జల కార్యచరణం**

**మీకిది తెలుసుండాలి : సుణ్ణపురాయ గుహలు**

1. ఆకళ (ఉళవి) గుహం – కర్ణాటక రాష్ట్రంలోని ఉత్తర కన్నడ జిల్లా.
2. బొర్రా, బెలుం గుహలు – అరకులోయ, ఆంధ్రపదేశ్ రాష్ట్రం విశాఖపట్టణం జిల్లా.

అంతర్జల చర్యల నుండి ఏర్పడిన భూస్వరూపాలను ''కార్స్టోటోపోగ్రఫి'' అంటారు.

**పవనాలు :**

పవనాల చలనం పొడి లేదా ఎడారి ప్రాంతాలలో సామన్యంగా వీస్తాయి. ఎడారి ప్రాంతాలలో ఎటువంటి ఆటంకం లేకుండా అత్యంత వేగంగా వీచే గాలులు, భూ ఉపరితలాన్ని కోతకు గురిచేసి, రవాణా చేసి, ప్రోగుచేసి అనేక రకాల భూస్వరూపాలను ఏర్పరుస్తాయి. అలా నిర్మించబడిన

NOT TO BE REPUBLISHED @KTBS

భూస్వరూపాలలో ముఖ్యమైనవి ఏవనగా పుట్టగొడుగు ఆకారపు శిలలు, శిలాపీఠాలు, శిలాద్వీపాలు, ఇసుక తిన్నెలు, అర్ధచంద్రాకారపు ఇసుక దిబ్బలు మరియు 'లోయస్' మైదానం ముఖ్యమైనవి.



అర్ధచంద్రాకారవు ఇసుక దిబ్బలు

అర్ద చంద్రాకార ఇసుక దిబ్బలు సామాన్యంగా ఎడారి ప్రాంతాలలో కనబడతాయి. ఎడారుల అంచులలో నునుపైన పసుపు రంగు కణాలచే సంచయనం (ప్రోగు) పొందిన ప్రదేశాన్ని 'లోయస్' అంటారు. ఉదా: చైనాలోగల లోయస్ మైదానం.

గాలియొక్క చలనాన్ని గాలి ఆవర్తనం (ఇయోలియన్ సైకిల్) అని పిలుస్తారు.

**సముద్రపు అలలు:** వివిధ భూకోషీకరణ కారణాల చేత సముద్రపు కెరటాలు బాహ్యశక్తుల వలే సముద్రపు అలలు కూడా ముఖ్య బాహ్యశక్తి అయినది. సముద్రపు అలలు సముద్రపు ఉపరితలంపై పైకి, కిందికి కదులుతూ ఉంటుంది. సముద్రపు అలల తాకిడి తీర ప్రాంతాలలో కనబడుతుంది. సముద్రపు అలల వల్ల ఏర్పడే ప్రముఖ భూస్వరూపాలు ఏవనగా భూశిఖరం శిలాకందకాలు, సముద్రపు గుహాలు సముద్రపు బండలు, సముద్రపు ఆర్చ్‌లు, ఇసుక దిబ్బలు, వెనుక జలాల సరస్సులు మొదలగునవి.



సముద్రపు అలలు

NOT TO BE PUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరియైన పదాలతో నింపండి :**

1. 'భూఖండాల పైపొర' అని ________ ను అంటారు.
2. లోతైన, విస్తారమైన అగ్ని పర్వత ద్వారాన్ని ________ అంటారు.

3. అత్యంత హానికరకమైన భూకంప తరంగాలు ________

4. ఆరోహరణ మరియు అవరోహణ శంకువులలో సామాన్యగా ________ ఉంటాయి.

5. ఇసుక తిన్నెలు ________ చలనాల వలన ఏర్పడుతాయి.

**II. కింది ప్రశ్నలకు జవాబులివ్వండి :**

6. భూమి అంతర్భాగంలోని మూడు ప్రధాన పొరలను తెల్పండి?

7. కార్యాకలాపాలను అనుసరించి అగ్ని పర్వతాల రకాలను పేర్కొనండి

8. ప్రపంచంలో గల భూకంప వలయాలను పేర్కొనండి ?

9. 'శిథిలీకరణం' అనగానేమి ? అందులోని మూడు రకాలను పేర్కొనండి?

10. వికోశీకరణం వలన నదులు నిర్మించే భూస్వరూపాలు ఏవి?

**III. జతపరచండి :**

| | అ | ఆ |
|---|---|---|
| i. | సీమ | అ) భూకంపం |
| ii. | ఇసుకశిలలు | ఆ) పసుపురంగు మన్ను |
| iii. | వెలుపలి కేంద్రం | ఇ) సాగర వలయపుపైపొర |
| iv. | వేడి నీటి బుగ్గలు | ఈ) అవక్షేప శిలలు |
| v. | లోయస్ | ఉ) అంతర్జలం. |

**IV. కింది పరికల్పనల అర్థం రాయండి :**

11. జల శిలలు

12. పసిఫిక్ అగ్ని పర్వత వలయాలు

13. భౌతిక శిథిలీకరణం

14. మొరైన్‌లు

15. కర్బనీకరణ శిలలు

16. సునామి

17. భూఖండ హిమనది

18. వేడి నీటి బుగ్గ

@KTBS NOT TO BE REPUBLISHED

## V. గుర్తుంచుకోవాల్సిన అంశాలు :

1. నిఫె
2. చూర్ణాదిఖ్య శిలలు మరియు మృణ్మయ శిలలు
3. భూ నిర్మాణ శక్తులు
4. పర్వత హిమ నది
5. గాలి కార్య ఆ వర్తనం
6. ఇసుక దిబ్బలు

## VI. కార్యాచరణాలు

1. మీ చుట్టుప్రక్కల లభించు వివిధ రకాల శిలలను సేకరించి వాటి పేర్లను పేర్కొనండి.
2. పాఠశాల విద్యావిహారయాత్ర సందర్భంగా మీరు వీక్షించిన జలపాతం ఎలా నిర్మించబడింది అని తెలుసుకోండి.

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

## అధ్యాయం – 13

# వాతావరణం

U3X7C9

**ఈ అధ్యాయంలో అధ్యయనం తరువాత మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- వాతావరణం అర్థం, ప్రాముఖ్యత, సంయోజనా నిర్మాణం గురించి అవగాహన పెంచుకోవడం.
- వాతావరణ ఘటకాలైన ఉష్ణం, ఒత్తిడి, గాలులు, తేమ మేఘం, వర్షం నీటి పనితీరు, రకాల గురించి తెలుసుకుంటారు.
- వాతావరణం మరియు శీతోష్ణ స్థితికిగల వ్యత్యాసాలు విశ్లేషించడం.

మన భూమి చుట్టూ ఆవరించియున్న గాలిపొర ఎలా సంరక్షిస్తుందో మీకు తెలుసా !

**వాతావరణం యొక్క అర్థం మరియు ప్రాముఖ్యత :**

భూమిని చుట్టుముట్టిన వాయువులు, ధూళి మరియు నీటి ఆవిరుల పలుచనైన పొరను వాతావరణం అని అంటాము. ఈ వాయు పొర జీవగోళాన్ని అంతరిక్షం నుండి రక్షిస్తుంది. ఈ వాతావరణ మందం సుమారు 1000 కి.మీ ఉండి, అన్ని రకాల జీవులకు ఆవశ్యకతమైనది. ఈ వాయుగోళంలోని కొన్ని వాయువులు మానవుడు మరియు ఇతర జీవరాశులకు శ్వాసక్రియకు అవసరం. మొక్కలు ఈ వాయువుల సహాయంతో ఆహారాన్ని ఉత్పత్తిచేస్తాయి. వాయుగోళవాయువులతో కూడి సూర్యని వేడిని తగ్గించి భూమిని వెచ్చగా వుంచి, జీవించడానికి అనుకూలంగా ఉండునట్లు చేయును.




**వాతావరణ పొరలు**

**వాతావరణం కూర్పు :**

వాతావరణం వివిధ రకాల వాయువులు, ధూళి కణాలు, మరియు వాయువులు, నీటి ఆవిరిచే ఏర్పడిన సమూహము. వాతావరణంలోని ముఖ్యమైన వాయువులు నైట్రోజన్ 78.08

శాతం, ఆక్సిజన్ 20.94 శాతం, ఆర్గాన్ 0.93 శాతం, కార్బన్‌డై ఆక్సైడ్ 0.03 శాతం, ఓజోన్ 0.000005 శాతం. వాతావరణము ధూళి కణాలచే కూడి వుండి ఇవి జలావృతమై మరియు మేఘాల నిర్మాణానికి సహకరించును. వాతావరణములోని నీటి ఆవిరి మేఘాల నిర్మాణం మరియు చినుకులను ఏర్పర్చుటకు సహకరించడమే కాకుండా వాతావరణంలోని వేడిని మరియు శక్తిని బందించి ఆ ప్రదేశం యొక్క వాతావరణంపై ప్రభావంను ఏర్పరచును.

**వాతావరణం యొక్క నిర్మాణం :** వాతావరణమును దానిలోగల అనేక లక్షణాలను ఆధారంగా చేసుకొని ఐదు పొరలుగా విభజించారు. అవి ఏవనగా ట్రోపోస్పియర్, స్ట్రాట్ స్పియర్, మేసోస్పియర్, థర్మో స్పియర్, ఎక్సోస్పియర్.

### పరివర్తనా మండలం (Troposphere)

వాతావరణంలోని అత్యంత దిగువున వున్న పొర. ఇది 18 కి.మీ. ల భూమధ్య రేఖ వద్ద మరియు 8 కి.మీ. ల ఉత్తర దక్షిణ ధృవములకు వ్యాపించివున్నది. ఈ ప్రాంతములన్నీ వాతావరణంలోని ఉష్ణము, ఒత్తిడి, పవనాలు, మేఘం, వర్షపాతము మొదలగు వాటికి అణువుగానున్నది. వాతావరణంలోని మార్పులు అన్ని ఈ ట్రోపో స్పియర్‌లో కలుగును. ఈ వలయంలో ఎత్తుకు వెళ్ళే కొద్ది ఉష్ణోగ్రత మరియు ఒత్తిడి ప్రమాణం తక్కువగును.

### సమశీతోష్ణ మండలం (Statosphere)

వాతావరణములోని రెండవ పొర స్ట్రాటోస్పియర్, భూతలము నుండి 50 కి.మీ వరకు వ్యాపించియుండి, పరివర్తనా మండలం మరియు మధ్యంతర మండలాల మధ్య ఉంటుంది. ఈ పొరలో దీనిలో ఓజోన్ చాలా ముఖ్యమైన వాయువు. ఇది సూర్యుని నుండి వెలువడే అతినీలలోహిత కిరణాలను (అల్ట్రావైలెట్) గ్రహించి భూమి పై గల అన్ని రకాల జీవరాశులను రక్షించును. ఈ పొర మేఘాలు మరియు ఇతర వాతావరణ ఘటకాలు లేకుండా ఉండును. అందువలన జెట్ విమాన ప్రయాణాలకు అనువుగా ఉండును.

### మధ్యంతర మండలం (Mesosphere) :

ఇది వాతావరణంలోని మూడవ పొరగాయుండి సమశీతోష్ణమండలం పై భాగంలో సుమారు 80 కి.మీ. ఎత్తు వరకు విస్తరించింది. ఈ వలయంలో కూడా ఎత్తుకు పోయేకొలది ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఈ పొర వాతావరణంలో అతి శీతల ఉష్ణోగ్రతను కలిగివుంటుంది.

### ఉష్ణోగ్రతా మండలం (Thermophere) :

మిసోస్పియర్ తర్వాత థర్మోస్పియర్ ఉంటుంది. ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రత అతి ఎక్కువగా పెరుగుతుంది. ఈ పొరలో ఎక్కువ తాపము లేక ఉష్ణోగ్రత వలన వాయువు అణువులు

NOT TO BE REPUBLISHED @KTRS

అయాన్‌లుగా మారుతాయి. అందువలన దీనిని 'అయాన్ మండలం' అని పిలిస్తారు. ఈ ప్రాంతములోని అయానులు భూమి నుండి ప్రసారమయ్యే రేడియో తరంగాలను తిరిగి భూమి వైపు పరావర్తనంచేస్తాయి.

**బాహ్యమండలం (Exosphere):**

బాహ్యపొర వాతావరణములోని అత్యంత పైనున్న పొర. ఈ భాగములో వాతావరణములో నున్న ఘటకాంశాలు తక్కువగాను మరియు ఒత్తిడి తక్కువ స్థాయిలో ఉంటాయి.

**వాతావరణములోని ఘటకాలు : (Elements of Weather) :**

వాతావరణములోని పరిస్థితులు వివిధ ఘటకాంశాలవలన ప్రభావము చూపుతాయి. ఉదాహరణకు ఉష్ణోగ్రత, ఒత్తిడి, గాలి, గాలిలోని తేమ, మేఘాలు మరియు వర్షం మొదలగునవి.

ఒక ప్రదేశంలోగల నిర్ణీత సమయములో కనుబడు వాయుమండలం యొక్క పరిస్థితినే వాతావరణం అని అంటారు. దీనికి విరుద్ధంగా, ఒక ప్రాంతంలో దీర్ఘకాలిక వాతావరణం యొక్క సగటును శీతోష్ణస్థితి అంటారు.

©KTBS NOT TO BE REPUBLISHED

**ఉష్ణోగ్రత :**




**ఉష్ణోగ్రత మండలాలు**

భూమి పొందే అన్ని శక్తులకు సూర్యుడే మూలం. భూమి సూర్యుని నుండి పొందే ఉష్ణాన్ని 'సూర్యజనితఉష్ణం' (సౌరవికిరణం) (Insolation) అని పిలుస్తారు. అంటే సూర్యుని నుండి వచ్చే 'వికీరణం' అని అనవచ్చును. వాతావరణము యొక్క ఉష్ణోగ్రతను ఉష్ణ మాపకం' (Thermometer) అనే పరికరముతో కొలుస్తారు. వాతావరణం ఉష్ణోగ్రతను ఫారేన్ హీట్ మరియు సెంటిగ్రేడ్‌లలో కొలుస్తారు. ఉష్ణోగ్రతపై ప్రభావాన్ని చూపే అంశాలు ఏవనగా అక్షాంశం, ఒక ప్రాంతం యొక్క ఎత్తు, సముద్రము నుండి దూరము, గాలి సముద్ర అలలు, మేఘాలు, వర్షం మొదలైనవి.

**ఉష్ణోగ్రతలో సాధారణ తగ్గుదల ప్రమాణం:** ఎత్తుకు వెళ్ళే కొద్ది వాయువుల ప్రమాణం తక్కువ అగుట వలన సాంద్రత తగ్గి ఉష్ణోగ్రత తక్కువగును. ఇది ఉష్ణోగ్రత సాధారణ తగ్గుదల

అని అంటారు. ఇది 1000 మీటర్ల ఎత్తుకు (1కి.మీ) $6.4^{\circ}$ సెం. లేదా 165 మీటర్లకు $1^{\circ}$ సెం. ఉష్ణాంశం తక్కువగును.

**ఉష్ణోగ్రత విలోమం :** కొన్ని సందర్భాలలో వాయుమండలములో ఎత్తుకు పోయే కొలది ఉష్ణోగ్రత తగ్గుటకు బదులు పెరుగుతూ పోతుంది. దీనిని 'ఉష్ణోగ్రత విలోమం'' అని అంటారు. ఇది పర్వతాల లోయ ప్రాంతాలలో కనబడును. దానికి కారణాలు స్వచ్ఛమైన ఆకాశం, పొడి గాలి, గాలి లేని మరియు పర్వతాల పైభాగాలు మొదలైనవి.

**ఉష్ణోగ్రత మండలాలు (వలయాలు) :** భూ ఉపరి తలంపై ఉష్ణోగ్రత ఒకే విధంగా సమానముగా ఉండదు. సౌరవికరణం ఆధారంగా భూమండలంను మూడు మండలాలుగా విభంజింపబడినది.

**ఉష్ణ మండలం (Torrid zone) :** ఈ మండలములో ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ సూర్యుని వేడిమి ఎక్కువ దీని పరిధి $0^{\circ}$ అక్షాంశం భూమధ్యరేఖ నుండి కర్కాటక రేఖ ($23^{0}.30^{I}$ ఉత్తరం) మరియు మకర రేఖ వరకు ($23^{0}.30^{I}$ దక్షిణం) వ్యాపించివుంది. ఈ ప్రాంతము నందు సూర్యకిరణాలు నేరుగా పడుతాయి.

**సమశీతోష్ణ మండలం (Temparate zone) :** ఈ మండలములో ఉష్ణోగ్రత అత్యధిక లేదా అతి తక్కువగా కాకుండా సమతూలనముగా ఉండును. దీని పరిధి ఉత్తరార్ధ గోళంలో $23^{0}.30^{I}$ ఉత్తరము నుండి $66^{0}.30^{I}$ ఉత్తరం (కర్కాటక రేఖ నుండి ఆర్కిటిక్ వలయం) వరకు వ్యాపించి వుండును. అదే విధంగా దక్షిణార్ధా గోళంలో $23^{0}.30^{I}$ దక్షిణం నుండి $66^{0}.30^{I}$ దక్షిణం వరకు (మకర రేఖ నుండి అంటార్కిటిక వలయం) వరకు వ్యాపించి ఉంటుంది.

**శీతల వలయం (Frigid zone) :** ఇది అత్యంత శీతల ప్రదేశం ఇది $66^{0}.30^{I}$ (ఆర్కిటిక్ వలయం) ఉత్తరం నుండి $90^{0}$ ఉత్తర ధృవం వరకు మరియు దక్షిణార్ధ గోళంలో $66^{0}.30^{I}$ దక్షిణం నుండి (అంటార్కిటిక్ వలయం) వరకు $90^{0}$ దక్షిణ ధృవం వరకు వ్యాపించివుండును. ఈ వలయంలో ఉష్ణోగ్రత సూర్యకిరణాలు ఏటవాలుగా పడుటం వలన ఉష్ణోగ్రత చాలా తక్కువగా ఉండును. వేసవిలో కొంతమేర ఉష్ణోగ్రత ఉండును. కాని శీతాకాలంలో ఉష్ణము చాలా తక్కువగా ఉండును.

**సమోష్ణ రేఖ (Isotherm) :** ఒకే ప్రమణం గల ఉష్ణోగ్రతను కలిగివుండే స్థలాలను చేర్చుటకు గీయబడిన రేఖలే సమోష్ణరేఖలు. ఇవి గ్లోబు లేదా భూపటం పైగల ఏదైన ఒక భాగం నుండి ఉష్ణోగ్రతను చూపించుటకు గీయబడిన రేఖలు.

©KTBS NOT TO BE REPUBLISHED

**మీకిది తెలుసా ?**

**అతి ఎక్కువ వేడి మరియు అతి చల్లగా ఉండే ప్రదేశాలు**

1. ఆఫ్రికా ఖండంలోని లిబియా దేశంలో గల అల్ అజీజియా ప్రాంతం ప్రపంచంలోనే అతి ఎక్కువ ఉష్ణోగ్రత నమోదయినది. (సరాసరి + 58° సెం) అయితే రష్యాలోని సైబీరియాలో గల వర్కోయన్స్క్‌లో భూ భాగంలో (జన వసతి గల) అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదైంది (సరాసరి – 24° సెం)
2. భారతదేశంలోని రాజస్థాన్ రాష్ట్రంలోని గంగానగరలో వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు చేయబడింది (సరాసరి + 54° సెం) మరియు లడాఖ్‌లోని లేహ్ ప్రదేశం చలి కాలంలో అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు చేయబడింది. (సరాసరి 10° సెం).
3. అంటార్కిటికాలోని వోస్టోక్ (Vostoe) ప్రాంతాన్ని ప్రపంచంలోనే అత్యంత శీతల ప్రదేశం (సరాసరి – 89° సెం) పరిగణించబడింది.

**వాతావరణ ఒత్తిడి :**

గాలి బరువు కలిగివుండి మరియు భూమిపై ఒత్తిడిని ఏర్పరచును. దీనినే వాతవరణ ఒత్తిడి అని అంటారు. గాలి ఒత్తిడిని కొలిచే పరికరం భారమితి (Barometer). ఈ ఒత్తిడిని మిల్లి బార్ (mb)యూనిట్లలో కొలుస్తారు. సముద్రమట్టంలో వాతావరణ సరాసరి ఒత్తిడి 1013.25 mb గా ఉండును. ఈ వాతావరణ ఒత్తిడి పలు అంశాలపై అధారపడి ఉండును. అందులో వాతావరణము, భూభ్రమణమ, సముద్ర మట్టం నుండి ఎత్తు, నీటి ఆవిరి మొదలైనవి. వీటిలో ఉష్ణోగ్రత అతి ముఖ్యమైనది. ఎక్కడైతే ఎక్కువ ఉష్ణం ఉండునో అక్కడ తక్కువ ఒత్తిడి ఉండును. దీనికి కారణం ఎక్కువ ఉష్ణోగ్రత వలన గాలి పీడనం తగ్గి ఒత్తిడి తగ్గును. ఇందుకు వ్యతిరేఖంగా తక్కువ ఉష్ణోగ్రత ఉండే ప్రదేశాలలో గాలి కుంచించి (సంకోచించి) ఒత్తిడి ఎక్కువగును. ఈ విధంగా ఉష్ణోగ్రత మరియు ఒత్తిడి పరస్పరం విలోమ సంబంధాన్ని కలిగివున్నాయి. వాతావరణం యొక్క ఒత్తిడి భూ ఉపరితలంపై ఎత్తుకు వెళ్ళే కొద్ది తగ్గును. ఈ తగ్గే ప్రమాణం ప్రతి 300 మి॥ లకు 34 మిలిబార్‌లు ఉండును.

**ప్రపంచంలోని ముఖ్యమైన ఒత్తిడి వలయాలు:**

గాలి ఒత్తిడిని వలయాల రూపంలో విభజించడమైనది విశ్వంలో (భూగోళం) పై ఏడు ఒత్తిడి వలయాలు కలవు, అవి ఏవనగా.

1. భూ మధ్యరేఖ అల్ప పీడన వలయం
2. ఉత్తర ఉప ఉష్ణ మండల అధిక పీడన వలయం
3. దక్షిణ ఉప ఉష్ణ మండల అధిక పీడన వలయం

© KTBS NOT TO BE REPUBLISHED

4. ఉత్తర ఉప ధృవాల అల్పపీడన వలయం

5.దక్షిణ ఉప ధృవాల అల్ప పీడన వలయం

6. ఉత్తర ధృవాల అధిక పీడన వలయం

7. దక్షిణ ధృవాల అధిక పీడన వలయం

**భూమధ్యరేఖ అల్పపీడన వలయం :**

ఈ ప్రాంతం ఎసక్కువ ఉష్ణోగ్రత మరియు తక్కువ ఒత్తిడి గల ప్రదేశము. ఈ వలయం భూ మధ్యరేఖ నుండి 5° ఉత్తర మరియు దక్షిణ అక్షాంశం మధ్య నుండును, ఈ ప్రాంతములో సూర్యకిరణాలు నేరుగా సంవత్సర మంతా పడును. దీనివలన గాలి ఎక్కువ ఉష్ణోగ్రతను కలిగివుండి, వేడిగా ఉండును మరియు దాని చలనం తక్కువగా నుండును. ఈ వలయం ప్రశాంతంగా వుండి (calm) లఘు గాలులు ఉండడం వలన దీనిని నిశ్శబ్ద మండలం(Doldrum) అని పిలుస్తారు. ఈ ప్రదేశాన్ని అంతర ఉష్ణ సంధి వలయం (Inter Tropical Concergence Zone - ITCZ)అనే పేరుతో కూడా పిలుస్తారు. ఇక్కడ వ్యాపార పవనాలు వచ్చి కలుస్తాయి.

**ఉప ఉష్ణమండల అధిక పీడన వలయం (జాబితా) :** ఈ వలయం ఉత్తరార్ధ మరియు దక్షిణ గోళార్ధముల రెండింటిలో 30° నుండి 35° అక్షాంశముల మధ్య వుండును. ఇక్కడ రెండు ఉప ఉష్ణ వలయం యొక్క అధిక పీడన వలయాలు గలవు. **(అ) ఉత్తర ఉప ఉష్ణవలయం అధిక పీడన వలయం :** ఈ వలయం 30° ఉ. నుండి 35° ఉ అక్షాంశముల వరకు ఉండును. ఈ వలయమును అశ్వ అక్షాంశాలని కూడా పిలుస్తారు. (ఆ) దక్షిణ ఉప ఉష్ణవలయంయొక్క అధిక పీడన వలయం. ఇది 30° ద నుండి 35° ద అక్షాంశముల వరకు వుండును.

**ఉప ధృవాల అల్ప పీడన వలయం :** ఇవి 60° నుండి 65° ఉత్తర మరియు దక్షిణ అక్షాంశాల మధ్య కనబడును. భుగోళంపైన 2 ఉపధృవాల అల్ప పీడన వలయాలు ఉన్నాయి. అవి ఏవనగా అ) **ఉత్తర ఉపధృవాల అల్పపీడన వలయం:** (60° ఉత్తరం నుండి 65° దక్షిణం వరకు) ఆ) **దక్షిణ ఉపధృవాల అల్ప పీడన వలయం :** (60° దక్షిణం నుండి 65° దక్షిణం వరకు) తుఫాన్లు ప్రత్యేకంగా శీతాకాలంలో కనబడతాయి.




ప్రపంచ పీడన వలయం

©KTBS NOT TO BE REPUBLISHED

**ధృవాల అధిక పీడన వలయాలు** : ఈ వలయం రెండు గోళార్థములలో 80° నుండి 90° ల అక్షాంశాల మధ్య ఉండును. ఇది అత్యంత చల్లగా ఉండి దీని నుండి సంవత్సరమంతా అధిక ఒత్తిడి కలిగివుండును.

**సమతౌల్య రేఖ (Isobars) :** వీటిని భూపటంలో ఒత్తిడి పంపిణాని చూపించడానికి ఉపయోగిస్తారు. ఒకే ప్రమాణము గల ఒత్తడి కలిగిన ప్రదేశాలను చేర్చుటకు గీయబడిన రేఖలే సమభార రేఖలు.

**పవనాలు :** భూమి యొక్క ఉపరితలంపై సమాంతరంగా చలించే వాయువును ''పవనాలు'' అని అంటారు. పవనాలు భూమి యొక్క భూ భ్రమణం మరియు ఒత్తిడి పంపిణిలో జరిగే వ్యత్యాసాల నుండి ఏర్పడును.

గాలి గాలి ఏ దిక్కు నుండి వీచునో తెలుసుకోవడానికి ''దిక్సూచి'' అనే పరికరమును ఉపయోగిస్తారు. ఇదే విధంగా గాలి యొక్క వేగమును కొలుచుటకు ''పవన వేగ మాపకం'' (Anemometer) పరికరాన్ని ఉపయోగిస్తారు.




**గాలి దిక్సూచి**



**గాలి వేగ మాపకం**

@KTBS NOT TO BE REPUBLISHED

**పవనాల రకాలు :** పవనాలను 4 రకాలుగా విభజించారు. అది నిరంతర పవనాలు, ఋతు పవనాలు, ప్రాంతీయ పవనాలు, ఆవర్తనా (తుఫానులు) మరియు వ్యతిరేక ఆవర్తనా పవనాలు.

**1. నిరంతర పవనాలు** (Planetary winds) : ఈ గాలులను నిత్య పవనాలు లేక భూమండల పవనాలు అని కూడా అంటారు. ఇవి ఏడాది పొడవునా తరచుగా ఒకే దిశలో ప్రవహిస్తాయి. ఈ గాలులు వాతావరణ మార్పులకు, ఎడారి మార్పులకు నౌకాయాన మార్గాలపై అధిక ప్రభావాన్ని చూపిస్తాయి. ఈ నిరంతర పవనాలు మూడు రకాలు. వ్యాపార పవనాలు, పరస్పర విరుద్ధ వ్యాపార పవనాలు మరియు ధృవ పవనాలు.

ఉ. ధ్రువం




ద. ధ్రువం

నిరంతర గాలులు (పవనాలు)

● **వ్యాపార పవనాలు (Trade winds) :** ఈ గాలులను ఉప ఉష్ణవలయం యొక్క అధిక ఒత్తిడి వలయం నుండి భూమధ్యరేఖ తక్కువ ఒత్తిడి కలిగిన ప్రాంతములకు వీస్తాయి. ఉతరార్ధగోళం లో ఇవి ఈశాన్యం నుండి నైరుతి దిక్కు వైపు మరియు దక్షిణార్ధగోళంలో ఆగ్నేయం నుండి వాయువ్య దిక్కు వైపు వీచును వీటిని క్రమముగా ఈశాన్య వ్యాపార పవనాలు మరియు ఆగ్నేయ వ్యాపార పవనాలని పులుస్తారు.

● **అపసవ్య వ్యాపార పవనాలు (Anti Trade winds) :** వీటిని పశ్చిమ పవనాలని కూడా అంటారు. ఇవి ఉప ఉష్ణవలయం యొక్క అధిక పీడనం ప్రదేశం నుండి ఉపధృవాల తక్కువ పీడన ప్రదేశం వైపు వస్తాయి. వీటి దిక్కు ఉతరార్ధగోళంలో నైరుతి నుండి ఈశాన్యం వైపుండి, దక్షిణార్ధం లో వాయువ్యం నుండి ఆగ్నేయం వైపుండును. ఈ పవనాలు దక్షిణార్ధగోళంలో సముద్రాల పై అత్యంత ప్రభావంగా వీచును. వాటిని 40° దక్షిణ అక్షాంశంలో ''నలభైల మండుతున్న గాలి'' 50° దక్షిణ అక్షాంశములో ''యాభైల ఉగ్రగాలి'' మరియు 60° దక్షిణ అక్షాంశములో ''అరవైల ఉగ్ర గాలి'' అని పిలుస్తారు.

● **ధ్రువ పవనాలు (Polar winds) :** వీటిని ఉత్తర పవనాలు అని కూడా అంటారు. ఈ పవనాలు ధ్రువ అధిక పీడనం నుండి ఉపధ్రువ తక్కువ పీడనం వలయం వైపుకు వీస్తాయి. ఇవి ఉత్తరార్ధగోళంలో ఈశాన్య దిక్కునుండి నైరుతి వైపుకు మరియు దక్షిణార్ధ గోళంలో ఆగ్నేయ దిక్కునుండి వాయువ్య దిక్కు వైపుకు వీస్తాయి. ఇవి శీతలమైన శుష్క పవనాలై ధ్రువ వలయాల హిమ భాగాల నుండి వీస్తాయి.

**2. ఋతు పవనాలు (Seasonal winds) :** వీటిని నియమిత కాలంలో వీచే పవనాలు, క్లుప్త పవనాలనీ కూడ పిలుస్తారు. ఇవి సంవత్సరం పొడవున వేరే వేరు ఋతువులలో వ్యతిరేఖ దిక్కులనుండి వీస్తాయి. భారత దేశంలో వీచే ఋతు పవనాలు నియమిత కాల పవనాలకు ఉత్తమ ఉదాహరణాలు. భారత దేశంలో నైరుతి ఋతు పవనాలు నైరుతి దిక్కునుండి ఈశాన్య దిక్కువైపుకు వీస్తాయి. ఇవి జూన్ నెలనుండి సెప్టంబర్ వరకూ వీస్తాయి. తరువాత ఈశాన్య ఋతు పవనాలు సెప్టంబర్ చివరి నుండి డిసెంబర్ మధ్య వరకు ఈశాన్య దిక్కునుండి నైరుతి వైపుకు వీస్తాయి.

**3. స్థానిక పవనాలు (Local winds) :** నిరంతర ఋతు పవనాల స్థానిక ఉష్ణోగ్రత, ఒత్తిడి, తేమలోగల వ్యత్యాసంలో పరిణామంగా స్థానిక పవనాలు ఏర్పడుతాయి. ఇవి పర్వత శ్రేణులు, కనుమలు మరియు ఎత్తైన ప్రాంతాల నుండి ప్రవహించడం వలన మార్పుచెంది వాయు ప్రవాహాలుగా ఏర్పడుతాయి. ప్రముఖ మైన స్థానిక పవనాలేవనగా భూ పవనాలు, సముద్ర

@KTBS NOT TO BE REPUBLISHED

పవనాలు, కనుమ (లోయ) పవనాలు మరియు ఇతర పవనాలను భారతదేశంలో 'లూ' అని, యు.ఎస్.ఎ. లో 'చినూక్' లేదా హిమభక్షక అని, ఆల్ప్స్ పర్వతాలలో పోహ్న్ అని, ఫ్రాన్స్‌లో మిస్ట్రల్ అని, సహరా ఎడారిలో సిరాక్ అని, ఆస్ట్రేలియాలో బ్రిక్‌ఫీల్డర్ అని, అంటార్కిటికాలో బ్లిసర్డ్ అని పిలుస్తారు.

**4. తుఫానులు మరియు వ్యతిరేక తుఫానులు : (Cyclones and Anti Cyclones)** ఈ పవనాలు అనిశ్చితంగా వీస్తాయి. సామాన్యంగా అతి ఎక్కువ ఒత్తిడి పరిమాణంలో వ్యత్యాస వలన ఇవి వీస్తాయి. ఇవి వీచే కాలం అల్పావధి అయిననూ అత్యంత అపాయకరంగా మరియు హానికరంగా ఉంటాయి.

(అ) తుఫాను (Cyclone) : వీటిని సామాన్యంగా 'ప్రచండ పవనాలు' అని కూడా పిలుస్తారు. కొన్ని సందర్భాలలో అత్యంత తక్కువ అల్పపీడన కేంద్రం చుట్టు ఎక్కువ ఒత్తిడి ఏర్పడను. అందువ లన పవనాలు ఎక్కువ ఒత్తిడి వలయం నుండి తక్కువ పీడన కేంద్రం వైపు వృత్తాకారంగా చలిస్తాయి. ఇవే ఆవర్తన లేదా తుఫాన్ పవనాలు. ఉత్తరార్ధగోళంలో ఆవర్తన పవనాలు అల్పపీడన కేంద్రమం చుట్టూ గడియారపు ముళ్ళు చలనం దిశకు అపసవ్య దిశలో అనగా కుడి వైపునుం డి ఎడమ వైపుకు వీస్తాయి. దీనికి వ్యతిరేకంగా దక్షిణార్ధగోళంలో గడియారపు ముళ్ళు చలనం మాదరిగా అనగా ఎడమవైపునుండి కుడి వైపుకు వీస్తాయి. ఆవర్తన పవనాలు రెండు రకాలు. అవి ఏవనగా :

- **ఉష్ణమండల ఆవర్తన పవనాలు :** ఇవి ఉష్ణమండలంలో వీస్తాయి. ఇవి చాలా బలమైన పవనాలు మరియు హానికారకాలు.

- **సమశీతోష్ణ ఆవర్తన పవనాలు:** ఇవి సమశీతోష్ణ ప్రాంతములో వీచును. వీటిని ఇతర ఉష్ణవలయ పవనాలతో తుఫానులతో పోల్చితే చాలా బలమైనవి కావు. వీటినుండి ఏర్పడే హాని కూడా తక్కువ.

తుఫాను పవనాలను వేర్వేరు ప్రాంతాలలో వేరు వేరు పేర్లతో పిలుస్తారు. ఉదా: చైనా మరియు జపాన్ లో 'టైఫూన్' అమెరికా మరియు మెక్సికోలో 'హరికేన్' ఆస్ట్రేలియాలో 'విల్లి విల్లీ', భారత దేశంలో 'సైక్లోన్', రష్యాలో విర్లపూల్ అని పిలుస్తారు. ఇటీవల కాలంలో భారతదేశంలో కొన్ని బలమైన తుఫానులు నమోదయ్యాయి వాటిలో ప్రముఖమైనవి – బోలా, నర్గిస్, నిశా, ఐలా, లైలా, బిజిలి, జల్ థేస్ మొదలగునవి.

**బి) వ్యతిరేక తుఫాను గాలులు (Anti Cyclones)** : ఇవి ఆవర్తన తుఫానులకు వ్యతిరేఖం. వ్యతిరేఖ తుఫాను గాలులు ఎక్కువ ఒత్తిడి కేంద్రం నుండి అల్పపీడన కేంద్రం చుట్టుగల ప్రదేశం వైపు వీస్తాయి. దీని వలన చుట్టు పక్కల వైపు తుఫాను గాలులు నిధానంగా విస్తాయి. ఉత్తరార్ధ గోళంలో వ్యతిరేఖ తుఫానుల దిక్కు గడియారపు ముళ్ళు దిశకు అనుగుణంగా వీస్తాయి. దీనికి వ్యతిరేకంగా దక్షిణార్ధాగోళంలో గడియార ముళ్ళు దిశకు అపసవ్యంగా కుడివైపునుండి ఎడమ వైపుకు విస్తాయి.

NOT TO BE REPUBLISHED @KTBS




తుఫానులు  వ్యతిరేక తుఫానులు




మేఘాల రకాలు

**ఆర్ద్రత (Humidity)** : గాలిలోవున్న 'నీటి ఆవిరి' లేదా తేమ ప్రమాణాన్ని 'ఆర్ద్రత' అంటారు. అర్ద్రతను కొలవడాని ఆర్ద్రతా మాపకాన్ని ఉపయోగిస్తారు. (Hygrometer or Psychrometer)

**రకాలు** : వాతావరణంలోని ఆర్ద్రత ప్రమాణమును వివిధ ఆధారంగా తెలుపబడును. వీటిలో ముఖ్యమైనవి సంపూర్ణ ఆర్ద్రత, సాపేక్ష ఆర్ద్రత మరియు నిర్దిష్ట ఆర్ద్రత కలిగిన గాలులుగా పిలుస్తారు.

**సంపూర్ణ ఆర్ద్రత (Absolute Humidity)** : గాలిలో ఉండే ఒక నిర్దిష్ట ప్రమాణపు మొత్తం తేమాం శాన్ని సంపూర్ణ ఆర్ద్రత అని పిలుస్తారు. ఈ విధమైన తేమ మంచిదికాదు. ఎందుకంటే దీనిలో ఉష్ణాంశంను మును పరిగణించరు.

**సాపేక్ష ఆర్ద్రత (Relative Humidity)** : ఇది వాతావరణలోని వాయువు కల్గివున్న తేమాంశ ప్రమాణం మరియు ఆ నిర్దిష్ట ఉష్ణోగ్రతస్థాయిలో వాయువు ఇముడ్చుకోగల గరిష్ట తేమాంశాల ప్రమాణాల నిష్పత్తిని సాపేక్ష ఆర్ద్రత అంటారు. దీనిని శాతాలలో తెలుపుతారు.

$$\text{సాపేక్ష ఆర్ద్రత} \quad \frac{\text{గాలిలోగల వాస్తవ లేమ}}{\text{నిర్ధిష్ట ఉష్ణోగ్రతలో వాయువు వుండగల గరిష్ట లేమ}} \quad 100$$

**నిర్దిష్ట ఆర్ధత: (Specific Humidity)** నిజమైన నిర్ణిత గాలిలోనున్న వాస్తవ నీటి ఆవిరి మొత్తం అగును.

@KTBS NOT TO BE REPUBLISHED

**మేఘాలు : (Clouds) :** వాతావరణాలో ఉష్ణోగ్రత తక్కువైనపుడు, అందులో జలాంశము ఘనీభవించిన గల నిర్మాణాలైన చిన్న నీటి బిందువుల సమూహము లేక నీటి మంచు కణాల రాశిని 'మేఘాలు' అందురు. ఇవి భూమి పై భాగంలో ఎత్తులోవుంటాయి.

**మేఘాల రకాలు :** మేఘాలు వాటి ఆకారం వలన, ఎత్తు మరియు ఇతర లక్షణాలను ఆధారంగా చేసుకొని నాలుగు రకాలుగా విభజించవచ్చును. అవి ఏవనగా;

**స్ట్రాటస్ మేఘాలు :** ఇవి వాతావరణంలో అత్యంత తక్కువ ఎత్తులోవుంటాయి. భూమి పై నుండి 2. కి.మీ ఎత్తు వరకు ఇవి కనిపిస్తాయి. ఇవి తేలికైన కాగితాలు లేదా విస్తారమైన పొరలుగా కనిపిస్తాయి. పొరలుగా గల మేఘాలు ఉత్తమ వాతావరణానికి సహకారిస్తూ అల్ప వర్షాన్ని కురిపిస్తాయి.

**రాశి మేఘాలు (Cumulus Clouds)** : రాశి మేఘాలు ఊర్ధ్వ ముఖంగా వుంటూ దీని మీద గోపురం వంపులు తిరిగివున్నందున కోసుగడ్డ (కాలీఫ్లవర్) నిర్మాణాన్ని పోలివుంటుంది. ఇవి వర్షాన్ని తెచ్చే మేఘాలు. ఈ మేఘాలు ఉన్ని గుడ్డ మాదిరిగా కనిపించడం వలన 'ఉన్ని గుడ్డ' అని పిలుస్తారు. ఇవి తెలుపు రంగు నుండి నలుపు రంగు వరకు కనిపిస్తాయి. ఇవి సంపూర్ణమైన వర్షాన్ని ఇస్తాయి.

**సిరస్ మేఘాలు: (Cirrus Clouds)** : ఇవి వాతావరణంలో ఉండే అతి ఎత్తైన మేఘములు. అనగా 6 కి.మీల కంటే ఎత్తులో వుంటాయి. ఈ మేఘములు 'ఉంగరముల జుట్టు'ను పోలి ఈకలు లేక నారును పొందిఉన్నట్లు కనుబడుతాయి. ఇవి మంచి వాతావరణమును సూచిం చును. మరియు ఈ మేఘాలలో సూర్యుడు ప్రకాశవంతంగా వెలుగుతాడు. ఈ మేఘాలు పత్తి మాదరింగా తేలుతాయి. వీటి జనప్రియమైన పేరు 'గుర్రపు తోక.

**నింబస్ మేఘాలు : (Nimbus Clouds)** మేఘాలు వర్షాన్ని తెచ్చే మేఘాలై కింది భాగంలో ఉంటాయి ఈ మేఘాలు పొరలు లేదా రాశి మేఘాల ఆకారంలో ఉంటాయి. ఇవి అతి ఎక్కువ వర్షాన్ని మరియు హిమ వర్షాన్ని కురిపిస్తున్నాయి. నింబస్ మేఘాలు మందమైన మేఘాలై అధిక వర్షాన్ని తెచ్చే మేఘాలు.

**వర్షపాతం: (Rainfall)**: వాతావరణంలో తేమాంశం ఘనిభవన చెంది భూమిని చేరే నీటి బిందువులనే 'వర్షం' అని పిలుస్తారు. వర్ష ప్రమాణాన్ని వర్ష మాపకం (**rain guage**)తో కొలవ గలరు. వర్ష ప్రమాణాన్ని ని మిల్లీ మీటర్ లేదా ఇంచులలో కొలుస్తారు.

NOT TO BE REPUBLISHED @KTBS

**వర్షపాతం రకాలు :** వర్షపాతం మూడు రకాలుగా ఏర్పడుతుంది అవి ఏమనగా ఉష్ణ ప్రసరణ వర్షపాతం, పర్వత వర్షపాతం మరియు అవర్తనవర్షపాతం.

**ఉష్ణ ప్రసరణ వర్షపాతం : (Conventional Rainfall)** గాలి వాతావరణం పై ప్రవాహాల రూపంలోకి వెళ్ళి ప్రవాహం వల్ల ఏర్పడే వర్షమును ఉష్ణప్రసరణ వర్షపాతం అందురు. ఉష్ణాంశము ఎక్కువగా ఉన్న సన్నివేశములలో గాలి వేడిక్కి పైకి చలించును. తరువాత చాలా ఎత్తునకు పోయి చల్లబడి దానిలోని నీరు చినుకుల రూపంలో విసర్జన చెందుతూ వర్షం రూపంలో పడును. ఇదే ఉష్ణ ప్రసర్ణ వర్షపాతం. ఇటువంటి వర్షపాతం భూ మధ్య రేఖ వలయంలో మరియు ఉష్ణ వలయ భూ భాగంలో వేసివిలో సామాన్యంగా ఉంటాయి. భూ మధ్య రేఖ ప్రదేశంలో దీనిని 'మద్యాహ్న వర్షం' అంటారు. ఇది ఎక్కువగా పిడుగు, మెరుపులతో కూడివుండి మద్యాహ్నం తరవాత వచ్చును.




పర్యావరణ వర్షం

**పర్వత వర్షపాతం : (Orographic Rainfall)**: భౌగోళికంగా దీనిని ఆరోహణ వర్షపాతం మరియు పర్వత వర్షపాతం అని కూడా అందురు. తేమతో కూడిన గాలి పర్వతాలు అడ్డుగా వచ్చినపుడు అది పైకి వెళుతుంది. పైకి పోయే కొద్ది గాలి చల్లగా దానిలోని నీరు గడ్డ కట్టి వర్షం కురుస్తుంది. ఈ విధంగా పర్వతాల నుండి కురిసే వర్షమే ఆరోహణ వర్షపాతం లేదా పర్వత వర్షపాతం అని అందురు. వర్షపు గాలులను ఎదుర్కోనే పర్వతం వైపు ఎక్కువ పడుతుంది, అప్పుడు గాలికి మరుగున ఉన్న పర్వతానికి అవతలి వైపున గాలి దిగుతుంది. దీని వలన పర్వతం యొక్క ఈ భాగంలో వర్షం తక్కువగా ఉండును. దీనినే వర్ష ఛ్ఛాయ ప్రాతం **(Rainshadow Region)** అని అందురు. ఉదా॥ మంగళూరు– గాలికి ఎదురుగా ఉన్న ప్రాంతం, హాసన – గాలికి ఎదురుగా ఉన్న వర్షాచ్ఛాయ ప్రాతం.




పర్వతవర్షం

©KTBS NOT TO BE REPUBLISHED

**తుఫాను వర్షపాతం : (Cyclonic Rainfall)** : ఉష్ణమండల తుఫానులలో గాలి వృత్తాకారంగా పెరుగుతుంది. దీనివలన గాలిలోని తేమాంశము ఘనీభవించి ధారాకారంగా వర్షం కురుస్తుంది. దీనికి బదులుగా సమశీతోష్ణ వలయంలో తేలికైన ఉష్ణవాయురాశి భారమైన శీతల వాయువు పై పోవును. ఉష్ణవాయు రాశి చాల పైకి పోయి నీరు ఘనీభవించి వర్షం కురియును. వేడి మరియు చల్లని గాలి ద్రవ్యరాశి మధ్య ఉండే వలయంను వాయు ప్రవాహం (Front) అందురు. దీని వలన సమశీతోష్ణవలయం యొక్క ఆవర్తన పవనాల వర్షాన్ని 'గాలి ముఖ వర్షం' అంటారు.

**వర్షపాతం పంపణీ :** భూమిపై వర్షపాతం పంపుణీ ఒక ప్రదేశం యొక్క స్థానం మరియు వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ప్రపంచంలో అత్యంత ఎక్కువగా వర్షం కురిసే అతి ముఖ్యమైన ప్రదేశము లేవనగా భూమధ్యరేఖ వృత్తం, (Equational Circle), ఉప ఉష్ణమండల తూర్పు అంచు, పడమర అంచు 400 మరియు 60 ఉత్తర మరియు దక్షిణ అక్షాంశాల మధ్యగల ప్రదేశములు మరియు అరుదుగా వర్షం కురిసే ప్రదేశాలు ఏవనగా ధ్రువ ప్రదేశాలు, ఉప ఉష్ణమండలానికి పడమర భాగం మరియు ఉష్ణమండలం మరియు సమసీతోష్ణమండల ఎడారులు.

**మీకివి తెలిసుండనీ**

1. భారత దేశంలోని మేఘాలయలోగల మాసిన్‌దాంలో సంవత్సరానికి 1140 సెం.మీ.ల వర్షపాతం నమోదు చేయబడినది. ఈ ప్రాంతం ప్రపంచములో కెల్ల అత్యంత తేమ గల ప్రాంతం.
2. కర్నాటకలోని ఆగుంబెను 'దక్షిణ భారత దేశపు మాసిన్ రాం' అని పిలుస్తారు.
3. భారత దేశంలోని అతి తక్కువ వర్షపాతం రాజస్థాన్‌లోని నందు రూయ్లిలు ఒక సంవత్సరంలో 8.3 సెం.మీ మాత్రం పడుతుంది.
4. చిత్రదుర్గ జిల్లాలోని 'నాయకన హట్టి' కర్నాటకాలో అత్యంత పొడి ప్రదేశము.
5. భూ భాగములో చిలి ప్రదేశములో గల 'అటకామా' ఎడారిలో గడిచిన 200 సంవత్సరాలలో వర్షపాతమే లేదు.

NOT TO BE REPUBLISHED @KTBS

**వాతావరణం మరియు శీతోష్ణస్థితి (Weather and Climate):**

ఒక నిర్ధిష్ట సమయంలో నిర్ధిష్ట ప్రాంతంలో గల వాయుమండల పరిస్థితులను వాతావరణం అంటారు. ఉదా: మేఘావృతం, ఎండ, ఆహ్లాదకరమైన వాతావరణం. వాతావరణం గురించి వైజ్ఞానికంగా అధ్యయనం చేసే శాస్త్రాన్ని వాతావరణశాస్త్రం (Meterology) అంటారు.

ఒక విశాల ప్రాంతంలో దీర్ఘకాలంలోగల వాతావరణాల సరాసరిని శీతోష్ణస్థితి అంటారు. ఉదా: భూ మధ్యరేఖా శీతోస్థితి, టండ్రా శీతోష్ణస్థితి, ఎడారి భూమి శీతోష్ణస్థితి, మెడిటరేనియన్ ప్రాంతవు శీతోష్ణస్థితి మొదలగునవి. శీతోష్ణస్థితి గురించి వైజ్ఞానికంగా అధ్యయనం చేసే శాస్త్రాన్ని శీతోష్ణస్థితి శాస్త్రం అంటారు.

ఒక ప్రదేశం యుక్క పై ప్రభావం చూపు అంశాలు ఏవనగా అక్షాంశం సముద్రం మట్టం నుండి గల ఎత్తు, పవనాలు సముద్రం నుండి గల దూర ప్రాంతం భూమి, జలరాశుల పంపకం, సాగర ప్రవాహాలు మొదలగునవి.

## అభ్యాసాలు

**I. ఈ కింది వాటికి సరైన పదాలతో పూర్తిచేయండి :**

1. వాయుమండలం యొక్క రెండు ప్రధాన వాయువులు ________ మరియు ________
2. వాయు మండలంలోని అత్యంత లోతైన ________
3. సముద్రమట్టంలో వాయుమండలపు సరాసరి పీడనం ________ అయినది
4. పశ్చిమ పవనాలను ________ అనికూడా పిలుస్తారు.
5. వాతావరణం గురించి వైజ్ఞానికంగా అధ్యయనం చేయు శాస్త్రాన్ని ________ అంటారు.

**II. కింది ప్రశ్నలకు జవాబులివ్వండి :**

6. వాతావరణం అనగానేమి?
7. వాతావరణం యొక్క ప్రధానమైన పొరలు ఏవి?
8. ఓజోన్ పొర ప్రాముఖ్యత ఏమిటి?
9. 'శాంత వలయం' అంటే ఏమిటి? అది ఎక్కడ కనిపించును?
10. నిరంతర పవనాల రకాలను తెల్పండి?
11. స్థానిక పవనాలు అనగా నేమి? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి?
12. మేఘాల రకాలను తెల్పండి?
13. వాతావరణం మరియు శీతోష్ణస్థితికి మధ్య గల వ్యత్యాసం తెల్పండి?

@KTBS NOT TO BE REPUBLISHED

## III. కింది వాటిని వివరించండి :

14. అయానుల వలయం
15. సాధారణ దిగువ స్థాయి.
16. శీతవలయం
17. పర్వత వర్షపాతం
18. శీతోష్ణస్థితి శాస్త్రం

## IV. గుర్తుంచుకోవలసిన అంశాలు :

19. సూర్యజనిత ఉష్ణం
20. ఉష్ణోగ్రత పర్యాయాలు
21. పవనవేగ మాపనం
22. నలబైల ఉగ్రగాలి
23. వృష్టి మేఘాలు
24. వాతావరణ శాస్త్రం

## V. కార్యాచరణం

1. అక్షాంశాల ఆధారంగా ఉష్ణ మండలాలను సూచించే చిత్రపటం గీయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

* * * * *

అధ్యాయం – 14

# అర్థశాస్త్రం అర్థం మరియు మహత్వం

P5M9Z9

**ఈ అధ్యాయంలో అభ్యసనం తరువాత మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- అర్థశాస్త్రపు అర్థం.
- అర్థశాస్త్రం యొక్క అధ్యయనపు ప్రాముఖ్యత.
- ఆర్థిక కార్యకలాపాలు, ఉత్పాదన మరియు ఉత్పాదనా భాగాలు.

**పీఠిక :**

అర్థశాస్త్రం ఒక సమాజ విజ్ఞానం. అది వ్యక్తులు, ఆర్థిక కార్యాచరణాలు, వాణిజ్య సంస్థలు, సమాజపు మరియు జాగతిక ఆర్థిక సమస్యల గురించి వివరిస్తుంది. ఈ ప్రపంచాన్ని జీవించడానికి ఒక ఉత్తమ స్థలంగా నిర్మాణం చేయడం అర్థశాస్త్రం యొక్క మూల ఉద్దేశం. అందువలన అర్థశాస్త్రం అనగానేమి? అర్థశాస్త్రపు ప్రాముఖ్యత ఏమిటి? ఈ ప్రశ్నలన్నింటికి జవాబులు వివిధ విషయాల గురించి తెలుసుకోవడం ఈ అధ్యాయం యొక్క ఉద్దేశం.

భారతీయులు ప్రాచీన కాలం నుండి మానవుని ఆర్థిక కార్య కలపాల అధ్యయనానికి అధికంగా ప్రాముఖ్యతనిచ్చారు. మనుస్మృతిలో వ్యవసాయం, పరిశ్రమ పన్ను, రాబడి వంటి మొదలైన అర్థిక అంశాల గూర్చి వివరణాత్మక సమాచారాన్ని అందిస్తుంది. మౌర్యుల కాలంనాటి కౌటిల్యుడు ''అర్థశాస్త్రం'' అనే గ్రంథాన్ని రచించారు. ఇది దేశ పరిపాలన వివరాలతో పాటు ఆర్థిక నిర్వహణ మరియు ప్రజా ఆర్థిక వ్యవస్థ గురించి వివరణాత్మక సమాచారాన్నీ అందిస్తుంది.

**అర్థశాస్త్రం యొక్క అర్థం :**

అర్థశాస్త్రం అనే పదం ఇంగ్లీషు భాషలోని 'ఎకనామిక్స్' అనే పదానికి పర్యాయ పదంగా వాడుకలో ఉన్నది. ఎకనామిక్స్ అనే పదం గ్రీక్ భాషలోని 'ఓకోస్' మరియు 'నోమోస్'అనే రెండు పదాలతో కూడినది. గ్రీక్ భాషలో ఓకోస్ అనగా 'గృహం' (కుటుంబం) అని, నోమోస్ అనగా నిర్వహణ అని కూడ అర్థం ఉంది. అయితే, అది కేవలం కుటుంబ నిర్వహణయొక్క అధ్యయనానికి మాత్రమే పరిమితం కాలేదు. కాల క్రమేణ ఆర్థిక శాస్త్రం యొక్క వ్యాప్తి విస్తరణచెంది, జాతీయ, అంతర్జాతీయ స్థాయివరకు విస్తరించింది.

అర్థశాస్త్రం యొక్క అధ్యయన విషయం కాలానుగుణంగా ఎప్పటికప్పుడు మారుతూ వచ్చింది. 18 వ శతాబ్ధంలో అర్థశాస్త్రం యొక్క పితామహుడైన 'ఆడంస్మిత్' గారు '' అర్థశాస్త్రం సంపద గురించి అధ్యయనం చేసే శాస్త్రం'' అని వివరించారు.

© KTBS NOT TO BE REPUBLISHED

**అర్థశాస్త్రం యొక్క అధ్యయన మహత్వం :**

మానవుని అనేక కార్యకలాపాల వెనుక ఆర్థిక అంశం దాగివుంది. అర్థశాస్త్రం మన దినవిత్య అర్థశాస్త్రంయొక్క జీవనానికి అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. ప్రతి పౌరుడికి ఆర్థిక పరిజ్ఞానం అవసరం ఈ క్రింది అంశాలు అర్థ శాస్త్ర అధ్యయన ప్రాముఖ్యతను తెలియచేస్తాయి.

- అర్థశాస్త్రం మనచుట్టు ప్రక్కల కనిపించే సామాజిక-ఆర్థిక సమస్యలైన లాంటి పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు మొదలగు వాటిని తెలుసుకోవడానికి మరియు వాటి పరిష్కార మార్గాలను కనుగొనుటకు సహాయపడును.
- మనలో వుండే పరిమితమైన వనరులతో కోరికలను సంతృప్తివరచడానికి ప్రయత్నించిన పుడు బహుళ సమస్యలు తలెత్తుతాయి. ఇటువంటి సందర్భాలలో అర్థ శాస్త్రం పరిష్కారాలను అందించును.
- తయారాదారులు వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేయునపుడు వారు ఏమి ఉత్పత్తి చేయాలి? ఎలా ఉత్పత్తి చేయాలి? ఎవరికోసం ఉత్పత్తి చేయాలి? మరియు వాటిని ఏ ధరలకు ఉత్పత్తి చేయాలి? అనే ప్రాథమిక సమస్యలను ఎదుర్కొంటారు. ఇంటువంటి సందర్బాలో అర్థశాస్త్రం మార్గదర్శనం అందిస్తుంది.
- అర్థ శాస్త్రం ధరల హెచ్చు తగ్గుల యొక్క కారణాలు మరియు పరిణామాలను గుర్తించి. మరియు ధరలలో స్థిరత్వాన్ని కొనసాగించడానికి వ్యూహాలను సూచిస్తుంది.
- భూమి, నీరు, అడవులు వంటి సహజ వనరులు పరిమితంగా ఉంటాయి. మరియు వాటిని పొదుపుగా సమర్థవంతంగా ఉపయోగించడంతోపాటు ఈ వనరులు భవిష్యత్ తరాల వారికి అందుబాటులో ఉంచడానికి మార్గాలను సూచిస్తున్నాయి.

ఈవిధంగామనదైనందినజీవితంలోజీవనానికిఅర్థ శాస్త్రం మనకు సహాయం చేస్తుంది. అందువల్ల అర్థశాస్త్ర అధ్యయనం మనకు జ్ఞానోదాయకమే కాక లాభదాయకం కూడా అయినది.

> అర్థశాస్త్రం అధ్యయనం జ్ఞానాన్ని పెంచడంగాక లాభదాయకంఅయింది.
> **- ఎ.సి. పిగూ**

**ఆర్థిక కార్యాచరణాలు :**

మానవునిలో అనంతమైన కోరికలు ఉంటాయని ఇంతకు ముందే చెప్పుకున్నాం. ఈ కోరికలను సంతృప్తిపరిచే శక్తి వస్తువులు మరియు సేవలలో ఉంటుంది. దీనిని తుష్టిగుణం అని అంటాం. ఉదా: మనకు ఆకలిగా ఉన్నప్పుడు భోజనం చేస్తాం. మన కోరికను తీర్చే శక్తి భోజనానికి ఉంది. దాహం వేసినపుడు నీళ్ళు తాగాలనే కోరిక పుడుతుంది. నీటికి దాహం తీర్చే శక్తి ఉంది.

> కోరికలే అన్ని ఆర్థిక కార్యా చరణాలకి మూలం.

©KTBS NOT TO BE REPUBLISHED

మనం ప్రతి నిత్యం వినియోగించే సేవలకు మరియు వస్తువులకు చాలా వరకు కొరత ఉంటుంది. అవి ఉచితంగా లభించవు. కనుక వాటికి డబ్బు చెల్లించి కొనుగోలు చేయాలి. ఇలాంటి సేవలను, వస్తువులను ఆర్థిక సరుకు–సేవలంటారు. అలాగైతే దీనికి కావలసిన డబ్బును మనం ఎలా సంపాదించాలి? మనం డబ్బు సంపాదన కోసం ఏదో ఒక ఉద్యోగం చేయాలి. ఈ విధంగా మానవుడు తన నైపుణ్యాన్ని, శ్రమను ఉపయోగించి డబ్బును సంపాదిస్తాడు. ఆ డబ్బుతో తన కోరికలను సంతృప్తిపరచుకుంటాడు. మానవుడు ధనాన్ని, సంపదను సంపాదించి దాని ద్వారా తన కోరికలను సంతృప్తిపరచుకోవటానికి వివిధ కార్యకలాపాలలో నిమగ్నమౌతాడు. ఇలాంటి కార్యకలాపాలను ఆర్థిక కార్యకలాపాలు అని అంటారు.

మానవుని ఆర్థిక కార్యకలాపాల యొక్క ముఖ్య ఉద్దేశం మానవుల కోరికలను తీర్చడం. ఏ సమాజంలో నైనా ఆర్థిక కార్యకలాపాలు కొన్ని నియమాలు మరియు సంప్రదాయాల పరిధిలో జరుగుతాయి. మానవ ఆర్థిక కార్యకలాపాలను ప్రధానంగా నాలుగు గుంపులుగా వర్గీకరించవచ్చు.

**1. ఉత్పత్తి కార్యకలాపాలు :** మానవుడు వస్తు సేవలను ఉత్పత్తి చేయటానికి చేపట్టే కార్యకలాపాలే ఉత్పత్తి కార్యకలాపాలు. ఉదాహరణ వ్యవసాయం, పశుపోషణ, మత్స్యపరిశ్రమ, గనుల త్రవ్వకం, అడవుల పెంపకం, వివిధకాల పరిశ్రమలు, రవాణా, సమాచార సాధనాలు మొదలగునవి.

**2. వినియోగ కార్యకలాపాలు :** వస్తుసేవలను వినియోగం కోసమే ఉత్పత్తి చేస్తాడు. మానవుడు తన ప్రస్తుత కోరికలను సంతృప్తిపరచుకోవటానికి వస్తు సేవలను ఉపయోగిస్తూనే ఉంటారు. ఈ కార్యకలాపాలను వినియోగ కార్య కలాపాలని పేర్కొనవచ్చు.

**3. వినిమయ కార్యకలాపాలు :** ఉత్పత్తిదారుడు వినియోగదారుని కోసమే వస్తువులను ఉత్పత్తిచేస్తాడు. ఉత్పత్తిదారుడు తను ఉత్పత్తిచేసిన వస్తువులను వినియొగదారునికి సరఫరా చేయటానికి మార్కెట్ వ్యవస్థ స్థాపించబడింది. ఇక్కడ వస్తువుల సేకరణ, సరఫరా, క్రయ విక్రయాల కార్యకలాపాలు జరుగును.

**4. పంపిణీ కార్యకలాపాలు:** ఉత్పత్తి నుంచి వచ్చే ఆదాయాన్ని ఉత్పత్తికి సహాయపడే ఉత్పత్తి కారకాలకు పంచవలసి ఉంటుంది. ఇది ఉత్పత్తి వ్యయాన్ని నిర్ణయించే కార్యకలాపాలను కలిగి ఉంటుంది. ఆదాయం ప్రజలందరికీ న్యాయంగా పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

మానవుడు తన దైనందిన జీవితంలో కేవలం ఆర్థిక కార్యకలాపాలను మాత్రం చేపట్టలేడు. అతడు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య సాంస్కృతిక, మతపరమైన మొదలైన అనేక ఆర్థికేతర కార్యకలాపాలు కొన్ని సందర్భాలలో ఆర్థిక కార్యకలాపాలగును ఉదా: ఉపాధ్యాయుడే ఇంటిలో ఉచితంగా విద్యాబోధన చేస్తే అది ఆర్థికేతర కార్యకలాపమగును, ఆ ఉపాధ్యాయుడే డబ్బు తీసుకొని విద్యాబోధన చేస్తే అది ఆర్థిక కార్యకలాపమగును.

NOT TO BE REPUBLISHED ©KTBS

## అభ్యాసాలు

I. **ఈ కింది వాటికి సరియైన పదాలతో నింపండి :**

1. 'అర్ధశాస్త్రం' పదం గ్రీకు భాషలోని ________ మరియు ________ అనే పదాల నుంచి ఆవిర్భవించింది.
2. మౌర్యుల ఆస్థానంలో ఉన్న కౌటిల్యుడు రచించిన గ్రంథం ________
3. సరుకులు – సేవలు మానవుని కోరికలను సంతృప్తిపరిచే గుణాన్ని ________ అంటారు.
4. డబ్బు కోసం చేసే మానసిక మరియు శారీకిక పనులను ________ అని అంటారు.

II. **కింది ప్రశ్నలకు ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.**

5. అర్ధశాస్త్రం అంటే ఏమిటి?
6. అర్ధశాస్త్రం పితామహుడిగా ఎవరిని పిలుస్తారు?
7. ఆర్థిక కార్యకలాపాలు అనగా ఏమి?
8. ఒక విద్యార్థి పెన్ను కొనుగోలు చేసి ఉపయోగిస్తాడు. ఇది ఏ రకమైన ఆర్థిక కార్యకలాపం?

III. **కిందీ ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

9. మానవుని వివిధ ఆర్థిక కార్యకలాపాలు ఏవి?
10. అర్ధశాస్త్రాన్ని మనం ఎందుకు అధ్యయనం చేయాలి?
11. అర్ధశాస్త్రం యొక్క అర్థం కాలానుగుణంగా ఎలా మారింది?

VI. **కార్యాచరణాలు:**

1. మీ కుటుంబ సభ్యులు చేయుచున్న ఆర్థిక కార్యకలాపాల జాబితాను తయారు చేయండి.
2. మీ చుట్టుప్రక్కల లేదా మీ గ్రామంలోని ప్రజలు చేయు వివిధరకాల ఆర్థిక కార్యకలాపాలను గుర్తించండి.
3. ప్రతిదినం మీరు ఉపయోగిస్తున్న వస్తువుల జాబితాను తయారు చేయండి.
4. రైతులు తమ భూమిలో ఏ విధమైన పంటలను పండిచాలనే నిర్ణయాన్ని ఎలా తీసుకుంటారో గమనించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

IZDZQ1

## అధ్యాయం – 15

# వాణిజ్యం – అర్థం మరియు ప్రాముఖ్యత

**ఈ అధ్యాయంలో అభ్యసనం తరువాత మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- వాణిజ్య లక్ష్యాలు (ఉద్దేశాలు)
- వాణిజ్య విభాగాలైన దేశీయ వాణిజ్యం, విదేశీ వాణిజ్యం మరియు పునర్ ఎగుమతి వంటి వాణిజ్య రకాలు మరియు ప్రాముఖ్యత.
- గృహ పరిశ్రమలు మరియు చిన్న తరహా పరిశ్రమల తయారు సమస్యలు
- వ్యాపార నీతి సూత్రాలు.

© KTBS NOT TO BE REPUBLISHED

వాణిజ్యం కూడా ఒక ముఖ్యమైన ఆర్థక కార్యకలాపం. ఇది ప్రధానంగా వినియోగదారులకు వస్తువులు మరియు సేవలను సరఫరా చేయడం అయినది.

వ్యాపారం ప్రధానంగా రెండు లక్ష్యాలతో రూపొందించ బడింది. అవి ఏమనగా.

1. ఆర్థిక ఉద్దేశాలు 2. సామాజిక ఉద్దేశాలు

**1. ఆర్థిక ఉద్దేశాలు :** మనం సాధారణంగా వాణిజ్యం యొక్క ముఖ్య ఉద్దేశ్యం లాభాన్ని ఆర్జించడమే అని అనుకుంటాము. కానీ వ్యాపారం యొక్క ఉద్దేశం న్యాయమైన లాభాన్ని పొందడం, ఇది వాణిజ్యాన్ని సజావుగా కొనసాగించడానికి, తగినంత ఖర్చులు భరించి వ్యాపారవేత్త సౌకర్యవం తమైన జీవితాన్ని గడపాలి వ్యాపారం వినియోగదారులకు వస్తువులు మరియు సేవలను సరఫరా చేస్తుంది మరియు వినియోగదారులను సృష్టిస్తుంది. వనరునలు ఉపయోగించి తగినత మొత్తంలో వస్తువులను ఉత్పత్తిచేస్తుంది. కొత్త కొత్త ఆవిష్కరణల ద్వారా ఉత్పత్తిలో మార్పులను తీసుకువ స్తుంది. కొత్త ఉత్పత్తుల గురించి ప్రకటలన ద్వారా వినియోగదారులకు తెలియ పరుస్తుంది.

**2. సామాజిక ఉద్దేశాలు :** వాణిజ్యం దేశ ప్రగతికి అవసరమైన వస్తువునలను ఉత్పత్తిచేస్తుంది మరియు అందిస్తుంది. చాలా మంది ప్రజలకు ఉద్యోగాలను కల్పించి వారికి జీతం ద్వారా వచ్చే ఆదాయం లేదా వేతనం వారి జీవన పరిస్థితులను మెరుగు పరచడంలో సహాయపడుతుంది. పన్నులు చెల్లించడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి దేశాభివృద్ధికి సహాయ పడుతుంది. పాఠశాల మరియు కళాశాలలను, ఆసుపత్రులను, సముదాయ భవనాలను ప్రారభించి వాటి నిర్వహణ బాధ్యతను చెపడుతుంది. ఉద్యానవనం, ఆట మైదానం నిర్వహణ మొదలైన వాటి ద్వారా సామాజిక సంక్షేమం కోసం కృషి చేస్తుంది.

**వ్యాపారం, పరిశ్రమలు మరియు సేవలు :** వ్యాపారం వాణిజ్యంలో ఒక భాగం. వస్తువును కొనుగోలు చేయడం మరియు వినియోగదారులకు విక్రయించడాన్ని వ్యాపారం అని అంటారు.

ఈ వ్యాపారమును మూడు రకాలుగా విభజించవచ్చును.

అవి ఏవనగా : 1. అంతర్గత లేదా దేశీయ వ్యాపారం

2. విదేశీ లేదా అంతర్జాతీయ వ్యాపారం

**1. అంతర్గత లేదా దేశీయ వ్యాపారం :** ఒక దేశం లోపల జరిగే వ్యాపారమును అంతర్గత వ్యాపారం అని అంటాము. ఈ వ్యాపారం చిల్లర వ్యాపారులు, టోకు వ్యాపారులచే నిర్వహించబడుతుంది.

**చిల్లర వ్యాపారులు :** వీరు సాధారణంగా వినియోగ దారులు నివసించే ప్రదేశాలలో తమ వ్యాపారాన్ని నిర్వహిస్తారు. వీరు హోల్‌సేల్ (టోకు) వ్యాపారుల నుంచి పెద్ద మొత్తంలో సరుకులు కొనుగోలు చేసి చిన్న మొత్తంలో వినియోగదారులకు విక్రయస్తారు. వీరి ద్వారా మనకు చాలా ఉపయోగాలు ఉన్నాయి. అవి ఏవనగా చిల్లర వ్యాపారులు వస్తువులను పంపిణీ చేయడంలో చివరివారు. వారు వివిధ తయారాదారులు ఉత్పత్తి చేసే వస్తువులను టోకు వ్యాపారుల నుండి కొనుగోలు చేసి వినియోగదారులకు సరఫరా చేస్తారు. తరుచుగా వచ్చే వ్యాపార నష్టాలను వారే భరిస్తారు. వస్తువులను వాటి ప్రమాణాలు ప్రకారం వేరుచేసి వినియోగ దారుల ఇష్టానుసారు వారికి అందిస్తారు. వినియోగదారులకు రుణ సౌకర్యాన్ని కూడా అందిస్తారు. మార్కెట్‌లో కొత్తగా వచ్చిన వస్తువుల సమాచారాన్ని వినియోగదారులకు అందిస్తారు. ఏదైనా ఒక నిర్ధిష్ట వస్తువు లేకపోతే పర్యాయ వస్తువుల గురించి తెలియజేస్తారు. ఈ చిల్లర వ్యాపారం వివిధ మర్గాల్లో జరుగుతుంది. వాటిలో ముఖ్యమైనవి ఏవనగా శాశ్వత దుకాణాలు మరియు సంచార వ్యాపారాలు.

**శాశ్వత దుకాణాలు :** వీరు ఒక నిర్ధిష్టప్రాంతంలో దుకాణాలు తెరిచి వస్తువులను విక్రయిస్తుంటారు. (వ్యాపారులను వర్తకులు అని కూడా అంటారు.)



శాశ్వత అంగళ్ళు

NOT TO BE REPUBLISHED ©KTBS

**సంచార వ్యాపారులు :** వీరు ఒక నిర్దిష్ట స్థలంలో వ్యాపారం చేయరు. వీరిలో ప్రధానంగా రోడ్డు ప్రక్కన వ్యాపారులు (మార్కెట్ వ్యాపారులు) తలపై మోసుకొని తిరిగి అమ్మే వ్యాపారులు, తోపుడు బండి వ్యాపారులు మరియు సంతలో అమ్మే వ్యాపారులువుంటారు.

**తలపై బుట్టను పెట్టుకొను అమ్మే వ్యాపారులు :** వీరు సరకులను తలపై మోసుకొని వీధి వీధుల్లో తిరిగి ఇంటి గుమ్మం వద్దకు వచ్చి వస్తువులను అమ్ముతారు. వీరు సాధారణంగా ఒకే విధమైన సరుకులను అమ్ముతారు. ఉదా:కూరగాయలు అమ్మేవారు, పువ్వులు అమ్మేవారు.



**తలపై బుట్టను పెట్టుకొని అమ్మే వ్యాపారి.**



**తోపుడు బండి వ్యాపారి**

**తోపుడు బండి వ్యాపారులు :** వీరు అనేక సరుకులను తోపుడు బండిలో నింపుకొను వీధి వీధుల్లో తిరిగి ఇంటి గుమ్మం దగ్గరకు వచ్చి సరుకులను అమ్ముతారు.



**రోడ్డు ప్రక్కన వ్యాపారి**

**రోడ్డు ప్రక్కన వ్యాపారులు :** వీరు ప్రజలు రద్దీగా ఉండే వీధి మూలల్లో లేదా రోడ్డు ప్రక్కన తమ వస్తువులను పెట్టుకొని వ్యాపారం చేస్తారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

**సంత వ్యాపారులు :** కొన్ని గ్రామాలలో వారానికొకసారి సంత జరుగును. వివిధ వస్తువుల వ్యాపారులు తమ వస్తువులను సంతలకు తీసుకువచ్చి చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు వస్తువులను అమ్ముతారు. మరో విశేషం ఏమిటంటే, గ్రామాల ప్రజలు తాము పండించిన లేదా ఉత్పత్తి చేసిన వస్తువులను తెచ్చి అమ్ముతారు. ఉదా: కూరగాయలు కోడిగ్రుడ్లు, వెన్న, నెయ్యి, ఇనుప ఉపకరణాలు, బుట్టలు, దుప్పట్లు మొదలైనవి. దీంతో వచ్చే ఆదాయంతో తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఇవే కాకుండా కొన్ని గ్రామాలలో సంవత్సరానికి ఒకసారి జాతరలు జరుగుతాయి. అక్కడ కూడా సరుకులు అమ్మేవారు వచ్చి తమ వస్తువులను వినియోగదారుకు విక్రయిస్తారు.



**సంత వ్యాపారులు**

@KTBS NOT TO BE REPUBLISHED

**టోకు వ్యాపారం** (Whole sale Trade) **:** ఈ వ్యాపారంలో వ్యాపారులు సరుకులను ఎక్కువ పరిమాణంలో తయారుదారుల నుండి వస్తువులను కొనుగోలు చేసి, తక్కు పరిమాణంలో చిల్లర వ్యాపారులకు విక్రయిస్తారు. టోకు వ్యాపారులు ఒకటి లేదా రెండు రకాల వస్తువులను విక్రయిస్తారు.

1) వీరు చిల్లర వ్యాపారులకు అనేక విధాలుగా సహాయ చేస్తారు.

2) తక్కువ ప్రమాణంలో ఎప్పటికప్పుడు సరుకులను అందించడంతో పాటు వారికి రుణ సదుపాయాలను కూడా కల్పిస్తారు.

3) వారి తరపున ప్రకటనలు చేస్తారు.

4) మార్కెట్ వివరాలను తెలియచేస్తారు.

5) ఎక్కువగా లాభాన్ని ఆశించరు.

6) తయారాదారులకు కూడా మార్కెట్ వివరాలను, ధరల హెచ్చు తగ్గులను వినియోగదారుల ఇష్టాలను తెలియజేస్తారు.

7) ఉత్పత్తిదారుల తరపున కూడా ప్రకటనలు చేస్తారు.

8) ఉత్పత్తి చేసిన వస్తువులను నిల్వ చేయడంలో సహాయం చేస్తారు.

**2) విదేశీ వ్యాపారం :** రెండు దేశాల మధ్య జరిగే వ్యాపారాన్ని విదేశీ వ్యాపారం అని అంటాం. విదేశీ వ్యాపారాన్ని మూడు భాగాలుగా విభజించవచ్చు. అవి ఏవనగా దిగుమతి, ఎగుమతి మరియు పునః ఎగుమతి.

**a) దిగుమతి :** ఒక దేశం తన అవసరాల కోసం ఇతర దేశాల నుండి వస్తువులను కొనుగోలు చేస్తే, దానిని దిగుమతి అని పిలుస్తాము.

**b) ఎగుమతి :** ఒక దేశం ఇతర దేశాలకు ఆ దేశం ఉపయోగం కోసం వస్తువులను విక్రయిస్తే దానిని ఎగుమతి అని పిలుస్తాము.

**c) పునః ఎగుమతి :** కొన్ని దేశాలు ఇతర దేశాల నుండి వస్తువులను కొనుగోలు చేసి వాటిని మరొక దేశానికి అమ్ముతారు. దానిని పునః-ఎగుమతి అని పిలుస్తారు.

ఉదా: సింగపూర్, మధ్య ఆసియాలోని కొన్ని దేశాలు, ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు ఇలాంటి వ్యాపారం చేస్తున్నాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

**విదేశీ వ్యాపారం యొక్క ఆవశ్యకత :** ప్రపంచంలోని ఏ దేశం కూడా అన్ని వసరులతో సమృద్ధిగా లేదు. కొన్ని దేశాల్లో కొన్ని వనరులు సమృద్ధిగా దొరుకుతాయి, ఆ వనరులను ఉపయోగించి కొన్ని వస్తువులను మాత్రమే అధికంగా ఉత్పత్తి చేస్తున్నారు. దేశం అవసరాలు ముగిసిన తర్వాత, మిగిలిన వస్తువులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు. అదే విధంగా ఏ దేశాలలో వనరుల కొరత ఉందో ఆ దేశాలు తమకు కొరత ఉన్న వనరులను ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకుంటారు. అందుకే ప్రతి దేశానికి విదేశీ వ్యాపారం అవసరం ఉంది మరియు ఇది రోజు రోజుకూ పెరుగుతూ అవసరంగా మారింది. విదేశీ వ్యాపారం దేశాల మధ్య స్నేహపూర్వత సంబధాలను ఏర్పరచుకోవడానికి సహాయం చేస్తుంది.

**పరిశ్రమలు :** పరిశ్రమ ఒక ఆర్థిక కార్యకలాపం పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి, ఖనిజాలను వెలికితీయడం, మరియు కొన్ని సేవలను అందించే కార్యకలాపాలను కలిగి వుంది. పరిశ్రమలను ప్రాథమిక పరిశ్రమలు మరియు ద్వితీయ పరిశ్రమలని రెండు భాగాలుగా విభజించవచ్చు.

**పరిశ్రమ**

- **ప్రాథమిక పరిశ్రమలు**
  - జెనెటిక్ సైంటిఫిక్ పరిశ్రమలు (Genetic)
  - గనుల తవ్వక పరిశ్రమలు (Extractive)
- **ద్వితీయ పరిశ్రమలు**
  - ఉత్పాదక పరిశ్రమలు (Manufacturing)
  - నిర్మాణ పరిశ్రమలు Constructive)

**ప్రాథమిక పరిశ్రమలు :** ఈ పరిశ్రమలు ప్రకృతి సహాయంతో వస్తువులను ఉత్పత్తి చేస్తాయి. ఉదా :వ్యవసాయం, మత్స్యపరిశ్రమ, పాడి పరిశ్రమ, గనుల తవ్వకం మొదలైనది. ఈ పరిశ్రమలను జెనెటిక్ సైంటిఫిక్ మరియు ముడి సరుకులను వెలికి తీయు గనుల త్రవ్వక పరిశ్రమలుగా విభజించవచ్చును.

**అ) జెనెటిక్ సైంటిఫిక్ పరిశ్రమలు :** ఈ పరిశ్రమలు వివిధ ధాన్యాలు, మొక్కలు మరియు జంతువుల పునరుత్పత్తిలో పాల్గొంటుంది, వీటిని విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయం సంపదను పెంచు తుంది. ఉదా : తోటపని, పాడి పరిశ్రమ కొళ్ళ పెంపకం మొదలైనది.

**ఆ) గనుల తవ్వకపు పరిశ్రమలు :** ఈ పరిశ్రమ భూమి యొక్క ఉపరితలం నుండి వివిధ రకాల ముడి పదార్థాల తొలగింపులో పాల్గొంటాయి. (ఇది అంతంకాని పరిశ్రమగా పిలువబడుతుంది) ఉదా: ముడి పదార్థాలను బయటకు తీయడం, తైల (చమురు) బావులు.

**ద్వితీయ పరిశ్రమలు :** ఈ పరిశ్రమలు శ్రమతో కూడుతున్నవి కాబట్టి ఇందులో మానవుని పాత్ర ముఖ్యమైనది. ఈ పరిశ్రమలను ఉత్పాదనా పరిశ్రమలు మరియు నిర్మాణ పరిశ్రమలుగా విభజించవచ్చు.

**అ) ఉత్పాదనా పరిశ్రమలు :** ఈ పరిశ్రమలు ముడి పదార్థాలు లేదా తయారు చేసిన వస్తువులను తుది ఉత్పత్తులుగా మారుస్తాయి. ఈ ప్రరిశ్రమలు అధికంగా మానవుని శ్రమను ఉపయోగించుకుంటాయి మరియు వినియోగదారులకు అనేక అవసరాలను తీరుస్తుంది, ఉదా: ఇనుప ధాతువును ఉక్కుగా మార్చడం, చెరుకును చక్కరగా మార్చడం మొదలైనవి.

**ఆ) నిర్మాణ పరిశ్రమలు :** ఈ సంస్థలు రోడ్డు, కాలువ, వంతెన వంటి మౌలిక సదుపాయాలను నిర్మించడానికి కృషి చేస్తాయి. ఇది రవాణా వంటి ప్రధాన ఆర్థిక కార్యకలాపాల వేగవంతమైన వృద్ధికి దారి తీస్తాయి..

## గృహ పరిశ్రమలు మరియు చిన్న తరహా పరిశ్రమలు :

గృహ పరిశ్రమలను కుటీర పరిశ్రమలని కూడా అంటారు. వీటిని చేతివృత్తులవారు వారి ఇళ్ళలోనే నడుపుతుంటారు. వారికి వారి కుటుంబ సభ్యులు మరియు పని నేర్చుకునేవారు (Apprentice)సహాయం చేస్తారు. ఇవి ప్రధానంగా గ్రామాల్లో కేంద్రీకృతమై ఉన్నాయి. ఈ పరిశ్రమలు సాధారణంగా స్థానిక మార్కెట్ కోసం వస్తువులను ఉత్పత్తి చేస్తాయి. ఈ పరిశ్రమలో

©KTBS NOT TO BE REPUBLISHED

ఉత్పత్తి చేయబడిన కొన్ని వస్తువులు ఏవనగా వెదురు బుట్టలు, చెక్కసామాగ్రి, చాపలు, రాతి శిల్పాలు, కమ్మరిపని, కుండలను తయారు చేయడం మొదలైనవి.

**చిన్న తరహా పరిశ్రమలు :** ఒక నిర్దిష్ట నిర్మాణంలో స్థాపించి ఉంటాయి. కూలీ కార్మికులను నియమించుకుంటారు. ముడి పదార్థాలను సేకరించి తక్కువ ప్రమాణంలో వస్తువులను ఉత్పత్తిచేస్తాయి. చిన్న తరహా యంత్రాలను మరియు విద్యుత్ శక్తిని ఉపయోగిస్తాయి. ఇక్కడ ఉత్పత్తి చేయబడిన వస్తువులు స్థానిక మార్కెట్లలో కాకుండా విదేశీ మార్కెట్లకు కూడా సరఫరా అవుతాయి. ఇక్కడ ఉత్పత్తి చేయబడిన కొన్ని వస్తువులకు ఉదాహరణలు ఏవనగా రసాయనిక వస్తువులు, ఇంజినీరింగ్ వస్తువులు, పాదరక్షలు, సైకిళ్ళు, రేడియో, కుట్టు యంత్రాలు మొదలైనవి.



కుటీర పరిశ్రమలు

NOT TO BE REPUBLISHED @KTBS

**వ్యాపారం సజావుగా నిర్వహించడం కోసం సేవలు :** వ్యాపారం సజావుగా సాగేందుకు వ్యాపార అనుబంధ సేవలు ఆనవాయితీగా మారాయి. వీటిని వ్యాపార సాధనాలని లేదా వ్యాపార సేవలని పిలుస్తారు. సరకులను ఉత్పాదక ప్రదేశాల నుండి వినియోగదారులకు అందించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి స్థలం యొక్క కొరత నష్ట భయం, సమయభావం, ఆర్థిక ఇబ్బంది, అవగాహన లేకపోవడం మొదలైనవి. కొన్ని సేవలు ఈ అవాంతరాల నివారణను సులభతరం చేస్తాయి, వీటిని వాణిజ్య అనుబంధాలు అని కూడా పిలుస్తారు.

**1) స్థలం కొరత – రవాణా :** స్థల ఇబ్బందిని నివారించడానికి రవాణా సేవలను ఉపయోగించబడతాయి. భూరవాణా, రైలు రవాణా, జల రవాణా మరియు వాయు రవాణా మొదలైనవి

రవాణావ్యవస్థ యొక్క వివిధ రకాలు. ఉత్పత్తిదారుల నుండి వ్యాపారులకు మరియు వ్యాపారుల నుండి వినియోగదారులకు ఉత్పత్తులను పంపిణి చేయడంలో ఈ రవాణా సౌకర్యాలు సహాయ పడతాయి.

**2) ఆర్థిక సేవా బ్యాంకులు :** ఉత్పత్తిదారుల నుండి వినియోగదారునికి వస్తువులను పంపిణీ చేసే ప్రక్రియలో ఆర్థిక సమస్య తలెత్తుతుంది అన్ని స్థాయిలలో నిధులు అవసరం. ఆ వస్తువుల ను నగదుగా మార్చుకోవడానికి డబ్బు మాధ్యమం కూడా చాలా అవసరం. ఈ సమస్యలను బ్యాం కులు మరియు ఇతర ఆర్థిక సంస్థల ద్వారా నివారించబడతాయి. బ్యాంకులు వ్యాపారులకు అధిక మొత్తంలో ఆర్థిక సౌలభ్యాన్ని అందిస్తాయి మరియు వ్యవహారం సజావుగా కొనసాగిం చటకు దోహపడతాయి.

**3) నష్ట భయం – భీమాసంస్థలు :** సరుకులను ఉత్పత్తిదారుల నుండి వినియోగదారులకు రవాణా చేయునపుడు లేదా వాటిని గిడ్డంగిలలో నిల్వచేయునపుడు అవి నాశనమవుతాయి లేదా నాణ్యతలో క్షీణత వంటి అనేక ప్రమాదాలున్నాయి. ఈ నష్టాన్ని పూడ్చడానికి భీమ సౌకర్యాలు ఉన్నాయి. వీటిలో ముఖ్యమైనవి అగ్ని భీమా, జల భీమా. ఈ విధంగా భీమా సంస్థలు భీమా సం స్థలు వ్యాపారం సజావుగా సాగడానికి సేవలను అందిస్తాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

**4) సమయాభావం–సేకరణ** : వస్తువులు ఉత్పత్తి మరియు వినియోగం వేర్వేరు సమయాల్లో జరుగుతుంది. అయితే వీటిని ఎప్పటికప్పుడు వినియోగదారులకు అందించేందుకు భద్రపరచ వలసి వస్తుంది. దీనికోసం గిడ్డంగులు సేవలను అందిస్తాయి. ఈ గిడ్డంగులు వైజ్ఞానిక పద్ధతిలో నిర్మించబడివుంటాయి. కొన్ని గిడ్డగులలో శీతలీకరణ వ్యవస్థ కూడా ఉంటుంది.

**5) జ్ఞానం కొరత ప్రకటనలు :** ఉత్పత్తిదారుల నుండి వినియోగదారులకు సరుకులను పింపిణీ చేయు సందర్భాలలో తరచుగా సరుకులపై జ్ఞానం మరియు అవగాహన కలిగించవలసి ఉంటుంది. కొత్త వస్తువుల ఉత్పత్తిలో లేదా పత్యామ్నాయాలను ఉపయోగించిన ప్రకటనల సేవా పరిజ్ఞానం లేదా అవగాహనను కలిగించి వ్యాపార సేవ చేయడం ఒక భాగం అయినది.

**వ్యాపారం యొక్క నీతి సూత్రాలు : (Business Ethics) :**

సామాన్యంగా వ్యాపారం మరియు వాణిజ్యం యొక్క ముఖ్య ఉద్దేశం లాభాన్ని ఆర్జించడం అని అనుకుంటాం. కాని ఈ అభిప్రాయం సరైనది కాదు. వ్యాపారం యొక్క ముఖ్య ఉద్దేశం వ్యాపారం చేయడానికి సమంజసమైన మరియు న్యాయపరమైన లాభాన్ని పొందాలి, ఇవి చాలా కాలగా కొనసాగుతున్న వృత్తులు. ఇవి వినియోగదారులకు వస్తువులను మరియు సేవలన ు అందిస్థాయి. వ్యాపారులు తమ వ్యాపారాన్ని నిర్వహించడానికి తగినంత లాభాన్ని మాత్రమే ఉంచుకోవాలి. ఇలా చేయడం వలన వ్యాపార 'వృత్తిధర్మాన్ని' పాటించినట్లవుతుంది. సమాజానికి

తమ సేవను అందించినట్లువుంది. కాని నేడు డబ్బు సంపాద కోసం లాభదాయకమైన వ్యవ హారం వ్యాపారంలో ఉంది. కొందరు వ్యాపారులు అహితకరమైన పద్ధతిని అనుసరిస్తారు. ఈ అహితకరమైన పద్ధతులలో కల్తీ, అధిక లాభం, తూకం మరియు కొలతలలో మోసం, అక్రమ సంపాసన చేసి కృతిమ కడిన పరిస్థితిని ఏర్పాటుచేయడం, చీకటి వ్యాపారం (Black Market)లో వస్తువులను విక్రయించడం మొదలైనవి ముఖ్యమైనవి. ఈ విధానాల వలన వినియోగదారులకు అనేక సమస్యలు ఎదురవుతాయి. ఈ విధమైన మోసపూరితమైన విధానాలు అనుసరించకుండా వ్యాపార నీతి సూత్రాలను అనుసరించాలి. సమాజం యొక్క ప్రయోజనమే తమ ప్రయోజన మని భావించాలి.

మన దేశంలో ఈ అక్రమ పద్ధతులను తొలగించేందుకు ప్రభుత్వ ప్రజా వితరణ విధానాన్ని అవలంభించింది. నిత్యావసరాల సరఫరాపై చట్టాన్ని రచించింది. పారిశ్రామిక వస్తువుల చట్టాన్ని ఉపయోగించి ప్రతి ఉత్పత్తి ప్యాక్‌పై బరువు, కొలత, తయారు చేసిన తేదీ, గడువు తేదీ (Expiry Dates), గరిష్ట ధరను ముద్రించాలి పదార్థాల నాణ్యతను కాపాడడానికి భారతీయ ప్రమాణాల సంస్థ (Bureau of Indian standards) ను స్థాపించింది. ఈ సంస్థ పదార్థాల నాణ్యతను తనిఖీ చేస్తుంది మరియు నాణ్యమైన వస్తువులపై ISI ముద్ర వేస్తుంది. వ్యవసాయ ఉత్పత్తి వస్తువులపై నాణ్యతను తెలుసుకోవడానికి అగ్‌మార్క్ చిహ్నమును ముద్రించడం తప్పనిసరి చేసారు. ప్రభుత్వం నిత్యావసర వస్తువులను అందించేందుకు వినియోగదారుల సహకార సంఘాలను, జనతా బజార్లను ఏర్పాటు చేసింది. ఎన్ని చర్యలు తీసుకున్నా వ్యాపారులలో సమాజ ప్రయోజనాల దృష్ట్యా 'వృత్తి ధర్మాని'' పాటించకపోతే వ్యాపారము ద్రోహం మరియు మోసపూరిత ఆలోచన అవుతుంది. ఇది బలవంతగావచ్చేది కాదు. ఆత్మవిశ్వాసంలో రావాలి. వ్యాపారం అనేది మోసపూరితమైన ఆలోచన కాకూడదు. వ్యాపారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా జరగాలి.

NOT TO BE REPUBLISHED ©KTBS

## అభ్యాసాలు

**I. ఈ కింది వాటికి సరియైన పదాలతో నింపండి :**

1. పునర్ ఎగుమతి వ్యాపారానికి ________ ఒక ముఖ్య నిదర్శనం.
2. గృహ పరిశ్రమలు సామాన్యముగా ________లలో కేంద్రీకృతమె ఉంటాయి.
3. రసాయనిక వస్తువుల తయారి సామాన్యముగా ________ పరిశ్రమలలో జరుగును.
4. వ్యాపారం యొక్క ముఖ్య ఉద్దేశం ________ లాభార్జనై ఉండాలి.
5. పదార్థాల నాణ్యతను నిర్వహించడానికి ________ సంస్థను స్థాపించబడింది.

II. **ఈ కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో సమాధానాలు రాయండి:**

6. సంచార దుకాణాల వివిధ రకాలు ఏవి?

7. టోకు వ్యాపారులు అంటే ఎవరు?

8. విదేశీ వ్యాపారం యొక్క మూడు రకాలను తెలుపండి.

9. గృహ పరిశ్రమలు మరియు చిన్న తరహా పరిశ్రమలు ఉత్పత్తి చేయు వస్తువులను తెలుపండి.

10. స్థలం కొరత మరియు నష్ట భయం నివారించుటకు స్థాపించిన సేవలు ఏవి?

11. లాభాల కోసం కొందరు వ్యాపారులు కొన్ని అహితకరమైన పద్ధతులను అనుసరిస్తారు. అవి ఏవి ?

12. లాభాల కోసం కొందరు వ్యాపారులు అహితకరమైన పద్ధతులను అనుసరిస్తారు, వీటిని తప్పించుటకు చేపట్టిన చర్యలు ఏవి?

III. **ఈ కింది ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యాలలో సమాధానాలను రాయండి.**

13. వ్యాపారం యొక్క ఆర్థిక లక్ష్యాలు ఏమిటి?

14. వ్యాపారం యొక్క సామాజిక లక్ష్యాలు ఏమిటి?

15. చిల్లరవ్యాపారుల నుండి జరిగే సేవలను తెలుపండి.

16. వివిధ రకాల చిల్లర వ్యాపారులను పట్టీ చేసి ప్రతి దానికి ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాన్ని రాయండి.

17. పరిశ్రమలు లేదా సంస్థల రెండు రకాలను విస్తారంగా పరిచయం చేయండి.

18. ఒక దేశానికి **విదేశీ వ్యాపారం యొక్క ఆవశ్యకత గూర్చి వివరించండి.**

VI. **కార్యాచరణం :**

1. మీకు దగ్గర్లో ఉన్న ఏదైనా సంత లేదా జాతరను సందర్శించండి. అక్కడ జరిగే వ్యవహారాలను **అర్థం చేసుకొని ఒక వ్యాసం రాయండి.**

* * * * *

NOT TO BE REPUBLISHED @KTBS